A-000495

సంపుటము - IV
నెం 6

14 మార్చి 1997,
శుక్రవారము,
(శక సం 1918
ఫాల్గుణం - 23)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | పెజి నెం |
|---|---|---|
| 1 | సభా కార్యక్రమం<br>ముస్లిం మైనర్ బాలికపై అత్యాచారయత్నం, ఎస్ ఎల్ బి సి కి నిధులు విడుదల చేసి పూర్తి చెయుట, మెదక్ జిల్లాలో రైతు ఆత్మహత్యపై ఇచ్చిన వాయిదా తీర్మానముల అనుమతి గురించి | 669 |
| 2 | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 674 |
| 3 | స్వల్ప వ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానం | 694 |
| 4 | జీరోఅవర్ | 698 |
| 5 | అర్జీల సమర్పణ | 707 |
| 6 | సభా కార్యక్రమం<br>మెదక్ జిల్లాలో రైతు ఆత్మహత్యపై వివరణ గూర్చి | 711 |
| 7 | అనధికార బిల్లులు | 723 |
| | 1 1996, ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థలు మరియు పబ్లిక్ ప్రదేశాలలో ర్యాగింగ్ నిరోధం బిల్లు | |
| | 2 1996, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (వివరణ) బిల్లు (ఉపసంహరించుకోబడినవి) | |


(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము
హైదరాబాదునందు ముద్రించబడినది
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | శ్రీ ఎన్ మహ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | శ్రీమతి వై సీతాదేవి |
| | శ్రీ జి అప్పల సూర్యనారాయణ |
| | శ్రీమతి కె ప్రతిభాభారతి |
| | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ |
| | శ్రీ డి రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | శ్రీ సి వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | శ్రీ బి సుబ్బారావు |
| | శ్రీ ఎస్ డి కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | శ్రీ బి వి శర్మ |
| | శ్రీ ఎం హెచ్ కేశవరావు |
| | శ్రీ కె తుల్జానందసింగ్ |
| | శ్రీ అహ్మద్ అతావుల్లా |
| | శ్రీమతి టి అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | శ్రీ టి వి సత్యనారాయణ |
| | శ్రీ కె వి డేవిడ్ జ్ఞానకన్ |
| | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | శ్రీ ఆర్ భాస్కరన్ |
| | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | శ్రీ ఆర్ అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహ్మద్ |
| | శ్రీ ఎస్ వి రామిరెడ్డి |
| | శ్రీమతి వి జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | శ్రీ వి లక్ష్మీనారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

### పదవ శాసన సభ

(పదవ సమావేశము ఇరవై మూడవ రోజు)

శుక్రవారము, మార్చి 14, 1997

(సభ ఉదయం 9 00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమం

### ముస్లిం మైనర్ బాలికపై అత్యాచారయత్నం, ఎస్ ఎల్ బి సి కి నిధులు విడుదల చేసి పూర్తి చేయుట, మెదక్ జిల్లాలో రైతు ఆత్మహత్యపై ఇచ్చిన వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి (నర్సాపూర్) అధ్యక్షా, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ఫండ్స్ రిలీజ్ విషయంలో ప్రజలు తమ అభిప్రాయాలను చెప్పడానికి వస్తూ వుంటే మధ్యలో ఆపివేశారు మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్) - రాష్ట్ర చరిత్రలో మొదటిసారి ఇలా జరిగింది రైతు ఆత్మహత్య చేసుకున్నాడు దీనికి ప్రభుత్వం సిగ్గుపడాలి ముఖ్యమంత్రి ఎస్యూరెన్స్ ఇచ్చిన తరువాత ఇలా జరిగింది

(సి పి ఐ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి, వారి స్థానాల దగ్గర నిలబడి వారి అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయం ఏమయినదని అడగసాగారు)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి వారి అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయం ఏమయినదని అడగసాగారు)

**Sri Asaduddin Owaisi (Charminar)** :- Attempted rape took place on a muslim minor girl Within ten days this is a second incident

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు నిన్న ముఖ్యమంత్రిగారు సరైన జవాబు ఇవ్వకుండా వెళ్ళిపోవడం జరిగింది

మిస్టర్ స్పీకర్ - నిన్న చర్చ జరిగింది మూడు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ నా దగ్గరకు వచ్చాయి అవి చదువుతాను

శ్రీ టి జీవన్‌రెడ్డి (జగిత్యాల) - మెదక్ జిల్లాలో అన్నదాత ఆత్మహత్య చేసుకొన్నారు ముఖ్యమంత్రిగారికి మాట మీద విలువలేదు పంటలను కాపాడండి రైతులను ఆదుకోండి

శ్రీ ఎస్ వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు) - ముఖ్యమంత్రిగారిని పిలిపించండి

మిస్టర్ స్పీకర్ - ఇది పద్ధతి కాదు దయచేసి కూర్చొండి నిన్న రాత్రి గం॥ 8 30ల వరకు చర్చ చేసుకొన్నాము Let me read out the adjournment motions I have received three adjournment motions

(Interruptions)

It is not good I am not allowing you

శ్రీ ఎం బి చౌహాన్ (దేవరకొండ)'- ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడానికి రైతులు శాంతియుతంగా వస్తూవుంటే భువనగిరి దగ్గర అరెస్ట్ చేశారు ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం

(Interruptions from Sri T Jeevan Reddy)

**Mr Speaker** -Please take your seat I am not allowing any one I have received three adjournment motions One from Sri Asaduddin Owaisi with regard to attempted rape on a muslim minor girl at Shanker Nagar, Old Malakpet on 13-03-97 by two miscreants and it has been disallowed You approach through some other method, I will allow it

The Second adjournment motion notice was given by Sri M B Chowhan, Sri G Yadagiri Reddy, Sri V Narayan Rao, Sri Ch Vittal Reddy, Sri Ch Rajeswara Rao, Sri P Nageswara Rao, Sri K Subba Raju, Sri K Ramakrishna, Sri G Mallesh, Sri M Anjaneyulu and Sri Vanka Satyanarayana witn regard to release of funds for the completion of S L B C by 2000 A D , and also to take up second stage constructions of Pochampad Flood Canal and it has been disallowed You can raise it either during zero hour or during demands

(at this juncture, Sri M B Chowhan, Sri G Yadagiri Reddy went to the podium and wanted an opportunity to speak)

శ్రీ జి యాదగిరిరెడ్డి (రామన్నపేట) - మంచినీరు లేదు క్లోరైడ్ వాటర్‌తో చస్తున్నారు ఇది జిల్లాల్లో తీవ్రమైన సమస్యగా వున్నది

శ్రీ ఎం బి చౌహాన్ - రైతులు పోలీసు స్టేషన్‌లో వున్నారు

(గౌరవ సభ్యులు శ్రీ జి యాదగిరిరెడ్డిగారు, శ్రీ ఎం బి చౌహాన్‌గారు పోడియం దగ్గరకు వచ్చి స్పీకర్‌తో వాదనకు దిగారు )

మిస్టర్ స్పీకర్ - దయచేసి మీ స్థానాలకు వెళ్ళి కూర్చొండి

(ఈ దశలో శ్రీ ఎం నరసింహులు, శ్రీ వై కిష్టారెడ్డి, శ్రీ ఆర్ దామోదరరెడ్డి, వెల్‌లోకి వచ్చి మాట్లాడసాగారు

శ్రీ ఎం నరసింహులు (ఆలేరు) - రైతుల మీద వున్న కేసులు ఎత్తి వేయాలి?

**Mr Speaker** - Take your seats What is this Your adjournment motion is different Don't raise the irrelevant things here This is not the way to deal with the things of the House You are coming to the well of the House It is meaningless Please take your seats

Yesterday, you have discussed it for eleven hours I am Soory, I cannot allow it again

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - మా అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద చర్చించుకొనే అవకాశం ఇవ్వండి

శ్రీ ఎం నరసింహులు - కనీసం రైతుల మీద వున్న కేసులను అయినా ఎత్తివేయండి? రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు వాళ్లు ఆత్మహత్యలు చేసుకొంటున్నా ప్రభుత్వానికి కనికరం లేకపోతే ఎలా?

**Mr Speaker** .- With regard to the S L.B.C issue, I will discuss with the Floor Leaders and fix up the time and date for discussion Please take your seats

The third adjournment motion notice was given by Sri P Janardhan Reddy, Sri Gade Venkat Reddy, Sri M Kodanda Reddy, Dr D L Ravindra Reddy, Sri N Varadarajula Reddy, Sri K Lakshminarayana, Sri T Jeevan Reddy, Sri D Nagender, Sri K R Suresh Reddy, Sri D S Redya Naik, Sri K.Rambhupal Reddy, Sri N Venkat Rama Raju, Sri R Venkat Reddy with regard to committing of suicide by a farmer at Kunchampally village, Medak district for failure of crops due to electricity problem and it has been disallowed If you want to raise it you can do so during zero hour

(Interruptions)

I am sorry

(Interruptions from Sri P.Janardhan Reddy)

Yesterday you have discussed it for eleven hours I cannot help The Chief Minister said that he would sympathetically consider to withdraw the cases booked against the farmers

9 10 ఉ॥ శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - జీరో అవర్‌కాదు ఇది చాలా ముఖ్యమైనది. రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారంటే కూడా సరైన జవాబు ఇవ్వకుండా వెళ్లిపోవడం జరిగింది కేసులు విత్‌డ్రా చేస్తారా అంటే ఏమీ చెప్పకుండా వెళ్ళిపోయారు నిన్నటి చర్చ కంటిన్యూ చేయండి ముఖ్యమంత్రిగారు 'మసిపూసి మారేడుకాయ చేసి' వెళ్ళిపోవడం జరిగింది

**Mr Speaker** - Hear me first Yesterday you have discussed it for eleven hours and Chief Minister said that he would sympathetically consider to withdraw the cases

(Interruptions)

I am sorry, you should atleast respect the Chair On your demand I have allowed eleven hours discussion on the Floor of the House We have completed it Yesterday only

**శ్రీ పి జనార్ధన్‌రెడ్డి** - అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మెదక్ జిల్లా పర్యటన సందర్భంలో ఏ రైతు అయితే ముఖ్యమంత్రి కాళ్ళ మీదపడి ప్రాధేయపడ్డారో ఆ రైతే ఆత్మహత్య చేసుకొన్నారు దాని మీద మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము

**Mr Speaker** - Let me say-32 Members spoke and 20 Members sought clarifications Nearly 52 Members spoke on that issue I am sorry, I cannot help

**శ్రీ పి జనార్ధన్‌రెడ్డి** - రూల్ ఫాలో అయి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము

**Mr Speaker**- O K , you do whatever you want

**శ్రీ పి జనార్ధన్‌రెడ్డి** - తెలంగాణా, రాయలసీమలలోని రైతులు భగ్గుమని మండిపోతున్నారు ఇక ఇంతకన్నా ఏమి కావలసి వున్నది నిన్న ఏమి రిప్లయ్ ఇచ్చి క్లోజ్ చేశారు?

**Mr. Speaker** - Janardhan Reddy Garu you are a senior Member of the House This is not the way Yesterday, we have concluded it at 9'O Clock.

**డా డి ఎల్ రవీంద్రారెడ్డి (మైదుకూరు)**- ముఖ్యమంత్రి మీద 306 కేసు బుక్ చేయాలి

(Interruptions from Sri K Lakshminarayana)

**Mr. SPEAKER:**- There is no answer to it Lakshmi narayana Garu You are Member of this House since a long time and you did held Cabinet Minister post in the past. You cannot prevent the House You give notice under rule 304 or whatever rule you want

**శ్రీ ఎం కోదండరెడ్డి (ముషీరాబాద్)** - అధ్యక్షా, డిటనేటర్‌తో పేలిస్తే వాళ్ళకు లక్ష రూపాయలు గవర్నమెంట్ ఇచ్చింది మరి ఇలాంటి ప్రమాదాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చినప్పుడు వారు స్పందించి నష్టపరిహారం ఇవ్వాలి

**మిస్టర్ స్పీకర్** - కోదండరెడ్డిగారు మీరు సీనియర్ మెంబర్ నిన్న రాత్రి గం॥ 9 00ల వరకు అంటే దాదాపు గం॥ 11.00 లు దీనిమీద చర్చ చేసుకున్నాము ఈ రోజు మరల అడ్జర్న్‌మెంటు మోషన్ అడగడం మీనింగ్‌లెస్

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - రెండుసార్లు మెదక్ వెళ్ళి ముఖ్యమంత్రిగారు ఏమి చేశారు

**Mr Speaker** - You come in another form I don't allow Don't argue with me You are going against the rules Your intention is very clear Why do you want to stall the proceedings of the House?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ముఖ్యమంత్రిగారి మోసపు వాగ్దానాలకు ఈ రోజు రైతులు బలి అవుతున్నారు ముఖ్యమంత్రిగారిని సభకు పిలిపించండి

**Mr Speaker** - No, this is very bad Yesterday 52 Members spoke on that issue It never happened in the history of legislature. I am sorry, I don't yield to any body On your demand only I have allowed it for discussion and ensured that it would be fruitful I will permit you during zero hour

శ్రీ ఎం కోదండరెడ్డి - ఈ ఇష్యూ మీద బాధ్యత తీసుకోకపోవడం చాలా విచారకరం ఆత్మహత్య చేసుకొన్నారనే విషయం నిన్ననే ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాము కనీసం ఆలోచన చేసుకొని ప్రొద్దున సమావేశానికి వచ్చి జవాబు చెప్పి వుంటే బాగుండేది

మిస్టర్ స్పీకర్ - జీరో అవర్‌లో రెయిజ్ చేయండి ప్రభుత్వం ఏమయినా చెబుతుంది

(కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

I don't give mike to any one. The question hour belongs to the entire House I will allow you during zero hour, otherwise, you come in another form, I will aloow it. You cannot compel me, I don't yield to any body

(Interruptions from Sri P Janardhan Reddy)

Janardhan Reddy Garu in the question hour I don't allow I will go according to rules

శ్రీ పి కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్)- 10 మంది, 20 మంది లేచి ఈ విధంగా హౌస్‌ను స్టాల్ చేయడం మంచి పద్ధతి కాదు

మిస్టర్ స్పీకర్ - నేను ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేస్తాను.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - వ్యాపారస్థులకు గం 7లకే కరెంటు ఆఫ్ ఇండ్రస్ట్రీలకు కరెంట్ ఆఫ్ రైతులకు కరెంట్ ఆఫ్

మిస్టర్ స్పీకర్ - మీరు సీనియర్ శాసనసభ్యుడు అయి వుండి ఇలా మాట్లాడడం సబబు కాదు జీరో అవర్‌లో రెయిజ్ చేయండి.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - రైతులు పంటలు మాడి ఇబ్బంది పడుతూ వున్న విషయం సభ దృష్టికి తీసుకురావాలనే అభిప్రాయంతో వుంటే కనీసం తమరు మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకపోతే ఎలా సర్, ఇది అన్యాయం

**Mr Speaker** - I am sorry I am very clear The question hour is for the entire House Now, I will take up question hour only I don't allow any one either from the Government side or from your side If you want I will aloow you after question hour

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### చిత్తూరు జిల్లాలో ఏనుగుల బెడద

201-

*3884- సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయలపాడు) ఎం సురాజన్ (సత్యవేడు) అటవీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) చిత్తూరు జిల్లాలో ఏనుగులవల్ల అధికంగా ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగుచున్న విషయం వాస్తవమేనా

(ఆ) ఏనుగుల దాడులవల్ల ఎన్ని మరణాలు సంభవించినట్లు సమాచారమందినది, ఎంత ఆస్తి నష్టం జరిగింది,

(ఇ) ఏనుగుల దాడులలో మృతి చెందినవారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నారా,

(ఈ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమి?

**అటవీ పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎస్ రామ్‌కిషన్ రావు)** - (అ) అవునండి

(ఆ) ఇప్పటివరకు మొత్తం 39 మంది మరణించడం జరిగింది అలాగే రు 16 15,369ల ఆస్తినష్టం జరిగింది

(ఇ) అవునండి

(ఈ) ఈ సరిహద్దుల వెంబడి 100 కిలోమీటర్లు విద్యుత్ కంచెను ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఏనుగులు జనసాంద్రంలోకి, వ్యవసాయ క్షేత్రములోకి రాకుండా అడ్డుకునేందుకు 100 కిలో మీటర్లు కంచెను ఏర్పాటు చేయడం జరిగింది అలాగే శాంక్చురీని ఏర్పాటు చేసి ఈ ఏనుగులు అక్కడ వుండె ఏర్పాటు చేయడం జరిగింది పోతే ఈ వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు గ్రామాలకు తెలియజేయడం జరుగుతుంది కరపత్రాల ద్వారా, దండోరా ద్వారా ఈ ఏనుగుల మూవ్‌మెంట్‌ను ప్రజలకు తెలియజేసి జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుంది

9 20 ఉ॥ **శ్రీ చింతల రామచంద్రారెడ్డి** - అధ్యక్షా, 1985 నుండి 1996 వరకు 39 మంది ఏనుగుల వల్ల మరణించారన్నారు అయితే ఆ సమస్యను ఇప్పటివరకు ప్రభుత్వం పరిష్కారం చేయలేదు ఈ రోజుకి కూడా మనుష్యులు చనిపోతున్నారు పంటలు నష్టమవుతున్నాయి మినిస్టర్‌గారు తమ సమాధానంలో ఈ 13 సంవత్సరాలలో చెల్లించిన మొత్తం నష్టపరిహారం గురించి చెప్పారు అయితే ఎకరానికి ఎంత నష్టపరిహారం ఇస్తున్నారు? చనిపోయిన వారికి 20వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాం అన్నారు దానిని లక్ష రూపాయలకు పెంచే

ప్రతిపాదన ఏదైనా ఉందా? చిత్తూరు జిల్లాలో కుప్పం పలమనేరు, పుంగనూరు పీలేరు, వాయల్పాడు ప్రాంతాల్లోనే కాకుండా, ఇంకా కొన్ని మండలాల్లో ఏనుగల బెడద ఉంది ఎందుకంటే అక్కడ కొన్ని వందల ఎకరాల విస్తీర్ణంలో అటవీ ప్రాంతం ఉంది రాత్రి అనక, పగలు అనక ఏనుగులు పట్టణాలలో తిరుగుతున్నాయి ప్రజలు మంటలు వేసుకొని, భయభ్రాంతులతో ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారు ఎలక్ట్రిసిటీ ఫెన్సింగ్ వేస్తున్నామని మంత్రిగారు చెప్పారు అయితే వాటిని కూడా ఏనుగులు తొండంతో విరగ్గొట్టుతున్నాయి కాబట్టి ఏనుగులన్నింటిని కేరళ రాష్ట్రానికిగాని, నీలగిరి అడవులకు గాని తరలించండి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను మంత్రిగారు తమ సమాధానంలో ఆస్తినష్టం ఎంత జరిగిందో స్పష్టంగా చెప్పలేదు దయచేసి ఆ వివరాల్ని మరొకసారి చెప్పవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఎన్ రామ్‌కిషన్‌రావు - ఇప్పటివరకు అంటే 1996-97 వరకు 39 మంది మరణించడం జరిగింది దాంట్లో 30 మందికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వబడింది ఇది అంతకు ముందు 10వేల రూపాయలే ఉంటే, దానిని ఇప్పుడు 20వేల రూపాయలకు పెంచడమయింది దాని ప్రకారం ఇంతవరకు 4 లక్షల 80వేల రూ లు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరిగింది పోతే, ఆస్తినష్టం 16,15,369 రూ లు జరిగింది దానికి కూడా పేమెంట్ చేయడం జరిగింది విద్యుత్ కంచెను కూడా ఏర్పాటు చేశాం అయితే ఆ కంచెను కూడా ఏనుగులు తమ తొండాలతో విరగ్గొట్టుకొని పోతున్నాయి అయితే వాటి మూవ్‌మెంట్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకొనేందుకు ఎలక్ట్రికల్ ట్రాకర్స్ అని 20 మందిని వేశాం ఆ విధంగా జాగ్రత్తలు తీసుకొంటున్నాం

శ్రీ చింతల రామచంద్రారెడ్డి - అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నట్లు చెప్పారు అయితే ఒక ఎకరం నష్టం అయితే ఇంత నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడంలేదు కాబట్టి ఏనుగుల వల్ల ధ్వంసం అయ్యే అరటి, చెరుకు, వేయిశనగ పంటలకు ఎకరానికి ఎంత నష్టపరిహారం చెల్లిస్తారో నిర్దిష్టంగా మంత్రిగారు దయచేసి చెప్పాలి ప్రభుత్వం ఇప్పుడు ఎకరానికి 100, 200 రూ లు మాత్రమే ఇస్తున్నారు 13 సంవత్సరాల నుండి ఈ సమస్య ఉంటే, శాశ్వతంగా ఆ బెడదను తొలగించడానికి నిర్దిష్టమైన ప్రణాళికతో మీరు ఎందుకు సాల్వ్ చేయలేకపోతున్నారు?

శ్రీ ఎన్ రామ్‌కిషన్‌రావు - నష్టపరిహారం పెంచే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది. పోతే అరటి తోటలకు, నిమ్మ తోటలకు నష్టపరిహారం ఇచ్చే విషయమై పరిశీలిస్తాం అయితే ఇప్పటివరకు ఏనుగులను పట్టుకొని, వాటిని జూ'లో ఉంచడమైనది ఎక్స్‌గ్రేషియా పెంచే విషయమై పరిశీలనలో వుంది

శ్రీ చింతల రామచంద్రారెడ్డి - అధ్యక్షా .

మిస్టర్ స్పీకర్ - మీరు అడిగారు కదాండి మీరే నాలుగైదు సప్లిమెంటరీలు అడిగితే ఎట్లా?

శ్రీ వై ఎస్ వివేకానందరెడ్డి (పులివెందుల) - అధ్యక్షా, చిత్తూరు జిల్లా నుండి ఏనుగులు కడప జిల్లాలోని పులివెందుల తాలూకాలో కూడా నష్టం కల్గిస్తున్నాయి ఆస్తినష్టం, ప్రాణనష్టం కలిగిస్తున్నాయి నష్టపరిహారం చాలా తక్కువగా వుంది ఎకరానికి 500 రూపాయలు మాత్రమే

కొంత ఏరియాలో ఎల్లించడం జరుగుతున్నది అరటి, నిమ్మ తోటలు డ్యామేజ్ అయినపుడు వాటికి సరైన విధంగా నష్టపరిహారం ఇవ్వాలి దాని గురించి రిప్రజంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది ఏనుగుల బెడదను శాశ్వతంగా తొలగించేందుకు ఖచ్చితంగా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ ఎన్ రామ్‌కిషన్‌రావు - గౌరవ సభ్యులు అడిగినట్లు, అరటి, నిమ్మ తోటలకు నష్టపరిహారం ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది అయితే పర్మినెంటుగా చర్యలు తీసుకోవాలంటే అక్కడ అంతా అటవీ ప్రాంతం ప్రక్కన ఉన్న తమిళనాడు నుండి మన దగ్గరకు వస్తున్నాయి గతంలో ఈ ఏనుగుల సమస్య ఉండేది కాదు ఈ మధ్య 10 12 సంవత్సరాల నుండి అక్కడ నుండి ఒక 50 ఏనుగులు రావడం జరిగింది దాంట్లో 3 ఏనుగులను పట్టుకొని, జూలో పెట్టడం జరిగింది. ఆ విధంగా జాగ్రత్తలు తీసుకొంటున్నాం

శ్రీ పి సుబ్బయ్య (పలమనేరు) - అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో దాదాపు 100 కి మీ పొడవున ఎలక్ట్రికల్ ఫెన్సింగ్ వేయడం జరిగిందన్నారు కాని 100 కి మీ లో దాదాపు 10 కి మీ కూడా ఫెన్సింగ్ లేదు దానికి చాలా కారణాలున్నాయి అక్కడి అటవీ అధికారులు సక్రమంగా దానిని మానిటర్ చేయని కారణంగా, బ్యాటరీస్ చెడిపోయిన కారణంగా, ఫెన్సింగ్ పనిచేయడం లేదు దానిని వెంటనే రెక్టిఫై చేయించేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా? రెండవది, దాదాపు మూడు, నాలుగు నియోజకవర్గాల్లో ఏనుగుల వల్ల ప్రజలు అవస్థ పడుతున్నారు దాదాపు 300 నుండి 400 కి మీ పొడవున ఫెన్సింగ్ వేయవలసి వుంటుంది ఆ కార్యక్రమం తీసుకొంటారా? గత ప్రభుత్వం కౌండిన్య ఎలిఫెంట్ ప్రాజెక్టు ఒక దానిని ఏర్పాటు చేసి, అటవీ ప్రాంతంలోనే ఏనుగులకు సరిపడ ఆహారం లభించేటట్లు చర్యలు తీసుకొనే విధంగా పథకం చేపట్టబడింది అయితే అది నామమాత్రంగానే బోర్డుల వరకే పరిమితమైంది కనీసం ఇప్పుడు ఈ ప్రభుత్వం అయినా ఆలోచించి తగిన నిధులు కేటాయించి, అడవుల్లోనే ఏనుగులకు సరిపడ ఆహారం లభించేటట్లు చర్యలు తీసుకొంటుందా? మూడవది, 1989లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఒక స్పెషల్ ప్రాజెక్టును ఒక దానిని తయారు చేసి, అస్సాం వంటి ఇతర రాష్ట్రాల నుండి ట్రెయిన్ పర్సనల్ పిలిపించి తిరుపతిలోని ఎస్ వి జులాజికల్ పార్కుకి తరలించాలని ఒక పథకం ఉండేది అది కూడా మరుగున పడింది కాబట్టి దానిని స్పెషల్ ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌గా తీసుకొని ఈ ఏనుగులన్నింటిని ఎస్ వి జులాజికల్ పార్కుకు తరలించేందుకు ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? చేస్తే ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ చింతల రామచంద్రారెడ్డి - సార్, ఇప్పుడు మంత్రిగారు ...

మిస్టర్ స్పీకర్ - ఎన్నిసార్లు అడుగుతారండి మీరే నాలుగైదు సప్లిమెంటరీలు అడిగారు No Member is observing time factor I am very sory There are nine questions to be taken up within the next half-an-hour

శ్రీ చింతల రామచంద్రారెడ్డి - 13 సంవత్సరాల నుండి 39 మంది చనిపోయారు సుమారు అయిదారు నియోజకవర్గాలలో ఈ సమస్య ఉంది శాశ్వతంగా ఏనుగులను తరలించాలి ఎలక్ట్రికల్ ఫెన్సింగ్ అరెంజ్ చేస్తున్నామని చెప్పారు కాని వాస్తవానికి ఇప్పుడు 10

కి మీ దూరం వరకు అయిన ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే ఏనుగుల బెడద తొలుగుతుందా? రెండవది, భారీ నష్టం జరిగిందని అన్నారు ఇంతవరకు రైతులకు ఎంత నష్టపరిహారం ఇచ్చారు ఎంత ఎక్స్-గ్రేషియా ఇచ్చారో స్పష్టంగా చెప్పలేదు దయచేసి ఆ వివరాలు మళ్ళీ చెప్పవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఎన్ రామకిషన్‌రావు - అధ్యక్షా, ఆస్తి నష్టం గురించి చెప్పాను ఇప్పటివరకూ రూ 16,15,369 విలువ గల ఆస్తి నష్టం జరిగింది మొత్తం పేమెంటు చేయడం కూడా జరిగింది. అయితే ఏనుగులను పట్టుకోవడం జరుగుతోంది ఇంతవరకూ 3 ఏనుగులను పట్టుకున్నాం వాటిని తిరుపతి జూ'లో పెట్టాం ఫెన్సింగ్ 10 కిలోమీటర్లు కాదు, 100 కిలోమీటర్ల ఫెన్సింగు నిర్మించడానికి గతంలో రూ 17 లక్షలు ఖర్చు చేయడం జరిగింది చెడిపోయిన చోట్ల రిపేరు చేస్తున్నాము ఇకముందు కూడా అవసరమైన చోట రిపేరు చేస్తాము ఇక ఏనుగులను వేరేచోటుకు తరలించాలని ప్రయత్నం చేస్తే అవి ఇంకా ఎక్కువ ఆస్తినష్టం చేస్తాయి గతంలో బెంగాల్‌లో ఈ విధంగా తరలించాలని చూస్తే అధికంగా నష్టం చేశాయి తరలించె ఏర్పాటు చేస్తే ఎదురు తిరిగి ఇంకా ఎక్కువ ఆస్తినష్టం చేస్తాయి

## చిట్‌ఫండ్ కంపెనీల నుండి నిధుల వసూలు

202-

*3616 - సర్వశ్రీ కె బాపిరాజు (అత్తిలి), ఎం కోదండరెడ్డి, డి ఎల్ రవీంద్రారెడ్డి కె రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం), కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) కె ఆర్ సురేష్‌రెడ్డి (బాలకొండ), సి కె జయచంద్రారెడ్డి (చిత్తూరు), డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్) ఇ ప్రతాపరెడ్డి (ఆత్మకూరు) ఎన్ వెంకటరామరాజు (కైకలూరు) - రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రాష్ట్రంలో చిట్‌ఫండ్ కంపెనీల నుండి రుసుము, అపరాధ రుసుము మొదలైన వాటి క్రింద ఉత్యల్ప మొత్తాలను వసూలు చేయుచున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో, రాష్ట్రంలో చిట్‌ఫండ్ కంపెనీల పనితీరుపై సభాకమిటి సిఫారసు చేసిన విధంగా, ఈ పద్దు క్రింద ఎక్కువ మొత్తాన్ని పొందుచున్న తమిళనాడు రాష్ట్రంలో అనుసరించుచున్న పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తుందా?

రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ టి దేవేందర్‌గౌడ్) - (అ) 1971, ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ నియమావళిలోని 42వ నియమం క్రింద IIవ అనుబంధంలో నిర్ణయించిన రుసుమును వసూలు చేయడం జరుగుతున్నది 1971, ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించినందుకు చట్టంలోని 56(2) విభాగం క్రింద జరిమానా విధించడమవుతున్నది

(ఆ) 1982, చిట్‌ఫండ్స్ చట్టం, (1982లో 40వ కేంద్ర చట్టం), 1984 తమిళనాడు చిట్‌ఫండ్స్ నియమావళి 12 04 1984 నుండి తమిళనాడు రాష్ట్రంలో అమలులో వున్నాయి 1982, చిట్‌ఫండ్స్ చట్టాన్ని (1982లో 40వ కేంద్ర చట్టం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు పరచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది

శ్రీ కోదండరెడ్డి - అధ్యక్షా, మా ఉద్దేశం ఏమిటంటే, ఇదివరకు కూడా ఈ శాసనసభలో ఈ ప్రస్తావన వచ్చింది నరసారెడ్డిగారి అధ్యక్షతన గతంలో ఒక హౌస్ కమిటీ కూడా వేశారు తమిళనాడు, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాలలో పర్యటన చేశాక, వాళ్ల అబ్జర్వేషన్ ఏమిటంటే పేదవాళ్లు కష్టపడి తమ కష్టార్జితం అంతా ఈ చిట్‌ఫండ్స్‌లో జమ చేస్తున్నారు కొన్ని వందల, వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నారు రిటైర్‌మెంటు తర్వాత ముసలితనంలో అవసరం వస్తుందని, హైదరాబాద్ జంటనగరాలలోనె కాక రాష్ట్రం మొత్తం మీద జమ చెస్తున్నారు ఈ చిట్‌ఫండు కంపెనీలు జంటనగరాలలోనె కాక మొత్తం రాష్ట్రంలో పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్నాయి శాసనసభలో కూడా ప్రస్తావనకు వచ్చింది చర్య తీసుకుంటామన్నారు కమిటీ చెప్పినట్లు తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా ప్రభుత్వమే చిట్‌ఫండ్సును నడిపిస్తోంది దానివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి పేదవాళ్లకు అవసరానికి డబ్బు వస్తోంది దీనివల్ల మంచి రిజల్ట్సు వస్తున్నాయి కాబట్టి ప్రభుత్వమే కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఈ చిట్‌ఫండ్సును నడిపితే బాగుంటుందని హౌస్ కమిటీ రిపోర్టు వచ్చింది కాబట్టి పేదవాళ్ళు నష్టపోకుండా ప్రభుత్వం ద్వారా వీటిని నిర్వహించే ఆలోచన వుందా?

తర్వాత ఈ మధ్యకాలంలో హౌస్‌లో కూడా చర్చ జరిగింది రికార్డు వుంది కొన్ని కంపెనీల మీద చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది కొన్ని కంపెనీలు హఠాత్తుగా మూతపడటం, తలుపులు తాళాలు వేసుకుని వెళ్లిపోయాయి ఇప్పటివరకూ ఇటువంటి వాటిపై ఎంతమంది మీద చర్య తీసుకున్నారు? నష్టపోయిన వాళ్లలో ఎంతమందికి తిరిగి డబ్బు ఇప్పించారు?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, వారు రెండు విషయాలు ప్రస్తావనకు తెచ్చారు మొదటిది, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో చేస్తున్న విధంగా ఇక్కడ కూడా ప్రభుత్వపరంగా చిట్‌ఫండ్సు నడిపే ప్రతిపాదన వుందా అని అయితే తమిళనాడులో వారు గతంలో కొంతకాలం నడిపించారుగానీ, భారీ నష్టాలు రావడం వల్ల వదలుకున్నారని అధికారులు సమాచారం ఇస్తున్నారు ప్రభుత్వపరంగా చిట్‌ఫండ్సు నడిపే ప్రతిపాదన ఏదీ మన రాష్ట్రంలో లేదని మనవి చేస్తున్నాను తర్వాత హౌస్ కమిటీ మాట అడిగేరు 1983లో దీనిపైన హౌస్‌కమిటీ వేశారు సెంట్రల్ యాక్టును మీరు ఎడాప్టు చేసుకోమని రికమెండ్ చేశారు 1984లో సెంట్రల్ యాక్టును తమిళనాడులో ఎడాప్టు చేశారు మనం కూడా ఎడాప్టు చేసుకుంటే బాగుంటుందని అంటే దానిలో వున్న ప్రొవిజన్సును డిస్కస్ చేస్తున్నాం లోకల్ కండిషన్సును కూడా పరిశీలించి, ఈ రాష్ట్రంలో ఎవరైతే పెట్టుబడి పెడుతున్నారో వారికి నష్టం కలగకుండా క్లాజులు పెట్టి, యాక్టు తేవాలని ప్రభుత్వానికి ఉద్దేశం వుంది

డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి - అధ్యక్షా, ప్రతిరోజూ దినపత్రికలలో చూస్తున్నాము- చిట్‌ఫండు కంపెనీలను ఎత్తివేశారని మధ్య తరగతివారు, పేదవాళ్లు, రిటైర్ అయినవారు వీటివల్ల బాధపడుతున్నారు చిట్‌ఫండు కంపెనీల్ను రిజిస్ట్రారు ద్వారా కొంతమొత్తం డిపాజిట్ చేస్తారు డిపాజిట్ చేసే బ్యాంకు మళ్లీ తిరిగి లోను పొంది మోసం చేస్తున్నాయి చిట్‌ఫండు కంపెనీలు రిజిస్ట్రారు ద్వారా బ్యాంకులో 20 లేక 30 శాతం డబ్బు డిపాజిట్ చెస్తున్నాయి ఆ విధంగా బ్యాంకుల్లో కాకుండా ప్రభుత్వ ఖజానా (ట్రెజ) లో జమ చేసే విధంగా చట్టం తెస్తారా?

కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ యాక్టుకు ఎమెండుమెంటు తెచ్చి ఆర్డినెన్సును తెచ్చారు ఆ రకంగా ఢిల్లీలో ఆర్డినెన్సు మాదిరి ఒక చట్టం తేగలరా? ప్రతిరోజూ ఒక కంపెనీ ఎత్తివేస్తున్నారు ఈ చిట్‌ఫండు కంపెనీల వెనుక మంత్రులు, ప్రముఖ రాజకీయవేత్తలు సినిమా స్టార్లు వున్నారు ఆ కంపెనీల ప్రారంభోత్సవాలకు వారు రిబ్బన్లు కట్‌చేస్తే పేదవారు, రిటైర్ అయినవారు మధ్యతరగతి ప్రజలు మోసపోయి డిపాజిట్ చేస్తున్నారు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి ముఖ్యంగా మంత్రులు ఇటువంటి చిట్‌ఫండ్సు కంపెనీలను ఇనాగరేట్ చెయకుండా చూడాలని ప్రజలు మోసపోకుండా చేయాలని కోరుతున్నాను

**Mr Speaker** - If that is the Ordinance given by the Centre, that applies to our State also

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - మినిస్టర్లు చిట్‌ఫండు కంపెనీల ఇనాగరేషన్సుకు పోవడం అనేది వారి వ్యక్తిగత విషయం దీనిపైన, we cannot restrict anybody by an Act or by a rule.

9 40 ఉ॥ వారు చెప్పినట్లు ప్రస్తుతం మనకు 71లో చట్టం అమలులో వుంది దీంట్లో సరైన ప్రొవిజన్స్ లేవు ప్రస్తుతం ఉన్న చట్టంలో రెగ్యులేటివ్ పవర్స్ ప్రభుత్వానికి చాలా తక్కువగా వున్నాయి దీనిని ఆలోచించాల్సిన అవసరం ఉంది ప్రస్తుతం 82 సెంట్రల్ యాక్టు అని ఏదయితే అన్నారో దానిని ఎడాప్ట్ చేసుకోవడానికి ప్రయత్నం చెస్తున్నాము ఇందులో పకడ్‌బందీగా కొన్ని క్లాజులు పెట్టాలని ప్రభుత్వానికి ఉంది అది పెడితే బాగుంటుంది. వారు ఏదయితే డిపాజిట్ అడుగుతున్నారో ఆ చిట్ ఏమవుంట్ 50 శాతం బ్యాంకులో, కట్టి అది స్యూరిటీగా వుంచుతారు ఆ విధానం ప్రస్తుతం చేస్తున్నారు ఇక ట్రెజరీలో కట్టాలని అన్నారు ఈ మధ్య కాలంలో స్మాల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని పెడితే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు, ఆ విధమైన సమస్య వుంది ఆ యాక్టు తెచ్చినా మీరు అన్నది దృష్టిలో పెట్టుకొని తప్పకుండా చేస్తాము

డా డి ఎల్ రవీంద్రారెడ్డి - అధ్యక్షా, ఇది చాలాసార్లు సభలో చర్చకు వచ్చింది కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ యాక్టులో ఎమెండ్‌మెంట్ తెస్తూ, డిసెంబరు జనవరిలలో ఆర్డినెన్స్ తెచ్చింది ఇందులో కొంత మొత్తాన్ని ట్రెజరీలో పెట్టాలని కేంద్ర ప్రభుత్వం యాక్ట్ ఎమెండ్‌మెంట్ తెచ్చింది దీనిని పరిశీలించండి ఈ కంపెనీల వలన ఎంతోమంది నష్టపోతున్నారు దీనిని పరిశీలించి త్వరితగతిన చట్టం తేవాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ - ఆర్డినెన్స్ కాపీ మీ దగ్గర వుంటే ప్రభుత్వానికి ఇవ్వండి

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, అటువంటి ఎమెండ్‌మెంట్ ఏమీ లేదు. వుంటే కనుక తెప్పించుకుంటాను

శ్రీ డి నాగేందర్ - అధ్యక్షా, గతంలో ఈ విషయం మేము ప్రభుత్వ దృష్టికి తెచ్చాము అదేవిధంగా దేవి ఫైనాన్స్ కంపెనీ అనే సంస్థను తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి నడిపిస్తూ, కోట్ల రూపాయలు అవకతవకలు చేస్తే, దానిని హోంమంత్రిగారి దృష్టికి తెచ్చాము అప్పుడు వారు, ఆ కేసును డి ఐ జి కి ఇచ్చి పరిశీలిస్తామని వాగ్దానం చేశారు దురదృష్టం ఏమిటంటే, పేద ప్రజలు జీవితకాలం పనిచేసి తమ కుటుంబ సభ్యుల చదువులు, పెండిళ్లు అవసరాల నిమిత్తం

డిపాజిట్ చేస్తే అతను కంపెనీ లాక్ చేసుకొని వెళ్లారు అతనిని కస్టడీలోకి తీసుకున్నాము అని చెప్పినా అతను ఇక్కడి నుండి మద్రాసు వెళ్ళిపోయి అక్కడే వున్నారు ఇది కాక ఇతర చిట్‌ఫండ్ కంపెనీలు కూడా వున్నాయి ఈరోజు పత్రికలలో కూడా ప్రకటనలు చూస్తే 'మూడువేల రూపాయలు డిపాజిట్ చేసి 5 సంవత్సరాలకు 50వేలు తీసుకోండి" అనే మోసపూరితమైన ప్రకటనలు ఇచ్చే కంపెనీలపై చర్య తీసుకోండి 1, 2 కంపెనీలపై చట్టపరంగా యాక్షన్ తీసుకొంటే తప్ప ఇది కంట్రోల్ కాదని మంత్రిగారిని కోరుతున్నాను ఇంతకు పూర్వం కేసులో హోంమంత్రిగారు వాగ్దానం చెసి కూడా పోలీసు అధికారులు అతను పారిపోవడానికి ఎందుకు అవకాశం ఇచ్చారు? ఆ పోలిసు అధికారులపై మంత్రిగారు ఏమి చర్య తీసుకొంటారో కోరుతున్నాను

శ్రీ కె రాంభూపాల్‌రెడ్డి - అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడిగేది, రిజిస్టర్ కాని కంపెనీలు ప్రజల దగ్గర నుండి డిపాజిట్లు సేకరించి వారిని మోసం చేయడం జరుగుతోంది ఆ విధంగా రిజిస్టర్ కాని కంపెనీల మీద ఏమన్నా చర్య తీసుకొంటారా? ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిఎంటే ఎవరయితే ఆ కంపెనీల ఓపెనింగ్ చేస్తున్నారో, (మీ) ఆ కంపెనీ దివాళా తీసినప్పుడు వారిమీద కూడా యాక్షన్ తీసుకోడానికి వీలుండేట్లుగా చట్టం తెస్తే, ఇటువంటివి జరగకుండా వుంటాయి కాఒట్టి ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారిమీద యాక్షన్ తీసుకోడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

శ్రీ గాదె వెంటకరెడ్డి (పర్చూరు) - అధ్యక్షా, దీంట్లో క్వశ్చన్ ఏమిటంటే, whether the Government would adopt the system follwed in Tamilnadu State which is getting large amounts under this head as recommended by the House Committee on working of Chit Funds in that state హౌస్ కమిటీ కూడా రికమండ్ చేసింది ఆ ఫిగర్స్ ఇచ్చారు

మిస్టర్ స్పీకర్ - ఏ హౌస్ కమిటీ?

శ్రీ గాదె వెంకటరెడ్డి - 83లో హౌస్ కమిటీ వేశారు సార్ అక్కడ తమిళనాడులో బాగా పనిచేస్తుంది అన్న అభిప్రాయం ఉన్నప్పుడు దానిని ఎందుకు ఎడాప్ట్ చేసుకోవద్దు? సెంట్రల్ యాక్ట్ ఇంప్లిమెంట్ చెస్తామని అన్నారు రెండవది మనకు రూల్స్ ఏదయితే వున్నాయో penalty imposed for not abiding by the rules and by-laws బైలాస్ ఫెయిర్‌గా లేకపోతే ఇటువంటివి జరగడానికి అవకాశం వుంది ఈ మోసపూరితమైన చిట్‌ఫండ్ కంపెనీల మీద ఇప్పటివరకు ఎన్ని కేసులు బుక్ చేశారు? ఎంతమందిని పనిష్ చేశారు? ఇంతవరకు పనిష్ చేసినవి ఎన్ని వున్నాయి? లేకపోతే ఈ విధంగా జరగడానికి అవకాశం వుంది Otherwise, what is the Government's intention in curbing all these activities

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి) - అధ్యక్షా, ఈ చిట్ కంపెనీలు, ఫైనాన్స్ కంపెనీలకు సంబంధించి శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు అప్పుడు రెవిన్యూ మంత్రిగా వున్న ముఖ్యమంత్రిగారు సమాధానం కూడా చెప్పారు ఇందులో ఇక్కడ వున్న చట్టపరంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రూల్స్‌కు అనుగుణంగా ఈ ఫైనాన్స్ కంపెనీలను మూసివేసే అవకాశం

ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వ చట్టంలో వీటికి సరైన ప్రొవిజన్స్ లేనందున తాము ఏమీ చేయలేకపోతున్నామని వారు చెప్పడం జరిగింది మీద్వారా మనవి చేసేది ఏమిటంటే, సెంట్రల్ యాక్ట్ ప్రకారం రాష్ట్రంలో వున్న చిట్‌ఫండ్, ఫైనాన్స్ కంపెనీలకు ఒక్క శాతం కూడా డబ్బు ఉండడానికి వీలులేదు దీనిని చాలా స్పష్టంగా ప్రభుత్వం స్టడీ చేయవలసి వుంది తమిళనాడులో ఏదన్నా చిట్‌ఫండ్ ప్రారంభం చేస్తే డిపాజిటర్ల సెక్యూరిటీ కోసం కొంత శాతం ప్రభుత్వం డిపాజిట్ చెయించుకొంటుంది మన రాష్ట్రంలో ఫైనాన్సు కంపెనీలుగాని చిట్‌ఫండ్ కంపెనీలు గాని వారివద్ద ఎన్ని కోట్లు వున్నా ప్రభుత్వానికి డిపాజిట్ చేసే పద్ధతి లెదు ఎవరయినా గానీ రెండు కుర్చీలు టేబులు వుంటే మన రాష్ట్రంలో చిట్‌ఫండ్ కంపెనీ పెట్టి వసూలు చేయవచ్చు ఈ శాసనసభలో వచ్చిన జవాబుద్వారా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాను అప్రోచ్ అయ్యాను రాష్ట్ర ప్రభుత్వం మాకు సహకరించడంలేదని వారు అంటున్నారు ఇప్పుడు ఆర్డినెన్స్ ప్రకారం మీరు వెంటనే అన్ని కంపెనీల మీద యాక్షన్ తీసుకోడానికి అవకాశం వుంది ఈ విషయం మీద అందరూ ఫ్లోర్ లీడర్స్‌ను సమావేశపరచి చర్చించండి కావాలంటే రిజర్వుబ్యాంకు వారితో మేము చేసిన కరస్పాండెన్స్ ఇస్తాము దీనికి సరైన చట్టం తెచ్చి రాష్ట్ర ప్రజలను ఈ మోసం నుండి రక్షించాలని కోరుతూ, ఫ్లోర్ లీడర్స్‌ను అందరినీ సమావేశపరచాలని కోరుతున్నాను

శ్రీ డి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా గౌరవ సభ్యులు ప్రస్తావనకు తెచ్చినదాంట్లో ఫైనాన్స్ కంపెనీలు వేరు చిట్‌ఫండ్ కంపెనీలు వేరు ఈ చిట్‌ఫండ్ కంపెనీలు గానీ ఫైనాన్స్ కంపెనీలుగానీ 1956 యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొంటున్నారు ఈ కంపెనీలలో కొన్ని వెయ్యి రూపాయలు డిపాజిట్ చెస్తే ఐదువెలు ఇస్తామని ప్రకటనలు ఇస్తున్న మాట కూడా వాస్తవమే విద్యాసాగరరావుగారు చెప్పినట్లు 56 యాక్ట్ ప్రకారం రిజిస్టర్ చేసుకొని కంపెనీ మొదలు పెడుతున్నారు ఇది రెవ్యూ చేయాలి తమిళనాడులో ఏ విధంగా చెస్తున్నారో ఆ విధంగా మీరు ఎందుకు చేయడంలేదని అడుగుతున్నారు తమిళనాడులో సెంట్రల్ యాక్టును ఎడాప్ట్ చేసుకొన్నారు అదే విధానాన్ని మన రాష్ట్రంలో కూడా ఎడాప్ట్ చెసుకోడానికి సిద్ధంగా వున్నాము అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను సెంట్రల్ ఆర్డినెన్స్ అంటున్నారు మా దృష్టిలో ఆర్డినెన్స్ లెదు యాక్ట్ ఉంది When there is an Act already in existence, where is the question of Ordinance? I don't understand సెంట్రల్ యాక్టు తెచ్చారు మీ రాష్ట్రాలలో ఎడాప్ట్ చేసుకోమని చెప్పారు ఇది మోడల్ యాక్ట్‌గా పెట్టారు తమిళనాడు ఎడాప్ట్ చేసుకొన్న విధంగానే మనం కూడా చేసుకోవాలని అనుకొంటున్నాము ఫ్లోర్‌లీడర్స్‌తో కూడా డిస్కస్ చేద్దాము ఇందులో కొన్ని క్లాజులు వున్నాయి సెంట్రల్ యాక్టును ఎడాప్ట్ చేసుకొంటె 100 పర్సంట్ చేయాలి ఇప్పుడు 50 శాతం తీసుకొంటున్నాము దీంట్లో కొన్ని ఇబ్బందులు వస్తాయి వాటిని పరిశీలించిన తరువాత చేసుకోవాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది

(అంతరాయం)

9 50 ఉ॥ మిస్టర్ స్పీకర్ - ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెడతారట అప్పుడు డిస్కస్ చెయండి

శ్రీ పి జనార్దన్‌రెడ్డి - అధ్యక్షా ఇప్పుడు చిట్‌ఫండ్ కంపెనీలలో కాని, ఫైనాన్స్ కంపెనీలలో కానీ మధ్య తరగతి కుటుంబీకులు పొదుపు చెయడం జరుగుతుంది వారు నష్టపోతున్నారు జి ఎస్ ఎస్ నిధి పంజగుట్టలో పెట్టారు కొట్లాది రూపాయలు వసూలు చేసుకొని వెళ్ళిపోయారు హోం మినిస్టర్‌గారు ఇంతకు ముందు చర్య తీసుకుంటానని చెప్పారు ఏమి తీసుకున్నారో తెలియదు ఇది 1982లో వచ్చిన కెంద్ర చట్టం, తమిళనాడు 1984లో అమలు పరుస్తున్నారని అన్నారు ఇప్పుడు 1997 వచ్చింది ఇన్ని సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ ఇంకా మాట్లాడతాము అంటారెందుకు? వెంటనె దానిని ఎందుకు అమలు చెయరు? దానిని వెంటనె అడాప్ట్ చెయమని చెప్పండి ఎంతమందిపై ఇటువంటి కేసులు పెట్టడం జరిగింది? ఎన్ని చిట్‌ఫండ్స్ వున్నాయో చెప్పాలని మనవి చెస్తున్నాను

మిస్టర్ స్పీకర్ - ఎడాప్ట్ చెస్తానని చెప్పారు అయినప్పటికీ మీతో మాట్లాడతారట

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - 1982 నుండి 1997 వరకు మధ్యలో చాలా గ్యాప్ వుంది అయినా మేమే ఆ యాక్ట్ తీశాము ఆ యాక్ట్‌ను ఎడాప్ట్ చెయాలని అనుకుంటున్నాము విద్యాసాగర్ రావుగారు అన్నట్లు దీంట్లొ కొన్ని కాంప్లికేషన్లున్నాయి వాటిని మీ అందరితో డిస్కస్ చేసి తీసుకుంటాము ఇక కేసుల గురించి అడిగారు, 75 కెసులు నమోదు వేశారు అందులో 26 కేసులు డిస్పోజ్ అయ్యాయి 26 కెసులు కోర్టులో పెండింగులో వున్నాయి

రవాణా శాఖ కంప్యూటరైజేషన్

203-

*4387- శ్రీ చిక్కాల రామచంద్రరావు(తాళ్లరేవు) - రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) డ్రైవింగ్ లైసెన్సులు వాటి రెన్యూవల్‌ల నిమిత్తం రవాణా శాఖలో కంప్యూటర్లను ఉపయోగించుటకు ఏదైనా ప్రతిపాదన కలదా

(ఆ) అయినచో వివరాలేమి?

రవాణా శాఖమంత్రి (శ్రీ కె చంద్రశేఖరరావు) - (అ) అవునండి

(ఆ) రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 32 ఆర్ టి ఎ కార్యాలయాలలో ఇప్పటికి 10 కార్యాలయాలలో కంప్యూటరైజేషన్ చేయడం జరిగింది మిగతా కార్యాలయాలలోను కంప్యూటరైజ్ చేసి ఈ లైసెన్సింగ్ విధానాన్ని కంప్యూటరైజ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది

శ్రీ చిక్కాల రామచంద్రరావు - మంత్రిగారి సమాధానంలో రాష్ట్రంలో డ్రైవింగు లైసెన్సులు కొత్తగా జారీ చేయడానికి కాని, లేకపోతే రెన్యూ చేయడానికి కానీ, వాహనాలకు ఇచ్చే ధృవపత్రాలను ఇవ్వడంలో కానీ, 10 ప్రాంతీయ కార్యాలయాలలో కంప్యూటరైజ్ చేయడం జరిగిందని చెప్పారు 1989 నుంచి ఈ కంప్యూటరైజేషన్ జరుగుతోంది రవాణా శాఖలో ఇది ఎప్పటిలోగా మీరు కంప్యూటరైజ్ చేస్తారు? రాష్ట్రంలో వుండే డ్రైవింగు లైసెన్సుల సంఖ్య ఎంతో మంత్రిగారు తెలియజెయాలని కోరుతున్నాను

శ్రీ చంద్రశేఖరరావు - అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 42,50,000 డ్రైవింగు లైసెన్సులు ఇప్పటివరకూ మంజూరు చేయడం జరిగింది. 1989 నుండి ఈ కంప్యూటరైజేషన్ జరుగుతున్న మాట వాస్తవం నేను రవాణా శాఖ పద్దు మీద చర్చ జరిగిన సందర్భంలో చాలా స్పష్టంగా సభ వారికి తెలియజేయడం జరిగింది రు 4 00 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది రాబోయె 4, 5 నెలల్లో మొత్తం శాఖ యొక్క అన్ని రకాల పనులనూ కంప్యూటరైజ్ చేసి ఉత్తమమైన ప్రమాణాలను సాధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

చందాపురం గ్రామంలో భూదాన భూముల అక్రమ కబ్జా

204-

*3602(సి)- సర్వశ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి, డి వినమల్లయ్య (ఇందుర్తి), కె సుబ్బరాజు (విజయవాడ), ఎన్ నరసింహారెడ్డి (నల్గొండ), వంగా సత్యనారాయణ (పెనుగొండ), బి వెంకటేశ్వరరావు (మధిర), జె వెంకయ్య (అల్లూరు), కె భిక్షం (బూరంపహాడ్) - రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) 1954 సంవత్సరంలో మేజర్ ఎస్ ఆర్ ఎం నాయుడు, మెదక్ జిల్లా, హతినూరు మండలం, చందాపురం గ్రామంలో 500 ఎకరాల భూమిని భూదాన ఉద్యమ సమితికి కానుకగా ఇచ్చిన విషయం వాస్తవమేనా

(ఆ) అయినచో, ఆ భూమి అనర్హులు, భూకబ్జాదారుల అధినంలో ఉన్నవా

(ఇ) అయినచో, అక్రమణదారులపై తీసుకున్న చర్యయేమి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి దేవేందర్‌గౌడ్) - (అ) లేదండి

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - అధ్యక్షా, నిజాం నవాబుగారు మేజర్ ఎస్ ఆర్ ఎం నాయుడు గారికి ఉప్పట్లో ఆ భూమి ఇచ్చారు ఆ భూమిని భూదాన సమితికి ఇవ్వడం జరిగింది ఆ సమితి ద్వారా పోయి రికార్డు తెచ్చుకుంటే తెలుస్తుంది మీరు రెవిన్యూ అధికారులతో వెరిఫై చేయించారు రెవిన్యూ అధికారుల దగ్గర రికార్డులు లేవు కాబట్టి మీరు భూదాన సమితికి పంపించి రికార్డులు తెప్పించి పరిశీలించి చర్య తీసుకుంటారా?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, టోటల్‌గా ఆ చందాపురం విలేజ్‌ను మా డిపార్ట్‌మెంట్‌వారు వెరిఫై చేశారు ఎస్ ఆర్ ఎం నాయుడు అనే వ్యక్తి పేరుపై ల్యాండ్ వున్నట్లు కాని, లేక భూదాన మండలికి భూమి ఇచ్చినట్లు కాని రికార్డులలో లెదు మాధవకృష్ణ నాయుడు అనే వ్యక్తి పేరు మీద మాత్రం సర్వే నెం 33లో చందాపురం విలేజ్‌లో 3 ఎకరాల 28 కుంటలు వుండెది అది కూడా రెవిన్యూ రికవరీ యాక్ట్ క్రింద ఆక్షన్ చేసేశారు రాములు అనే వ్యక్తి కొన్నాడు అతను పట్టెదారు క్రింద వున్నాడు రికార్డులలో ఎక్కడా ఇది భూదాన భూమి అని మెన్షన్ చెయిలేదు

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - నిజాం నవాబుల హయాంలో వారికి జాగీరుగా వ్రాసి ఇచ్చారు మేజర్ ఎస్ ఆర్ ఎం నాయుడు మిలిటరీలో పనిచేశారు ఆ భూమి మొత్తం 500 ఎకరాలు వారికి ఇచ్చారు వారు దానిని భూదాన సమితికి ఇచ్చారు కాబట్టి భూదాన సమితికి పంపించి ఈ నాయుడుగారు ఇచ్చారా లేదా అని చూస్తే తెలుస్తుంది రెవిన్యూ రికార్డులలో తెలియదు ఎందుకంటే గ్రామానికి గ్రామమే వుంది భూదాన సమితికి పంపి విషయాలు తెలుస్కోండని చెబుతున్నాను

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - తప్పనిసరిగా నేను రికార్డులను తెప్పించి పరిశీలిస్తాను

"గ్రామీణ క్రీడావికాస పథకం'

205-

*501- సర్వశ్రీ బి వెంకటేశ్వరరావు, సిహెచ్ రాజిరెడ్డి (జనగాం), ఎన్ రాఘవరెడ్డి (నకిరేకల్), డి రాజగోపాల్ (ఆచంట), ఎన్ నరసింహారెడ్డి - క్రీడల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) "గ్రామీణ క్రీడావికాస పథకం" సక్రమంగా పనిచేయుటలేదన్న విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, గ్రామీణ ప్రాంతాలలో క్రిడా ప్రతిభను పెంపొందించుటకు తీసుకున్న చర్యలేమి?

ముఖ్యమంత్రి యువశక్తి పథకం, క్రీడల శాఖమంత్రి (శ్రీ ఎస్ చంద్రమోహన్‌రెడ్డి) - (అ) అవునండి 15-04-1991 తేదీగల పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి (పంచాయతీలు) శాఖ ఆర్ టి నెం 389 జి ఓ ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల నుండి అవసరమయిన మేరకు నిధులు అందకపోవడమే ఇందుకు కారణం అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రతిభను మెరుగుపరిచెందుకు ఈ క్రింది చర్యలను తీసుకోవడమగుచున్నది

I గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలకు వివిధ స్థాయిలలో అంటే మండల జిల్లా రాష్ట్ర స్థాయిలలో క్రీడల పోటిలను క్రమబద్ధంగా నిర్వహించడమవుతున్నది రాష్ట్ర గ్రామీణ బృందాలను గ్రామీణ జాతియ పోటీలలో పాల్గొనేందుకు పంపించడం జరుగుతున్నది

II గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలు క్రీడా ప్రతిభను ప్రోత్సహించి, గుర్తించడం కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రతి సంవత్సరం వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహించడమవుతున్నది

III గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలకు తక్కువ వ్యయం కాగల వ్యాయమశాలలను ఏర్పాటు చేయడమవుతున్నది వర్తమాన సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలో ఒక్కొక్కటి రూ 7,000/-ల చొప్పున, ఆపై అంచనా వ్యయంతో తక్కువ వ్యయంతో వ్యాయమశాలలను మంజూరు చేసి, సామగ్రిని పంపించడం జరిగింది

IV గ్రామీణ ప్రాంతాలతో సహా రాష్ట్రంలోని క్లబ్బులకు, వ్యాయామశాలలకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతున్నది

V క్రీడా సామగ్రిని కొనుగోలు చేసుకునేందుకు, ఆట స్థలాలను అభివృద్ధి పరచుకునేందుకుగాను గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలకు ఒక్కొక్కదానికి లక్ష రూపాయల మేరకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చెయడమవుతున్నది ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లోని 80 ప్రాంతాలకు రూ 73,96,342/-లను మంజూరు చేయడమయింది

శ్రీ బి వెంకటేశ్వరరావు - అధ్యక్షా, 1991లో ఈ శాసనసభలో తీవ్రమైన చర్చ జరిగింది భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా జరిగే క్రీడలలో పాల్గొంటే దారుణంగా చిన్న దేశాల మీద కూడా గెలవలేకపోయింది కాబట్టి దీనికి క్రిందిస్థాయి నుంచైనా అవకాశం కల్పించి ఆ రకంగా మంచి క్రీడాకారులను తయారు చేసుకోవాలని అందుకోసం ఆనాటి ప్రభుత్వం కేటాయించిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయని చర్చ జరిగింది ఆ సందర్భంలో గ్రామీణ క్రీడా వికాస పథకం అని 15-4-1991వ తేదీన మంత్రిగారు చెప్పినట్లుగా ప్రవేశపెట్టారు దీనిని పంచాయతీరాజ్ సంస్థ, గ్రామీణాభివృద్ధి సంస్థ ఇవి రెండూ నిర్వహించాలని అన్నారు దీనికి నిధులు ఎలా సమకూర్చాలని అన్నప్పుడు జిల్లా పరిషత్తు రు 25,000 మండల ప్రజా పరిషత్తు రు 1000, పెద్ద పాఠశాల అయితే రు 500, సాధారణ పాఠశాల అయితే రు 250, ఈ రకంగా నిర్ణయించడం జరిగింది కానీ కాగితాల మీదే వుండిపోయాయి తప్ప, అవి చెదలు పట్టిపోయాయి తప్ప, దానిని ప్రభుత్వం అమలు పరచలేదు దాని ఫలితంగా చాలా గ్రామాలలో ఇటువంటి పథకం ఒకటి ఉందనే తెలియదు గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలల్లో 500 గజాల స్థలం కేటాయించి, దానిని చదును చేసి, కోకో వంటి ఆటలను ప్రవేశపెట్టాలని, మండల స్థాయిలో ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ వంటివి ప్రవేశపెట్టాలని నిర్ణయం చేశారు

మంత్రిగారు చెప్పారు, మేము రు 7,000/- ఇస్తామని అన్నారు రు 7,000/- ఏ మూలకూ సరిపోదు మీరు పంచాయతీకి లక్ష రూపాయలు ఇచ్చి బాగు చేయాలని
10 00 ఉ॥ అనుకుంటున్నారు, సంతోషం ఇప్పటికి 80 పాఠశాలలకు రు 73,86,342/-లు మంజూరు చేశామని అన్నారు ఇదివరలో ఏయే కార్యాక్రమాలకు ఇచ్చారు, ఏయే జిల్లాల్లో ఇచ్చారు అనేది చెబుతారా? అసలు క్రీడల కోసం బోలెడు డబ్బులు ఉన్నాయి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది ప్రతిభగల యువకులు ఉన్నా కూడా ప్రపంచవ్యాప్తంగా చూసినట్లయితే అవమానకరంగా మనం ఉన్నాము ఇకముందయినా జిల్లాల్లో సదరు పాఠశాలల్లో వీరిని ప్రోత్సహించేందుకుగాను ప్రచారం జరిగేటట్లు చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎస్ చంద్రమోహన్‌రెడ్డి - వెంకటేశ్వరరావుగారు అడిగారు 1991లో ఈ ఉత్తర్వు జారీ చేశాము గ్రామ పంచాయతీ లయితే రు 500/-, నాన్ నోటిఫైడ్ గ్రామ పంచాయతీలయితే రు 250/-, మండల ప్రజా పరిషత్తు అయితే రు 1,000/-, జిల్లా ప్రజా పరిషత్తు అయితే రు 2,500/-, జనరల్ ఫండ్ నుండి స్పోర్ట్స్ కౌన్సిల్‌కి 1991లో ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఆ ఉత్తర్వు పర్యవసానం రు 63 00,000/- మాత్రమే స్పోర్ట్స్ కౌన్సిల్‌కి అందింది ఆ సంవత్సరమే ఖర్చు పెట్టడం జరిగింది ఆ తరువాత పంచాయతీరాజ్ సంస్థలలో నిధులు లేనందువల్ల జి ఓ ఆర్ టి నెం 1165, తేది 8 11 93లో ఆర్థిక పరిస్థితిని బట్టి, వీలుంటేనే

కాంట్రిబ్యూట్ చేసే విధంగా తిరిగి ఉత్తర్వు ఇవ్వడం జరిగింది పంచాయతీరాజ్ సంస్థలో డబ్బు ఉంటే ఇస్తారని అందులో ఇవ్వడం జరిగింది ఆ తరువాత ఆర్థిక వనరులు లేనందువల్ల ఇస్తున్న డబ్బులు ఇవ్వడానికి వీలుకాదని మళ్లీ 1994లో ఉత్తర్వు జారీ చేయడం జరిగింది అందుకే గ్రామీణ వికాస పథకం కంటిన్యూ చేయడానికి వీలు లేదు గ్రామాలలోని పాఠశాలల్లో ప్లేగ్రౌండ్ ఉన్నట్లయితే రిపోర్ట్ పంపించినట్లయితే అలా ఒక్కొక్క ప్లే గ్రౌండ్స్‌కి లక్ష రూపాయిల చొప్పున ఇస్తామని కేంద్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వు వచ్చింది దాని ప్రకారంగా 80 పాఠశాలలకుగాను రు 73 86 342/-లు కేంద్రప్రభుత్వం విడుదల చేయడం జరిగింది ఇప్పుడు మళ్లీ కేంద్రప్రభుత్వం ఆ ఉత్తర్వును మార్చి కేవలం ఒక రాష్ట్రానికి ఒక సంవత్సరానికి 5 పాఠశాలలకు మాత్రమే ఇస్తామన్నారు అది కూడా ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయలని చెప్పారు అందువల్ల సంవత్సరానికి 5 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు అది 5 పాఠశాలల్లో విడుదల చెయడం జరిగింది ముందుగా 5 పాఠశాలలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుంది అప్పుడు 5 లక్షలు విడుదల చెశారు దీనితో పాఠశాలకు కావలసిన ఆట సామగ్రి కొనుక్కునే అవకాశం వుంటుంది గౌరవ సభ్యులు 30 పాఠశాలల్లో 73 లక్షలు ఎప్పుడు పంపించారని అన్నారు ఆ వివరాలన్నీ గౌరవ సభ్యులకు తరువాత అందచేస్తాము

శ్రీ బి వెంకటేశ్వరరావు - ఏయే జిల్లాల్లో

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - సమాచారం పంపిస్తామన్నారు కదా

శ్రీ ఎన్ నరసింహారెడ్డి - తక్కువ వ్యయం వ్యాయామశాలలకు రు 7,000/- చొప్పున అని చెప్పారు ఏయె జల్లాలకు ఎంతెంత ఇచ్చారు క్లబ్బులకు, వ్యాయామశాలలకు ఇస్తామని అన్నారు అది ఏ కండీషన్ ద్వారా ఇస్తున్నారు ఏయె జిల్లాల్లో ఎంతెంత ఇస్తారు

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - ఇది చాలా ముఖ్యమయిన ప్రశ్న గ్రామీణ ప్రాంతాల్లో యువశక్తి ఉంది కాని నిధులు లేని కారణంగా దానిని మనం సరిగ్గా ఉపయోగించు కోలేకపోతున్నాము క్రీడా ప్రపంచంలో గోల్డ్‌మెడల్ మనకేమీ రావడంలేదు ఎ పి స్పోర్ట్స్ అథారిటీ ఇతర సంస్థలకు నిధులు లేని కారణంగా ఈ కబడి, బ్యాట్‌మింటన్, కోకో మొదలగు క్రీడలను తీసివేస్తున్నారు అది బహుశా మంత్రిగారు స్టడీ చేయలేదు గతంలో ఉండే క్రీడలు ఇప్పుడు లేవు వాటన్నింటిని తీసివేస్తున్నారు వీరిచ్చె నిధులు ఎంతవరకూ పోతాయో నమ్మకం లేదు కాబట్టి తమ ద్వారా సూచన ఏమిటంటే, గ్రామీణ ప్రాంతంలో బాక్సర్స్, అథ్లెటిక్స్ చాలా మంది పాఠశాలల్లోవారే గాక ఎంతోమంది ఉన్నారు వారు పశువుల కాపర్లు, మత్స్యకార్మికులు, ఈ విధంగా ఎందరో నిక్షిప్తంగా నైపుణ్యం ఉన్నా బయటకు తెలియడం లెదూ? వీరిని బయటకు తీసుకురావడంకోసం ఇప్పుడున్న నిధులు సరిపోవు కాబట్టి గ్రామ పంచాయతీలకు అధికారం ఇచ్చి వనరులను సమీకరించి ఒక పి టి టీచర్‌ని నియామకం చేయడంకోసం ఒక డైరెక్షన్ ఇస్తారా? ఏ ప్రోత్సాహం లెకుండా ఏకె 47 యువకులు పట్టుకుంటున్నారు ఈ పరిస్థితిలో క్రీడలలో ప్రోత్సహించెందుకుగాను వారిని ప్రభుత్వం ఆదుకునేందుకుగాను ఒక డైరెక్షన్ ఇవ్వడం అవసరం ఈ విధంగా చేస్తే వారికి అవకాశం ఉంటుంది

శ్రీ ఎస్ చంద్రమోహన్‌రెడ్డి - నరసింహారెడ్డిగారు గ్రామీణ ప్రాంతాల్లో లోకాస్ట్ సిస్టమ్స్ ఏయే జిల్లాల్లో ఉన్నాయని అడిగారు 80 గ్రామాలకు విడుదల చేయడం జరిగింది ఆ

వివరాలు అందజేయడం జరుగుతుంది విద్యాసాగరరావుగారు ఈ గ్రామీణ వికాస పథకం కంటిన్యూ కావడంలేదని అన్నారు గ్రామీణ స్థాయి క్రీడలకు ప్రోత్సహించడానికి ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది యూత్ పాలసీలో రెండు కోట్ల రూపాయలు గ్రామాలలో ఉండే స్పోర్ట్స్ ఆడిటోరియంలు డెవలప్ చేయడంకోసం మంజూరు చేయడం జరిగింది ఇప్పటికి రు 37,60 000/- విడుదల చేయడం జరిగింది గ్రామాలలో ఎవరయినా ప్రైవేటువారు 5 ఎకరాల భూమి ఇచ్చినట్లయితే నాలుగైదు లక్షలతో ఈ స్టేడియం కట్టడం జరుగుతుంది విద్యాసాగరరావుగారు పంచాయతీలకు ప్రాధాన్యత ఇస్తే డెవలప్‌మెంట్ చేస్తారని అన్నారు యూత్ పాలసీ ప్రకారం డిస్ట్రిక్ట్ లెవెల్‌లో జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, కొన్ని స్వచ్ఛంధ సంస్థలవారు సభ్యులుగా ఉండడం జరిగింది అక్కడయినా ఎవరయినా స్పాన్సర్ దాతలు ముందుకు వచ్చి డబ్బు ఇస్తే గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం ఉత్తర్వు కూడా జారీ చేయడం జరిగింది

శ్రీశైలం ప్రాజెక్టు హెడ్‌రేస్ టన్నెల్‌కోసం పిలిచిన టెండర్లు

206-

*2712 - శ్రీమతి వై సీతాదేవి (ముదినేపల్లె), సర్వశ్రీ జి శివశివారెడ్డి (కమలాపురం), కె మీనాక్షినాయుడు (ఆదోని), జి విజయరామారావు (గజ్వేల్) - ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) శ్రీశైలం ప్రాజెక్టు ఎడమగట్టు కాలువ వద్ద నెలకొల్పిన విద్యుచ్ఛక్తి స్టేషనుకు సంబంధించిన హెడ్‌రేస్ టన్నెల్‌కోసం 1989, మే లో వచ్చిన టెండర్లలో పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ, ఆర్ జె షా కంపెనీలు దాఖలు చేసిన టెండర్లు వరుసగా 1వ 2వ స్థానాలలో నిలచిన విషయం వాస్తవమేనా,

(ఆ) కార్మికుల కనీస వేతనాలను ప్రభుత్వం పెంచినట్లయితే టెండరు రేటు పెంచబడుతుందని, 1వ స్థానంలో వున్న టెండరులో ఏదైనా క్లాజు వున్నదా

(ఇ) తత్ఫలితంగా ఎ పి ఎస్ ఇ బి వారు సదరు క్లాజును జాగ్రత్తగా పరిశీలించుటలో నిర్లక్ష్యం వహించినందున, పటేల్ కంపెనీకి రూ 42 లక్షల మొత్తాన్ని చెల్లించవలసి వచ్చినదా

(ఈ) అయినచో, ఆడిట్ నివేదికలో ఈ విషయమై అభ్యంతరమును తెలిపినందువ ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరపున భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) - (అ) శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం హెడ్‌రేస్ టన్నెల్‌కోసం 1989, మే మాసంలో టెండర్లను పిలువడం జరిగింది అందిన టెండర్లలో మెసర్స్ హిందుస్తాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడు సమర్పించిన టెండరు మొదటి కనిష్ట టెండరుగాను మెస్సర్స్ ఆర్ జె షా అండ్ కంపెనీ లిమిటెడ్ సమర్పించిన టెండరు రెండవ కనిష్ట టెండరుగాను, మెసర్స్ పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ సమర్పించిన టెండరు మూడవ కనిష్ట టెండరుగాను వున్నాయి అయినప్పటికీ మెస్సర్స్ హిందుస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు అనుమతి పత్రాన్ని అంగీకరించుటలో జాప్యం వల్ల కావడాన్ని నిరోధించేందుకు మిగతా టెండరుదార్ల నుండి

సవరించిన సీలువేసిన బిడ్లను పిలవడం జరిగింది సవరించిన, సీలువేసిన బిడ్‌విలువ మదింపుపై మెసర్స్ పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రతిపాదించిన మొత్తం కనిష్టంగా వున్నట్లు మెసర్స్ ఆర్‌ జె షా అండ్ కంపెనీ ప్రతిపాదించిన మొత్తం ఆ తరువాతి స్థానంలో వున్నట్లు కనుగొనడమయింది

(ఆ) లేదండి అయినప్పటికీ దరిమిలా అందినట్టి సవరించిన సీలువేసిన బిడ్లలో మిగతా అంశానికి సంబంధించి, 17-7-1979 తేదీ తరువాత అమలులోకి వచ్చే వేతనాలలో పెరుగుదల మొత్తాన్ని కంట్రాక్టరుకు చెల్లించాలన్న షరతును మెసర్స్ పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడు విధించింది

(ఇ) షరతుతో వున్నట్టి ఆర్థికపరమైన అంశాలను విశ్లేషించడంలో విద్యుత్ సంస్థ తగు విధమయిన జాగ్రత్తను తీసుకొన్నది 1982 ఆగస్టు నుండి 1986 సెప్టెంబరు వరకు కనీస వేతనాలలోని పెరుగుదల ప్రాతిపదికగా ఆర్థికపరమయిన అంశాలను లెక్కగట్టి, ఒక్కో సంవత్సరానికి కనీస వేతనాలలో సగటున పరిశీలించడం జరిగింది 1989 సంవత్సరం తరువాత కనీస వేతనాలలో పెరుగుదల చాలా ఎక్కువగా వుంది టెండరు విలువను మదింపు చేసె సమయంలో ఈ పెరుగుదలను ఊహించలేదు

(ఈ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ ఈ విషయంలో నిర్లక్ష్యం చేయనందున ఆడిటు ఆక్షేపణను విరమించుకోవలసిందిగా అకౌంటెంటు జనరల్/ ఆంధ్రప్రదేశ్‌ను కోరడమయింది

10 10 ఉ॥ శ్రీ జి వీర శివారెడ్డి - స్పీకరుగారూ, శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఎ పి ఎస్ ఇ బి కి చెందిన హెడ్‌రేస్ టన్నల్ విషయంలో జరిగిన అవకతవకల వల్ల 42 లక్షల రూపాయల నష్టం వచ్చిందంటున్నారు అది నిజమా? టెండర్స్ లిస్టు వ్యాల్యూకు వేసిన హిందుస్థాన్ కంస్ట్రక్షన్ కంపెనీకి కాకుండా రెండవ లీస్టు ధరకు టెండర్ వేసిన ఆర్ జె షా కంపెనీకి కాకుండా పటేల్ అండ్ కంపెనీకి టెండర్స్ ఎందుకు కట్టబెట్టవలసి వచ్చింది? ఎ పి ఎస్ ఇ బి ఆఫీసర్ల కళ్ళముందె రాష్ట్ర విద్యుత్ సంస్థ క్లాజును సరిగా పరిశీలించకపోవడం వల్ల ప్రభుత్వానికి 42 లక్షల రూపాయలు నష్టం రావడం జరిగిందా? ఈ ప్రభుత్వం కార్మికుల వేతనాలను పెంచాలంటె టెండరు రేటును పెంచవలసి వుంటుందన్న నిబంధన ఏదైనా షరతు పెట్టడం జరిగిందా? ఈ విషయంలో అంటే 42 లక్షల రూపాయల నష్టం రావడంలో ఏవైనా షరతులు ముందుగా లెనివి విధించి గోల్‌మాల్ చేశారా? మరి ఈ విషయంలో ఆడిట్‌లో అక్కౌంటెంట్ జనరల్‌వారు అబ్జక్షన్ రైజ్ చేయడం జరిగిందా? మరి వారి ఆక్షేపణలకు మీరు ఏ విధమైన సమాధానాలు ఇవ్వలెదు అలాగే మూడవ స్థానంలో వున్న టెండరుకు అవకాశం ఇచ్చారు కనుక, మిగిలిన రెండు కంపెనీలకు ఇ ఎం డి ని జప్తు చేశారా? ఏమి చేశారు? ఆ విషయాలు తెలుపండి

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - అధ్యక్షా, ముందుగా లిస్టు కోట్ చేసిన వారికి టెండర్ ఇవ్వడం జరిగింది అయితే అతను పత్రాలను తీసుకోపోవడం వల్ల మిగతా వాళ్ళకు సీల్డ్ బిడ్స్ పెట్టడం జరిగింది అందులో లీస్టు ఎవరికి వస్తే వారికి ఇవ్వడం జరిగింది ఆమేరకు ఎలక్ట్రిసిటి బోర్డుకు వారు టెండర్లను తీసుకున్నారని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను

## MISSING OF WAY BILL BOOKS IN COMMERCIAL TAX OFFICE, NARASARAOPET

207-

*2104-Q - **Sarvasri G Veera Siva Reddy, S Madhusudhana Chary (Shyampet), T Bhadraiah (Palakonda), R Chandra Sekhar Reddy ((Wanaparthy) Smt Y Sita Devi and Smt K Prathibha Bharathi (Etcherla)** - Will the Chief Minister be pleased to state

(a) whether the Government is in receipt of complaints that way bill book C7169101, with signatures and seals of the officials of the department of Commercial Taxes was sold for Rs 12,000/- at Piduguralla,

(b) whether it is also a fact that due to this heavy loss of tax is sustained in the Commercial Tax Offices of Narasaraopet, Piduguralla and Macherla,

(c) whether the Government are in receipt of complaints that 200 way bill books were missing from one of the above offices, and

(d) if so, the action taken by the Government in the matter?

**Minister for Finance and Legislature Affairs (Sri P. Ashok Gajapathi Raju)**:- (a) No, Sir That way bill book was not allotted to that division and there is no evidence to say that it was sold at Piduguralla

(b) No Sir, The Government has not sustained any loss of revenue in those places

(c) No, Sir, No complaints of missing of way bills from the above are received

(d) Does not arise

శ్రీ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి - అధ్యక్షా, ఈ ట్రేడ్‌కు సంబంధించి రాష్ట్రంలో ఒక పెద్ద రాకెట్ ఏర్పడింది ఈ విధమైన అక్రమాలకు పాల్పడిన డీలర్స్ ఎంత మంది ఉన్నారు అన్నది ఫస్ట్ క్వశ్చన్ అసలు ఎన్ని బిల్ బుక్స్ ఇట్లా ప్రింట్ చేశారు? ఈ విధంగా సిగ్నేచర్స్ అండ్ సీల్స్‌తో సప్లయ్ చేసిన బుక్స్ ఎన్ని ఉన్నది సెకండ్ క్వశ్చన్ అధ్యక్షా, ఇందులో కొన్ని బుక్స్ రికవరీ చేసినట్లుగా నేను బిల్ బుక్ నంబర్ సి 7169101 అని స్పెసిఫిక్‌గా నంబర్‌తో సహా ఇచ్చాను వార్తల్లో కూడా వచ్చింది చాలా క్లియర్ కట్ ఎవిడెన్స్ ఉంది మొత్తం ఎన్ని పుస్తకాలు ప్రింట్ చేశారు డీలర్స్ ఎంతమంది ఉన్నారు పోయిన బుక్స్ ఏమైనా ట్రేస్ అవుట్ అయ్యాయా? ట్రేస్

అవుట్ కాకపోతే మీరు తీసుకున్న స్టెప్స్ ఎమిటి? ఆ వివరాలు తెలుపవలసిందిగా మీ ద్వారా ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను

**Sri P Ashok Gajapathi Raju** - Mr Speaker Sir, number of dealers he has asked, There is absolutely three lakh dealers Number of way bills approximately, every year used are, about 3 lakh books each book contained about fifty way bills Sir, there are other cases also - missing way bills in Bapatla 14 books were lost - Khammam, six books were lost - in Mushirabad- 25 books were lost - in Padmaraonagar, 5 books were lost but they were recovered

Sir, the Member's question- underlying implications of the question regarding number of dealers and number of way bills are more or less similar, which I have been seeing that looks a bit rediculous and something wrong is here and we will definitely look into the matter Sir

With regard to these thefts which have occurred, certain people have been suspended and their cases are pending, Law will take its own course Sir - but as a preventive measure, Government have also computerised fifteen out of thirty five Check-posts We are increasing the number of Check posts, so that whenever any wrong way-bill comes, the concerned officer will be alterted by the computer We are making use of modern science to arrest all these frauds Sir

సత్వర నీటిపారుదల ప్రయోజన కార్యక్రమం క్రింద సహాయం

208-

*4214- సర్వశ్రీ పి జనార్ధన్‌రెడ్డి, ఎం కోదండరెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, డి ఎల్ రవీంద్రారెడ్డి, జె సి దివాకర్‌రెడ్డి(తాడిపత్రి), డి నాగేందర్, కె ఆర్ సురేష్‌రెడ్డి - పెద్ద తరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రాష్ట్రంలో దీర్ఘకాలంగా పూర్తి కాకుండానున్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయుటకై గత మూడు సంవత్సరాలలో సత్వర నీటిపారుదల ప్రయోజన కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి సహాయమేదైనా ప్రభుత్వానికి అందినదా

(ఆ) అయినచో, అందిన సహాయపు పరిమాణమెంత ఆ సహాయమొత్తాన్ని ఏయే ప్రాజెక్టులకు అందించడం జరిగింది?

భారీ, మధ్య తరహా సాగు నీటిశాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) - (అ) 1996-97లో సత్వర సాగునీటి ప్రయోజన అమలు కార్యక్రమ పధకం ప్రవేశపెట్టడం జరిగింది నిర్మాణంలో వున్న పనులను పూర్తి చెయడానికై కెంద్ర ప్రభుత్వం భారీ ప్రాజెక్టులకు రూ 800

కోట్ల రుణ సహాయాన్ని (రూ 1000 కోట్లకు మించిన విలువగల) మధ్యతరహా ప్రాజెక్టులకోసం రూ 100 కోట్ల రుణ సహాయాన్ని కేటాయించింది అయితే, ఇప్పటికే ఆ ప్రాంతాలలో గణనీయమైన ప్రగతి సాధించడం జరిగింది కొత్త ఆయకట్టు ప్రాంతాలకు ప్రయోజనాలను విస్తరింపచేయవచ్చు ఆర్థిక సహాయం కొరకు రాష్ట్రంలోని క్రింది రెండు ప్రాజెక్టులను ఆమోదించడం జరిగింది

| ప్రాజెక్టు పేరు | 1996-97 సం॥రానికి కేంద్ర రుణ సహాయం మొత్తం కోట్ల రూపాయలలో |
|---|---|
| శ్రీరాంసాగర్ ప్రాజెక్టు | |
| 1వ దశ (భారీ ప్రాజెక్టు | 63 00 |
| చెయ్యేరు ప్రాజెక్టు (మధ్యతరహా ప్రాజెక్టు) | 7 50 |
| రూ | 70 50 కోట్లు |

ఇదివరకటి సంవత్సరాలలో అట్టి పథకం ఏదీ అమలులో లెదు

(ఆ) 1996-97 సంవత్సరానికి మొదటి విడతగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1వ దశకు, రూ 31 50 కోట్లు, చెయ్యేరు ప్రాజెక్టుకు రూ 3 75 కోట్లు మొత్తాన్ని భారత ప్రభుత్వం (ఎం ఓ డబ్ల్యు ఆర్ ) విడుదల చేసింది

శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి - స్పీకర్‌సార్ సుమారు 30 సంవత్సరాల తరువాత కూడా స్టేజ్ వన్ పూర్తి కాలేదన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పెండింగు ప్రాజెక్టుల కొరకు కొంత నిధిని సమకూర్చుతున్నది ఆ నిధికి సంబంధించి మన ఎస్ ఆర్ ఎస్ పి స్టేజ్ వన్‌లోని మూడు కెనాల్స్‌కు మీరు ఎంత ఎలకేట్ చేస్తున్నారు? అది మార్చి 1997లోగా ఇవ్వాల్సి వుంది అయితే మార్చి 1997 వరకు కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత? రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత? అది ఎప్పుడు రిలీజ్ చేస్తారు? ఈ మార్చి 1997లోగా మీ వాటా కేంద్ర ప్రభుత్వ వాటా 63 కోట్లు ఖర్చు పెట్టాల్సి వుంది మరి అది ఖర్చు పెట్టే స్థితిలో ప్రభుత్వం వుందా? ఈ రోజు ఎ ఐ బి పి ల క్రింద జాతీయ స్థాయిలో నర్మదా ప్రాజెక్టుకు, మిగతా వాటికి పునరవసర కార్యక్రమాల క్రింద నిధులు కేటాయించారు అయితే శ్రీరాంసాగర్ స్టేజ్ వన్‌లో ఈ పునరావసర ప్రాజెక్టుకు పూర్తి కాలేదు మరి ఎ ఐ పి పి క్రింద కార్యక్రమానికి నిధులు కేటాయిస్తారా? అలాగె దీని క్రిందకు కడెం ప్రాజెక్టుకు కూడా నిధులు ఇవ్వాల్సి వుంది ఇది కూడా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాజెక్టు ఆర్థిక శాఖామంత్రి వరంగల్ జిల్లాలో మాట్లాడుతూ ఎ ఐ పి పి క్రింద 300 కోట్ల రూపాయలతో ఒక లక్ష ఎకరాల భూమిని సాగులోకి తేవడం జరుగుతుందని అనౌన్స్ చేశారు

కానీ అది క్వైట్ కాంట్రరీ మీరు కేవలం 31 50 కోట్ల రూపాయలు చూపిస్తున్నారు మరి దీని విషయంలో వివరణ ఇచ్చి, ఎ ఐ పి పి కార్యక్రమాన్ని ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తారో తెలుపవలసిందిగాను, అందుకు ఎంత కేటాయింపు చేశారన్నది తెలుపవలసిందిగా కోరుతున్నాను

10 20 ఉ॥ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - అధ్యక్షా, ఎ ఐ బి పి కి సంబంధించి ఈ సంవత్సరం 31 5 కోట్లు శ్రీరాంసాగర్‌కి 7 5 కోట్లు చెయ్యేరు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది దానికి సంబంధించి మేచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం 28 4 కోట్లు శ్రీరాంసాగర్‌కి కూడా కేటాయించడం జరిగింది సురేష్‌రెడ్డిగారు చెప్పినట్లుగా కడెం కెనాల్, ఆర్ అండ్ ఆర్ వర్క్స్ శ్రీరాంసాగర్ డామ్ సేఫ్టీ మూడింటినీ ఎ ఐ బి పి లో ఇన్‌క్లూడ్ చేయాలని మేము అడిగాము కేంద్ర ప్రభుత్వం దానిని అంగీకరించలెదు అయినా సరే సెక్రటరీని పంపించి కడెం కెనాల్ రిపేర్స్‌గాని, ఇంప్రూవ్‌మెంట్స్‌గాని, ఆర్ అండ్ ఆర్ ప్లాన్‌గాని, శ్రీరాంసాగర్‌కి సంబంధించిన ప్లాన్‌గాని, ఎత్తిపోతల పథకంగాని ఆమోదించమని అడిగాము కన్‌సిడరేషన్‌లో ఉందని కేంద్ర ప్రభుత్వం నుండి నిన్న వచ్చింది దానిని ఇన్‌క్లూడ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది విచ్చినటువంటి రూ 500 కోట్లను రాబోయే 5 సంవత్సరాల కాలంలో ఎ ఐ బి పి పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిబంధన విధించింది దానికి తగినట్లుగా 5 సంవత్సరములు ప్లాన్ చేసి రూ 500 కోట్లను ఖర్చు పెడతామని మనవి చెస్తున్నాను

శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి - ఎ ఐ బి పి క్రింద ఎంత ఉన్నదన్నది ప్రశ్న

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - ఆదిలాబాద్ జిల్లాలో రూ 115 కోట్లు, నిజామాబాద్ జిల్లాలో రూ 67 కోట్లు, కరీంనగర్ జిల్లాలో రూ 16 కోట్లు, వరంగల్ జిల్లాలో రూ 302 కోట్లు కేటాయించటమైనది ఈ 500 కోట్ల బ్రేకప్ చేసి వర్క్స్ టేకప్ చేస్తున్నాము

శ్రీ కె ఆర్.సురేష్‌రెడ్డి కెనాల్‌వైజ్ బ్రేకప్ అడుగుతున్నాము

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కెనాల్‌వైజ్ వర్క్‌వైజ్ బ్రేకప్ నా వద్ద వుంది సభ్యులకు అందజేస్తాను

## రక్షణలేని స్త్రీలకోసం సమగ్ర విధానం

209-

*3211- సర్వశ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు, కె సుబ్బరాజు - మహిళ, శిశుసంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) సంయుక్త మహిళా కార్యక్రమ సంచాలకురాలు శ్రీమతి జ్యోత్స్న చటర్జీ పేర్కొన్న దాని ప్రకారం వ్యభిచారవృత్తిలోనున్న 10 లక్షల మహిళల కుటుంబాల సంక్షేమంకోసం వ్యభిచారాన్ని చట్టబద్ధం చేయుటకు ప్రభుత్వం యోచిస్తుందా

(ఆ) అయినచో, రాష్ట్రంలో రక్షణలేని లక్షలాది స్త్రీల సహాయార్థం సమగ్ర విధానాన్ని అమలు జరుపుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

మహిళాభ్యుదయం, శిశుసంక్షేమం, సాంస్కృతిక శాఖమంత్రి (శ్రీమతి పి అరుణ) - (అ) లేదండి రాష్ట్రంలో వేశ్యావృత్తిలో ఉన్న మహిళలకు సహాయ పడటానికిగాను వేశ్యావృత్తిని చట్టబద్ధం చేసేందుకు ప్రభుత్వం వద్ద ఎటువంటి ప్రతిపాదన లేదు

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ సి హెచ్ విద్యాసాగరరావు - ఆరోగ్యరీత్యా, ఎక్కువమంది మహిళలకు ఉపాధి కల్పించటం కొసం ఉద్దేశించబడిన ప్రశ్న రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్కి సంబంధించిన రిపోర్టులను చూస్తే 2000ల సంవత్సరం తరువాత మన రాష్ట్రంలో ప్రతి హాస్పిటల్లో సగం బెడ్స్ ఎయిడ్స్ పేషంట్స్తో నిండి ఉంటాయన్న భయంకరమైన వార్తను వాళ్లు ఇచ్చారు ఇది ప్రధాన సమస్య కాబట్టి 2 సప్లిమెంటరీలు మంత్రిగారిని అడుగుతాను

మిస్టర్ స్పీకర్ - మిగతా మెంబర్స్ కూడా అడుగుతామని అంటున్నారు పోస్ట్‌పోన్ చెయమంటారా? Some other Members are also interested in it Shall I Postpone It?

(Interruptions)

Each day one postponed question will come

సముద్రంలో చేపలవేట క్రమబద్ధీకరణ చట్టం అమలు

210-

*3955-సర్వశ్రీ టి ఎస్ ఎల్ నాయకర్ (సంపర), జి బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి), హెచ్ అప్పయ్యదొర (టెక్కలి), పి సుబ్బారావు (ప్రత్తిపాడు) - పశుసంవర్ధక మత్స్యాగారముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) సముద్రంలో చేపలవేట క్రమబద్ధీకరణ చట్టాలను చెసిన రాష్ట్రాల పెర్లెవ్వి

(ఆ) ఆ రాష్ట్రాలు సదరు చట్టాలను అమలు చెస్తున్న విషయం వాస్తవమేనా

(ఇ) మన రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సముద్ర చేపలవెట క్రమబద్ధీకరణ చట్టాన్ని ఏ సంవత్సరంలో ఆమోదించడం జరిగింది,

(ఈ) ఆ చట్టాన్ని మన రాష్ట్రంలో అమలు చెయటంలేదన్న విషయం వాస్తవమెనా

(ఉ) అయినచో, అందుకుగల కారణాలెవ్వి?

పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖా మంత్రి (శ్రీ బి వీరారెడ్డి) - (అ) తమిళనాడు ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక

(ఆ) అవునండి

(ఇ) 1994, జూలైలో బిల్లును చెయడమయింది భారత రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత 8-8-1995 నుండి దానిని అమలులోనికి తీసుకురావడం జరిగింది

శ్రీ సి హెచ్ రామచంద్రారావు - మంత్రిగారు సమాధానంలో 1994 జూలైలో ఈ చట్టాన్ని తయారు చేశామని చెప్పారు మత్స్యకారులు చేపలుపట్టే విధానాన్ని క్రమబద్ధీకరించె చట్టం ఇది ఇది అమలులో ఉంది మరపడవల కొరకుగాని, మత్స్యకారుల మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి ఏ చర్యలు తీసుకుంటున్నారు? దీనికోసం తగాదాలను తీర్చటానికి న్యాయ నిర్ణేతలనుగాని, సిబ్బందినిగాని నియమించారా? దానికోసం కేటాయించిన సొమ్ము ఎంత?

శ్రీ చి వీరారెడ్డి - అధ్యక్షా, నియమావళి ప్రతిలో ప్రింట్ చేయబడి 19 3 97న అసెంబ్లీకి సమర్పించటమైనది అందుచేత 1 4 97 నుండి అమలు జరపబడుతుంది

## స్వల్పవ్యవధి ప్రశ్న-వాగ్రూప సమాధానం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం 4722-(యు)- సర్వశ్రీ పి నాగేశ్వరరావు, వంకా సత్యనారాయణ, పి జనార్ధన్‌రెడ్డి, జె సి దివాకర్‌రెడ్డి, ఎం కోదండరెడ్డి, జి వెంకటరెడ్డి, డి నాగేందర్ - మునిసిపలు పరిపాలనశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజెస్తారా

(అ) జూబ్లీహిల్స్‌లోని శ్రీ వెంకటేశ్వర కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీకి అనుకొని వున్న స్థలాన్ని హుడావారు హుడాహైట్స్ అనే పేరుతో వేలం వేసిన విషయం వాస్తవమేనా

(ఆ) కొంత ప్రాంతాన్ని అంటే, ప్లాటు నెం 339 ఎను అన్యాయంగా ఆక్రమించుకొని, అందులో ఒక రోడ్డును వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్న విషయం కూడా వాస్తవమేనా?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ బి సత్యనారాయణ మూర్తి) - (అ) అవునండి

(ఆ) రెవిన్యూ శాఖ హుడా వారికి అప్పగించిన ప్రాంతంలో, తగురీతిలో పంచనామా చెసిన మీదట, హుడావారు రోడ్డును వేస్తున్నారు అందుచేత, అది అన్యాయంగా ఆక్రమించుకున్నది కాదు

**Sri Vanka Satyanarayana** - Sir, the question is - whether it is a fact that area of plot No 339-A has been encroached Will the Minister give the answer Sir - I am also concerned with the Society

శ్రీ బి సత్యనారాయణమూర్తి - గౌరవ సభ్యులు ప్లాట్ నెం 339 ఆక్రమించుకున్నారని చెప్పారు అది అన్యాక్రాంతంగా ఆక్రమించుకోలేదని తమకు తెలియచేస్తున్నాను హుడావారు ఏదైతే పంచనామా చేశారో ఆ ల్యాండ్ మాత్రమే మా వద్ద ఉంది అది అన్యాక్రాంతంగా ఆక్రమించుకొన్నది కాదు

శ్రీ వంకా సత్యనారాయణ - ఆక్రమణ జరిగిన మాట వాస్తవమే అది రికార్డ్సులో చూడండి

శ్రీ బి సత్యనారాయణ మూర్తి - వెంకటేశ్వర సొసైటీకి ఏదైతె ఇచ్చారో దానిని ఆక్రమించింది లేదు రెవిన్యూ వారు మాకు పంచనామా చేసి, డిమార్క్ చేసి ఇచ్చిన ల్యాండే మా వద్ద వుంది వెంకటేశ్వర సొసైటీకి చెందిన ల్యాండ్ హుడావారి వద్ద ఇంచ్ కూడా లేదు

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ పి నాగేశ్వరరావు (ఖమ్మం) - అధ్యక్ష, గవర్నమెంటు సొసైటీకి ల్యాండ్ ఇచ్చింది సేమ్ గవర్నమెంట్ థర్డ్ పార్టీగా ఇంప్లీడ్ అయిన మాట వాస్తవమేనా? స్పెషల్ ఆఫీసర్ పరిపాలన ఉంది ఏదైనా మేనేజింగ్ కమిటీ వేయటానికి అంగీకరిస్తారా? ఇక్కడ ఎన్‌క్రోచ్‌మెంట్ జరిగింది ఒక సభ్యుడికి నష్టం జరిగిందన్న అభిప్రాయం ఉంది ఎన్‌క్రోచ్‌మెంట్ జరగలేదని వారు సమాధానం చెబుతున్నారు ఎం సి హెచ్ హుడా, ఎం ఆర్ ఓ కలసి ఎన్‌క్రోచ్‌మెంట్ సభ్యునికి ఇచ్చినటువంటి 339-ఎ, అమర్‌నాథ్‌రెడ్డి, ఆ సభ్యునికి ఇచ్చిన స్థలం నుండి ఈ రోజు పోతుందని మాకు వచ్చిన ఇనఫర్మేషన్ ఇప్పుడు కాదని అంటున్నారు మేము అడిగితె హుడా ఎం సి హెచ్ ఆ సభ్యునికి ఇచ్చినది తీసుకుని అల్‌టర్నేట్ సైట్ ఇవ్వటంకోసం ప్రయత్నం చేస్తారా?

10 30 ఉ॥ శ్రీ బి సత్యనారాయణ మూర్తి - అధ్యక్షా, గౌరవ సభ్యులు మూడు విషయాలు అడిగారు మొదటిది సొసైటీకి మేనేజింగ్ కమిటీని వేస్తారా అని అడిగారు అది మా మున్సిపల్ శాఖ పరిధి క్రిందకు రాదు సహకార శాఖ క్రిందికి వస్తుంది

రెండవది ఎం సి హెచ్ వారిని హుడా వారిని, ఎం ఆర్ ఓ ను, కో-ఆపరేటివ్ సొసైటీ వారిని తీసుకొనివెళ్లి జాయింట్ ఇన్‌స్పెక్షన్ వేయిస్తారా అన్నారు చేయడానికి మాకు అభ్యంతరం లేదు చేస్తామని చెప్పి హామీ ఇస్తున్నాను

మూడవది సభ్యుడికి ప్రత్యామ్నాయంగా వేరేచోట స్థలం ఇస్తారా అన్నారు ఆ స్థలం హుడాకు సంబంధించినదయితే మేము ఇవ్వగలము కాని ఇది సొసైటీకి సంబంధించినది ఏది ఏమయినా సభ్యుడికి వేరేచొటనయినా స్థలం ఇవ్వవలసి వుంటుంది నేను కూడా పర్సనల్‌గా ఇన్‌స్పెక్ట్ చేశాను వాస్తవంగా 337, 338 339 ప్లాట్లను ముగ్గురు సభ్యులకు ఇచ్చారు ఆ ముగ్గురు సభ్యులలో ఇద్దరు సభ్యులు మాత్రమె ఉన్నారు ఆ మూడు ప్లాట్ల స్థలం మొత్తము 40x18 ప్రకారం 59 మీటర్లు ఉన్నది ముగ్గురికిస్తే, ఇద్దరే ఆక్రమించుకున్నారు నేను ఎంక్వయిరీ చేయిస్తాను కో-ఆపరేటివ్ సొసైటి వారితో కూడా మాట్లాడి సభ్యుడికి న్యాయం చెస్తానని తమ ద్వారా హామీ ఇస్తున్నాను

శ్రీ పి నాగేశ్వరరావు - శ్రీ అమరనాథ్‌రెడ్డి గారు చనిపోయారు ఆయన భార్య ఉన్నారు వారి స్థలాన్ని వేరేవాళ్ళు ఆక్రమించుకొని ఆవిడను ఇబ్బంది పెడుతున్నారు ఒకవేళ ఎవరైనా ఆక్రమించుకుంటే వారిమీద కేసు పెట్టండి చట్టబద్ధంగా ఇవ్వబడిన దానిని డినై చెయలెం గదా కనీసం వెరే స్థలాన్నైనా చూపించవలసి వస్తుంది అందుకోసం జాయింట్ ఇన్‌స్పెక్షన్ వెస్తె సమస్య పరిష్కారమవుతుంది

శ్రీ బి సత్యనారాయణ మూర్తి - జాయింట్ ఇన్‌స్పెక్షన్ పెడతాము ఆక్రమణ విషయం మా పరిధిలోకి రాదు అది సొసైటీ పరిధిలోకి వస్తుంది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - జాయింట్ ఇన్స్‌పెక్షన్ పెట్టండి

శ్రీ జె సి దివాకర్‌రెడ్డి - అధ్యక్షా మంత్రిగారు ఏం చెబుతున్నారంటె మా స్థ-ంలొనె

రోడ్డు వేశాము వారి స్థలంలో కాదంటున్నారు ఇక్కడ చాలా స్పష్టంగా ఉంది అంతకుముందు అక్కడ రెండు చిన్న షెడ్స్ కట్టివున్నారు ఆ షెడ్స్‌కు మున్సిపాలిటీ వాళ్ల నంబర్లు కూడా ఇచ్చారు 8-2-293/82/ఎల్/339ఎ అని, అంటే అక్కడ స్థలాలున్న మాట వాస్తవం దీనిలో మేము డిస్ప్యూట్స్ కాని, ప్రిస్టేజ్ కాని చేయడం లేదు మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు సభ్యుడికి సొసైటీ వాళ్ల స్థలం ఇచ్చిన మాట వాస్తవం అయితే దీనిని ఎవరో ఆక్రమించుకున్నారని చెబుతున్నారు హుడా వాళ్ల రోడ్డు ఎక్కడైతే వేస్తున్నారో, సొసైటీ వాళ్ల సభ్యుడికి అక్కడే స్థలం చూపించారు స్థలం చూపించిన తరువాత నంబర్ కూడా ఇచ్చారు దానిని డిమాలిష్ చేసి హుడా వాళ్లు ఇవాళ రోడ్డు వేస్తున్నారు ఒకవేళ ఆ స్థలాన్ని ఎవరైనా ఆక్రమించుకుంటె దానిమీద లీగల్‌గా ప్రొసీడ్ అయి డబ్బు వసూలు చేయడమో, లేదా స్థలాన్ని తిరిగి తీసుకోండి సభ్యుడికి వెయ్యి చదరపు గజాల స్థలం ఇవ్వవలసి వుంది అక్కడ స్థలం లేకపోతే ఇంకొక స్థలం అయినా ఇవ్వవలసిన అవసరం ఉంది సొసైటీలో చాలా స్థలాలున్నాయి హుడా వారి దగ్గర కూడా ఉన్నాయి ఎక్కడయినా సరే అధికారులతో మాట్లాడి స్థలాన్ని సభ్యుడికి ఇప్పిస్తానని మంత్రిగారు చెబితే సరిపోతుంది

శ్రీ బి సత్యనారాయణ మూర్తి - అది సొసైటీ బౌండరీస్‌లో ఉంది మా పరిధికి రాదు ఏది ఏమయినా ఈ విషయం సొసైటీకి సంబంధించింది సొసైటీలో ఉన్న సభ్యులే దానిని ఆక్రమించారు కాబట్టి దానిని సొసైటీవారే పరిష్కరించాలి అయినా జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేస్తాము మూడు లేఔట్లు ఉన్నాయి ఆ నంబర్లు రెవిన్యూ డిపార్ట్‌మెంటు వారు మాకు పంచనామా చేసి ఇచ్చారు అది మా పరిధిలోకి రాకపోయినా, గౌరవ సభ్యులు చెప్పినట్లు అధికారులతో మాట్లాడి, మీటింగ్ పెట్టి న్యాయం జరిగేలా చూస్తాము దానిమీద ఒక హౌస్ కమిటీ కూడా ఉంది ఆ కమిటీ రిపోర్ట్ కూడా ఉంది ఎవరి ఇష్టానుసారం వాళ్లు ఆక్రమించుకున్నారు ఏది ఏమైనా అధికారులతో ఒక మీటింగ్ పెడతాము సభ్యులను కూడా హాజరుకమ్మనండి ఏదైనా న్యాయం చేద్దాం

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు - స్పీకర్ సర్, ఇందులో వెంకటేశ్వర కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి, జూబ్లీహిల్స్ సొసైటీ పక్కపక్కనే ఉన్నాయి హుడా హైట్స్ కోసం స్థలం తీసుకున్న మాట వాస్తవమేనా అని మొదటి ప్రశ్న, రెండవ ప్రశ్న హుడా వాళ్లు ఎంక్రోచ్‌మెంట్ చేశారా అన్నది ఎందుకంటె హుడావాళ్లు ఎంక్రోచ్ చేసిన స్థలం శ్రీ అమరనాథ్‌రెడ్డి గారిది అని అభియోగం రెవిన్యూ డిపార్ట్‌మెంటు వారి సహకారంతోనే రోడ్డును లొకేట్ చేయగలిగారు కాబట్టి ప్రత్యామ్నాయంగా వారికి వేరేచోట స్థలం ఇవ్వాలి

మొదటిదానికి సప్లిమెంటరీ సార్ హుడా హైట్స్‌కు సంబంధించి సంవత్సరం క్రితం మీరు ప్లాట్స్‌ను ఆక్షన్ చేశారు అదే దీనికి మూల సమస్య సంవత్సరం క్రితం హుడా హైట్స్ కోసం వేలం వేయగా ప్రభుత్వానికి 30, 40 కోట్ల రూపాయలు వస్తే దానిని ఫ్లైఓవర్ ప్రాజెక్ట్ కోసమని, నెక్లెస్ రోడ్డుకు పెడతామని చెప్పారు సంవత్సరం అయినా కూడా ఏ పనులూ జరగలేదు కాబట్టి ప్రభుత్వ వైఫల్యం వల్ల మిగతా దాదాపు అరవై, డెబ్బయి కోట్ల రూపాయలు వారి దగ్గరనుండి వసూలు చేసుకోలేకపోతున్నారు ఆ పనులను చేపట్టలేకపోతున్నారు ఈ డబ్బును ఎన్ టి ఆర్ ఘాట్‌కు మళ్లిస్తున్నారనే అపవాదు కూడా వచ్చింది కాని అది వాస్తవం

కాదు కాబట్టి ఈ హుడా హైట్స్ కోసం ఎంత భూమిని మీరు సేకరించారు? ఎన్ని కోట్లు వచ్చాయి? ఇంకా ఎన్ని కోట్లు రావలసి వుంది? ఎన్ని రోజులలో పూర్తి చేస్తారనే విషయాలను మంత్రిగారు చెప్పాలి

శ్రీ అమరనాథ్‌రెడ్డిగారి ప్లాట్ ఎక్కడైనా లొకేట్ చేసే నిర్ణయం కూడా తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీ సి కృష్ణయాదవ్ - అధ్యక్షా, గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రీ వెంకటేశ్వర హౌస్‌బిల్డింగ్ సొసైటీ మీద ఎంక్వయిరీ వెయించాలని అడిగాం వెంకటేశ్వర కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, జూబ్లీహిల్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీల మీద ఎంక్వయిరీ చేసి సభముందు వివరాలు పెడతామని చెప్పారు ఆ ఎంక్వయిరీ ఏమైంది, దానిని సభలో పెట్టారా?

ఈ శాసనసభలో ఉన్నటువంటి కొంతమంది సభ్యులు నిబంధనలకు నీళ్ళొదిలి తమ పేరు మీద ఒక సొసైటీలో ఒకప్లాటు, బినామీ పేర్ల మీద ఇంకొక సొసైటీలో కూడా ప్లాటు పొందడానికి చట్టం ఒప్పుకుంటుందా? ఆ విధంగా తీసుకున్నవారి మీద ఏమి చర్య తీసుకుంటారు? దీనిమీద ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను గతంలో జరిగిన ఎంక్వయిరీ రిపోర్టును కూడా ఈ శాసనసభలో పెట్టాలి ఈ రెండు కో-ఆపరేటివ్ సొసైటీలలో ఎవరెవరు సభ్యులు, బినామీ పేర్లతో ఎంతమంది ఉన్నారు అనే వివరాలన్నీ ఈ సభలో పెట్టాలి

10 40 ఉ॥ శ్రీ బి సత్యనారాయణమూర్తి - అధ్యక్షా, విద్యాసాగర్‌గారు అడిగినట్లు, 1993లో 52 ఎకరాల 3 సెంట్లను పంచనామా చేసి రెవిన్యూ వాళ్లు మాకు అప్పగించారు ఆ సొమ్ము ద్వారా 16 ఫ్లైఓవర్స్‌కు టెండర్లను పిలిచాం వర్క్ కూడా మొత్తం స్టార్ట్ అయింది

ఆ డబ్బును దేనికైనా మళ్లించారా అని అడిగారు దేనికి మళ్ళించలేదు అధ్యక్షా ఫ్లైఓవర్స్ కడుతున్నాం చాలా చోట్ల పని మొదలైంది

అలాగే కృష్ణయాదవ్‌గారు ఎంక్వయిరీ వేయాలని అన్నారు ఇది కో-ఆపరేటివ్ సొసైటీ క్రిందకు వస్తుంది ఇది మా పరిధిలో లేదు అధ్యక్షా

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు - దీనికి ఇంకా ఎన్ని కోట్లు రావాలో చెప్పలేదు సార్ ఇది కేవలం కొంత పార్ట్ అమౌంట్ మాత్రమే

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ఇంకా అమ్మలేదు కదా, అమ్మితే

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు - ఈ హైట్స్‌కు సంబంధించి మీరు డెవెలప్ చేయలేకపోవడం వల్ల ఇంకా కొన్ని కోట్లు రావాలి ఎన్ని కోట్లు రావాలి? ఎందుకు రాలేదు?

శ్రీ బి సత్యనారాయణమూర్తి - అధ్యక్షా, సుమారు 56 కోట్లు వచ్చింది ఇంకా అమ్ముతున్నాం ఇంకా 135 కోట్లు వస్తుందని అంచనా వేశాం

(అంతరాయం)

శ్రీ సి కృష్ణయాదవ్ - అధ్యక్షా, ఎంక్వయిరీ పెట్టమనండి సార్ పెట్టి రిపోర్టు తెప్పించండి సార్

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ఇది కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించిందండీ, కో-ఆపరేటివ్ మినిస్టర్‌ను అడగండి మున్సిపల్ మినిస్టర్‌గారికి సంబంధం లేదు

బి సత్యనారాయణమూర్తి - అధ్యక్షా, ఇది నా పరిధిలో లేదు కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించి సార్

(అంతరాయం)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, అమర్‌నాథ్‌రెడ్డిగారు చనిపోవడం జరిగింది వెంకటేశ్వర కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఆయన భార్య పేరుమీద ప్లాట్ వుంది అక్కడ హుడా వాళ్లు రోడ్డు వేస్తున్నారు ఆ కుటుంబానికి అన్యాయం జరుగుతోంది సార్ సంబంధిత వ్యక్తులను మీ దగ్గరకు మీటింగుకు పిలిపించండి సార్ ఆ కుటుంబానికి న్యాయం చేయండి సార్

శ్రీ బి సత్యనారాయణమూర్తి - అధ్యక్షా, హుడా, రెవిన్యూ, కో-ఆపరేటివ్ ఈ ముగ్గురిని మీటింగుకు పిలిపించండి మేము కూడా పాల్గొంటాం

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మీటింగ్ పెడతామని చెప్పారు కదా? ప్లీజ్ దయచేసి కూర్చోండి

(అంతరాయం)

## జీరో-అవర్

డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి - అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి సంబంధించింది ముఖ్యమంత్రిగారు సభలో లేరు కనీసం రెవిన్యూ మంత్రిగారైనా నోట్ చేసుకోవాలి మనం కొన్ని వందల కోట్లు లెజిస్లేచర్ మీద, ఎగ్జిక్యూటివ్ మీద ఖర్చు పెడుతున్నాం Government should be responsive to the people's wishes and also Government should be responsive to the constructive criticism of the Press ఈ ప్రభుత్వం ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా నడుచుకోవడం లేదు అలాగే బాధ్యతగల కొన్ని పత్రికలు స్కాములు గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా, వారు స్పందించటం లేదు. Commissioner, Visakhapatnam, City Police, Sri R P Meena has sought permission from the High Court to file criminal charges against Visakhapatnam Port Trust Chairman Sri Gopal Rao and District Collector Sri M G Gopal for their alleged involvement in a series of scams running into several crores of rupees సార్, మీరు దయచేసి వినాలి నేను చెబుతున్నది లెజిస్లేచర్‌కు ఎగ్జిక్యూటివ్‌కు సంబంధించింది వీళ్ళమీద మనం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం The Government is not responsive whereas the courts అడ్మినిస్ట్రేషన్ జస్టిస్ క్రింద కోర్టులకు 80 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నాం ఇంత తక్కువ ఖర్చు పెట్టినా, ఎన్నో రిట్ పిటిషన్లను సు మోటోగా టేకప్ చేసి ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా చూస్తున్నాయి ప్రభుత్వం నిదురబోతుందా అని అడుగుతున్నాను ఇందులో స్పెసిఫిక్‌గా the High Court directed the Commissioner of Police, Visakhapatnam to register a case

against the Port Trust Chairman and Collector of Visakhapatnam District for their alleged involvement in scams worth several hundreds of crores of rupees Subsequently, the Court has issued notices to the Chief Secretary of Andhra Pradesh, District Collector, Visakhapatnam, Port Trust Chairman Sri Gopal Rao and another individual Mr K Krishna Prasad who is related to the Chief Minister సార్, ఈ కె కృష్ణప్రసాద్ అనే వ్యక్తి ముఖ్యమంత్రిగారి బంధువు ఇతను వైజాగ్‌లో ఈ భూముల స్కామ్స్‌కు సంబంధించి కండ్యూట్‌గా వ్యవహరించి పోర్ట్‌ట్రస్ట్‌కు సంబంధించిన భూమి కానివ్వండి, విశాఖపట్నంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ క్రింద సరెండర్ చేసిన భూమి కానివ్వండి, ఈ భూములన్నింటికి కాంపెన్‌జెషన్ పై పెయించి, ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు నష్టం కలిగించాడని ఒక పబ్లిక్ ఇంట్రస్ట్ పిటిషన్ దాఖలైంది ప్రభుత్వం ఏలేరు స్కాములోగాని, గద్వాల స్కాములోగాని, నల్గొండ స్కాములోగాని విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ స్కాములో గాని స్పందించలేదు మేము రెవిన్యూ డిమాండ్స్‌లో కూడా రెయిజ్ చేశాం ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు అయితే కోర్టులు మాత్రం స్పందించాయి ప్రభుత్వం స్పందిస్తుందా, లేదా? లేకుంటె మనం ఖర్చు పెట్టే వందల కోట్లు వాళ్ళకు ఇస్తే హైకోర్టు అడ్మినిస్ట్రేషన్‌ను రన్ చేస్తుంది All the cases are going to High Courts for review ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నాదని అడుగుతున్నాను దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి Legislature and Executive have failed in their duties ఈ వందల కోట్లు ఎందుకు ఖర్చు పెడుతున్నాం? అడ్మినిస్ట్రేషన్‌కు 80 కోట్లు నుంచి 100 కోట్లకు 150 కోట్లకు పెంచండి కనీసం వారైనా పని చేస్తున్నారు దయచెసి సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని కొరుతున్నాను

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, గౌరవనీయులైన రవీంద్రారెడ్డిగారు ఈ ల్యాండ్ అక్విజిషన్ గురించి మెన్షన్ చేశారు ల్యాండ్ అక్విజిషన్ గురించి ఈ మధ్య కాలంలో చాలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం నేను రెవిన్యూ డిమాండ్స్‌లో కూడా సవివరంగా చెప్పాను స్పెసిఫిక్‌గా ఈ కేసు గురించి మెన్షన్ చేశారు దీనికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ తెప్పించుకొని, తప్పకుండా చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజెస్తున్నాను

శ్రీ ఎం వి చౌహాన్ - అధ్యక్షా, నేను మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించి సభ దృష్టికి తీసుకువస్తున్నాను నల్గొండ జిల్లాలో సాగర్‌కింద ఆయకట్టు 12 మండలాల్లో తప్ప మిగతా 47 మండలాలు ఆకాశం వైపు ఎదురు చూస్తున్నాయి అక్కడ మెట్ట వ్యవసాయం సాగు అవుతోంది ఈ సంవత్సరం యావత్తు రాష్ట్రంలో తుఫాను వచ్చి కొట్టుకొనిపోయినా అక్కడ ఒక్క చినుకు కూడా పడక, కుంటల్లో, చెరువుల్లో నీరులేక కరువు రక్కసిచే కబళించబడిన ఈ 47 మండలాలకు 1984లో స్వర్గీయ ఇందిరాగాంధీగారు జనగాంలో శ్రీరాంసాగర్ రెండవ దశలో

10 50 ఉ॥ వరద కాలువ తెస్తామని ఆనాడు హామీ ఇచ్చారు 1993లో పి వి నరసింహారావుగారు శంకుస్థాపన చేశారు గౌరవ ముఖ్యమంత్రిగారు 1996 మార్చి నెలలో ఈ వరద కాలువ రెండవ దశకు శంకుస్థాపన రాయి పాతారు ఇది శ్రీరాంసాగర్‌కి సంబంధించింది శ్రీరాంసాగర్‌కి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు ఎల్ ఎల్ బి సి కి 1983లో

ఎన్ టి రామారావుగారు శంకుస్థాపన చేశారు మా దేవరకొండలోనే చేశారు 1988లో అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు శంకుస్థాపన చేశారు 48 మండలాలవారి నెత్తిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఈనాడు మన ప్రభుత్వం కూడా ప్రజల నెత్తిన రాయి వేశారు తప్ప నీరు అందివ్వలేదు అందుకు ఈరోజు మా జిల్లా ప్రజలంతా 50,000 మంది విజ్ఞాపనా పత్రాన్ని ప్రభుత్వానికి అందివ్వడానికి వస్తున్నారు మా కమ్యూనిస్టు పార్టీ, సి పి ఎం బి ఎం రెడ్డిగారి పార్టీ ఇంకా మొత్తం 6 పార్టీలు ఈనాడు జండాలు పట్టుకుని హైదరాబాద్ నగరానికి వస్తూ వుంటె భువనగిరిలో వారిని రైలు ఎక్కకుండా గుంజి పారేస్తున్నారు ఇక ఎస్ ఎల్ బి సి కి 1988లో శంకుస్థాపన చెసిన రోజు నుండి ఈనాటి వరకూ రు 80 కోట్లు ఖర్చు చేయబడ్డాయి రెండువేల సంవత్సరంకి కృష్ణా మిగులు జలాలైన 27 టి ఎం సి నీరు వాడుకునె హక్కు ఉంది ఈ విధంగా 1988 నుండి రు 80 కోట్లు ఖర్చు అయితే రెండువెల సంవత్సరం తరువాత దాని మిద మన ఆంధ్రప్రదెశ్ బచావత్ ట్రిబ్యునల్ ప్రత్యేక హక్కులు కోల్పోయే ప్రమాద పరిస్థితి ఉంటె ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గుడ్డిలో మెల్ల అన్నట్లుగా, రు 100 కోట్లు కేటాయించి రు 12 కోట్లు 1995-96 బడ్జెట్‌లో ఖర్చు చెశారు 1996-97లో రు 50 కొట్లు ఇచ్చారు ఇంతవరకూ రు 12 కోట్లు ఖర్చు చెశారు మిగతా రు 38 కోట్లు ఎస్టిమేట్ సిద్ధంగా ఉన్నా ఖర్చు చెయలెదు బుట్టదాఖలు చేయడానికి చూస్తున్నారు ఈ బడ్జెట్‌లో రు 50 కొట్లు ఇచ్చారు ఈ రెండువెల సంవత్సరం నాటికి ఈ ముష్టి 50 కొట్లతొ అది పూర్తికాదు రు 500 కోట్లు కెటాయించాలి ఈనాడు 50వెల మంది వస్తున్నారు కాబట్టి మంత్రిగారు ఈ సభలో హామీ ఇవ్వాలని తెలియజేస్తున్నాను

శ్రీ ఎ గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి) - నోట్ చేసుకున్నాను మెజర్ ఇరిగెషన్ మినిస్టర్‌కి అందచేస్తాను

(అంతరాయం)

శ్రీ టి దెవెందర్‌గౌడ్ - అనెక సందర్భాల్లో ఇది చర్చకు వచ్చింది క్వశ్చన్ అవర్‌లో మొన్న మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ చాలా స్పష్టంగా ఏఏ స్కీమ్స్‌కి ఎంత డబ్బు పెట్టామనేది చెప్పారు ఇందాక చౌహాన్‌గారు మాట్లాడుతూ, తమ పార్టీ ప్రజలంతా ఆందోళనతొ వస్తున్నారని అన్నారు ఆ పిటిషన్‌ని వారి నుండి స్వీకరించి తప్పకుండా మేము చేయాల్సిన కృషి చెస్తాము ఈ ప్రభుత్వం సిన్సియర్‌గా పనిచేస్తుంది ఆ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని అనెక సందర్భాలలో చాలా స్పష్టంగా అనుకున్నాము అయినా మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికీ చెబుతాను

శ్రీమతి పి జ్యోతి (సత్తెనపల్లి) - హైదరాబాద్ నగరానికి ఆంధ్రప్రదెశ్ మహిళా సంఘం ఆంధ్రప్రదెశ్ మహిళా సమాఖ్య ఇతర అనేక ఆర్గనైజెషన్స్‌కి సంబంధించి మహిళలందరూ వేలాదిమంది నిన్నటి నుండి ఇందిరాపార్కుకు విచ్చెసారు మన రాష్ట్రంలొ మద్యపాన నిషేధం చట్టం అమలులో ఉందా అనెది తెలుసుకోవడానికి వచ్చారు ఇక్కడ 'చల్లకొచ్చి ముంత దాచినట్లు' ప్రతి రోజూ ఊగిసలాడు ప్రజలు ఆందోళన చెందుతున్నారు హౌజ్‌లొనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది ఈ ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తుందని ఏ రకమయిన మినహాయింపులు పర్మిట్లు ఇవ్వమని మంత్రిగారిద్వారా తెలుసుకోవాలని వెలాదిమంది మహిళలు వచ్చారు దీనికి సంబంధించి మంత్రిగారు స్పష్టమయిన జవాబు చెప్పాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ ఎస్ రఘురాం - గౌరవ సభ్యులు భారతిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను ఇది జీరో అవర్ సభ్యురాలు ఈ విషయాన్ని లేవనెత్తడం జరిగింది దీనిమీద వేలాదిమంది మహిళలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారని చెప్పారు

(అంతరాయం)

ఇంతకుముందు సభ్యులు దీనిమీద అనేక రకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు ప్రభుత్వం నుండి పద్దుల విషయంగా మాట్లాడినప్పుడు చెప్పారు బయట మహిళల ప్రొసెషన్ ఉంది, వారంతా ఆందోళన చెందుతున్నారని అన్నారు వారు ఎందుకు ఆందోళన చెందుతున్నారో తెలుసుకుని సమగ్రంగా పరిశీలించి తప్పకుండా ఈ ప్రభుత్వం ఆ విషయంలో చర్య తీసుకుంటుంది ఆ విషయమై ఆలోచిస్తుందని తెలియజేస్తున్నాను జీరో అవర్‌లో కాకుండా వారు ఏదయినా ఫార్మ్‌లో అడిగితే స్పష్టంగా ప్రభుత్వం జవాబు చెబుతుంది

శ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు - అధ్యక్షా, అసలు రాష్ట్రంలో మద్య నిషేధం అమలులో లేదు మద్య నిషేధం పకడ్బంధీగా అమలు జరపడానికి మరొక చట్టం తీసుకురావలసిన అవసరం వుంది ఈ సందర్భంలో మంత్రి గారు తప్పించుకునే వ్యాఖ్యలు చెస్తున్నారు అది సరయినది కాదు

(అంతరాయం)

శ్రీ కె విద్యాధరరావు - గౌరవ సభ్యులు విద్యాసాగరరావుగారికి అనుభవం వుంది జీరో అవర్‌లో సభ్యురాలు మాట్లాడారు

(అంతరాయం)

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - ఇప్పుడుండే చట్టం విఫలమయ్యింది పకడ్బంధీగా మరొక చట్టాన్ని తీసుకువచ్చేదిపోయి ప్రభుత్వం ఎత్తివేసే ప్రయత్నం చెస్తోంది దానిని కూడా సరిగ్గా చెప్పడం లేదని చెబుతున్నాము ప్రభుత్వపరంగా ఇది విఫలం అయ్యింది

11 00 A M

Sri Asaduddin Owaisi - Sir, I want to raise an important point for which an Adjournment Motion was already given and which had also been disallowed by the Hon'ble Speaker

Sir, this is with regard to an attempted rape perpetrated on a Muslim Woman, in Shankarnagar, Old Malakpet Sir, this incident had taken place yesterday in broad day-light and two anti-social elements, by names Ramesh and Srisailam were responsible for this Sir, they went on to first floor where the girl was cleaning utensils They forced her into the house and tried to rape her, as a result, she suffered lot of physical injuries A case was also booked in Chadarghat Police Station Sir, through you, I would like to request the Government that these two miscreants should be caught immediatly, because there is lot of tension prevailing in that area and people are feeling very

insecure Sir, not only this incident but also various other incidents had occured in that area but they were not of the same nature and same degree But the police have not taken severe action against all these incidents Sir, through you, I request that these two miscreants should be caught immediately, so that the prevailing uneasyness in that area may be removed and confidence may be reposed in the public of Old Malakpet area

**Sri A. Madhava Reddy :-** Sir, if you would permit, I would like to make a statement on this incident on the Floor of the House

**Mr Deputy Speaker .-** Proceed with the Statement

**Sri A. Madhava Reddy :-** Sir, on 12-3-1997 at about 12-00 noon while Smt. Rafia Begum W/o Sri Mohd Ibrahim, 18 years of age, residing in H No 16-9-199/100, Shankar Nagar, Old Malakpet, was in the ground floor washing her cloths, one Mr Ramesh and Mr Srisailam hurled stones at her Upon that she went into her portion situated in upstairs Within a shortwhile, the miscreants went into her room, where Sri Srisailam kissed her while Sri Ramesh caressed at her back She immediately raised hue and cry and on that they (miscreants) rushed away On return of her husband to the house, Smt. Rafia Begum complained to him of this incident and the attempt made to outrage her modesty The miscreants houses were located within hundred yards from the house of Smt Rafia Begum At 19-30 hrs on 12-3-97 a case was registered under Crime No 81/99, under section 354, 448 and 34 IPC, at Chadarghat Police Station, and an investigation was taken up by Inspector, Chadarghat Police Station During the Course of investigation, the inspector examined Mrs. Rafia Begum in the presence of her husband and grandmother She did not say anything about the alleged rape and she refused to go to hospital for a medical check-up Investigation disclosed that rape did not occur The accused Sri Aakella Ramesh, aged 21 years, Auto Driver and K. Srisailam, aged 25 years, Scooter Mechanic were arrested on 14-3-1997, at 3-00 AM, and they were being remanded to Judicial Custody

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - అధ్యక్షా, మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించినది తిరుపతిలో గల నెల 23వ తేదీన విజయ అనే మహిళ ప్రసవించడానికి హాస్పిటల్‌లో అడ్మిట్ అయితే, అక్కడి స్టాఫ్ నిర్లక్ష్యం వల్ల ఆమె చనిపోయింది. సహజమే చనిపోయిన ఆమెను ఆటోరిక్షాలో తీసుకుపోతుంటే రక్తసముద్రంగా ఆటో అంతా నిండిపోయింది ఆ దృశ్యాన్ని చూసిన మహిళలు ఉద్యమం ప్రారంభించారు మెటర్నిటి హాస్పిటల్ సూపరింటెండెంట్

సరోజినీదేవిని ట్రాన్స్‌ఫర్ చెయ్యాలని, బాధ్యురాలయిన డా॥రాధికను వెంటనే సస్పెండ్ చేయాలని ఉద్యమించారు లేబర్ రూమ్‌లో ఉండవలసిన జనరేటర్ అక్కడ లేకుండా డెన్సిస్ ఆడే చోట వాడుతున్నారు స్కానింగ్ పరికరాలు పని చెయ్యడం లేదు అడ్మిట్ అయిన పేషెంట్స్‌ను మందులు వారినే తెచ్చుకోమంటారు ఆ మహిళ, ఆమె బిడ్డ పోయిన దానికి, ఆ ఘాతుకానికి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఆందోళన చేస్తున్నారు రెవిన్యూ మంత్రిగారికి మనవి చేస్తున్నాను వెంటనే వివరాలు సేకరించి, బాధ్యురాలయిన రాధికను సస్పెండ్ చెయ్యాలని కోరుతున్నాను

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - సీరియస్ మేటర్ చెప్పారు దానిని మెడికల్ అండ్ హెల్త్ మంత్రిగారికి చెబుతాను రిపోర్టు తెప్పించుకుని, తగిన విధంగా యాక్ట్ చెయ్యడం జరుగుతుంది

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) - అధ్యక్షా, సెకండరీ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి సంబంధించినది మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ గురించి ఈ సభలో వాగ్దానం చేశారు డైరెక్టర్, కమిషనర్ డి ఇ వో కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు 15 10 1996న ఇచ్చారు Sir, the instructions were given with regard to providing accommodation and staff Deputy Educational Officer, incharge of Minority Educational Institutions Sir, the G O says that the incharge Educational Officer for Minority Educational Institutions would be provided with his staff and accommodation Secondly Sir, since he is only Incharge Deputy Educational Officer, he should have his office in District Educational Officer's Office and be provided with Ministerial as well as Class-IV employees from the existing staff of DEO's Office He should be given necessary co-operation from the DEO All the above aspects are necessary, so that the Incharge Deputy DEO may look into the problems and difficulties of Minority Educational Institutions దాని మీద డి ఇ ఓ ఇప్పటి వరకు ఏమీ చెయ్యలేదు స్టాఫ్ లేదు, సీట్స్ లేవు అంటారు డి ఇ ఓ. హైదరాబాద్ డేరింగ్‌గా కమిషనర్ ఆర్డర్స్‌ను అయిదు నెలలు అవుతున్నా ఇంప్లిమెంట్ చెయ్యడం లేదు ఉర్దూ మీడియం స్టూడెంట్స్ సఫర్ అవుతున్నారు ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారు వెంటనే, ఈరోజే, ఇప్పుడే వాగ్దానం చేసి, ఆ లెటర్‌ని ఇంప్లిమెంట్ చేయించాలని కోరుతున్నాను

(లెటర్ కాపీని గౌ॥ ఉప సభాపతికి పంపడం జరిగింది)

శ్రీ కె ఇ ప్రభాకర్ - ఆ వివరాలు నాకు ఇస్తే, మూడు రోజుల లోపల చర్య తీసుకుంటాను

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - 15 10 96న లెటర్ ఇచ్చారు. ఇంతవరకూ కాలేదు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మూడు రోజులలో చేస్తామన్నారు.

**Sri Basheeruddin Babukhan** - Sir, the Minister had also assured that the things will be set-right within three days Sir, I am also aware of the orders issued by the Government in the Minorities Welfare Department for

creation of a Post of Deputy DEO, specially to look after Minority Welfare Educational Institutions, in the twin cities The post has been crea-ted *and the office of the DEO has to provide the necessary staff Anyhow the Minister had agreed on the same

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి మైక్ ఇవ్వండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - అవసరం లేదు మూడు రోజులలో చేస్తామన్నారు

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - ధన్యవాదాలు చెబుతాను మైక్ ఇవ్వండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - మూడు రోజులలో చేస్తామన్నారు కూర్చోండి

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - నో సర్ ఇది పద్ధతి కాదు మైక్ ఇవ్వండి

శ్రీ కె ఇ ప్రభాకర్ - మూడు రోజులలో చేస్తామని చెప్పడం జరిగింది

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - మంత్రిగారికి మీ ద్వారా ధన్యవాదాలు మంత్రులందరూ కలిసి చెబుతున్నారు 15 10 96 ఇచ్చినది ఇంత వరకూ ఎందుకు కాలేదు? సంబంధితుల మీద ఏం చర్య తీసుకుంటారు? డి ఇ ఓ మీద చర్య తీసుకుంటారా? చెప్పండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మూడు రోజులలోగా చేస్తామన్నారు కదా? కూర్చోండి

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - మూడు రోజులలో చేస్తారు సరే ఇప్పటివరకూ ఎందుకు కాలేదు చెప్పమనండి ఆ డి ఇ ఓ మీద చర్య తీసుకుంటారా?

శ్రీ కె ఇ ప్రభాకర్ - డి ఇ ఓ ని పిలుస్తాము గౌరవ సభ్యులు వస్తే ప్రాబ్లమ్ సాల్వ్ చేస్తాము

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి (పాతపట్నం) - అధ్యక్షా, ప్రజా సమస్యల పరిష్కారంకోసం ప్రజా ప్రతినిధులుగా శాసనసభ్యులను ప్రజలుగెలిపించుకోవడం జరుగుతుంది నియోజకవర్గాల అభివృద్ధికోసం గత 4, 5 సంవత్సరాలుగా శాసనసభ్యులకు రు 50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది ఈ సంవత్సరం ఇంతవరకు శాసనసభ్యులకు నిధుల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఏమాత్రం చొరవ చూపించలేకపోతోంది బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నట్లుగా కూడా ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు? ఈనాడు శాసనసభ్యులు తమ నియోజకవర్గాలకు వెడితే, వేసవికాలంలో నీటి సమస్య ఎక్కువగా వున్నందున శాసనసభ్యులను నిందించే ప్రమాదం వుంది అందువల్ల నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంకోసం, నీటి సమస్య పరిష్కారంకోసం, శాసనసభ్యులకు ప్రభుత్వం ఫండ్స్ ఎలాట్ చేయడం న్యాయం ఈ సంవత్సరం శాసనసభ్యులకు నిధులు కేటాయించే విషయంలో ప్రభుత్వం నుండి స్పష్టమైన వైఖరి లేదు బడ్జెట్‌ను బట్టి చూస్తే ఈ సంవత్సరం ఒక్క రూపాయి కూడా ఇచ్చే పరిస్థితి కనబడడం లేదు ప్రభుత్వం స్పష్టమైన హామీని ఇచ్చి, దాన్ని అమలు చేస్తే, శాసనసభ్యులు తమతమ నియోజకవర్గాలకు వెళ్లి ప్రజలకు సమాధానం చెప్పడానికి అవకాశం వుంటుంది

శ్రీ టి దేవేందర్‌గౌడ్ - అధ్యక్షా, ఈ సమస్య ప్రభుత్వ పరిశీలనలో వుంది ప్రభుత్వానికి

తెలుసు శాసనసభ్యులందరూ తమ పరిస్థితులను గురించి చెప్పారు ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన వుంది తగు విధంగా అప్రాప్రియేట్ టైమ్‌లో చెస్తాము

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి - వేసవికాలం ముగిసె లోపల ఇస్తారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - జీరో అవర్‌లో రిప్లయ్ రాదు

శ్రీ జి శ్యామసుందర శివాజీ (సోంపేట) - అధ్యక్షా, నెను రెయిజ్ వెయబోయే సమస్య శాసనసభ్యుల హక్కులకు సంబంధించింది తమరిని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా ముందుగా విజ్ఞప్తి చేస్తున్నాను శ్రీకాకుళం, విజయనగరం విశాఖపట్టణం జిల్లాల శాసనసభ్యులు హైదరాబాద్‌కు రావాలంటే గోదావరి ఎక్స్‌ప్రెస్ కన్వీనియెంట్‌గా వుంటుంది విశాఖపట్నం రైల్వే స్టేషన్ సౌత్ ఈసన్ రైల్వేస్ కంట్రోల్‌లో వుంది అక్కడి అధికారులంతా కలకత్తాకు సంబంధించిన వారె వుంటారు బెర్త్ రిజర్వేషన్స్ విషయంలో సమస్యలు వస్తూ వున్నందున మేమంతా ఫిర్యాదు చేస్తే ప్రోటోకాల్ పాటించినట్లయితే ఎం ఎల్ ఏ లకు బెర్త్ రాదు అని స్టేట్‌మెంట్ ఇవ్వారు ఇది మా హక్కులకు భంగకరం సౌత్ సెంట్రల్ ఆధీనంలో వున్న హైదరాబాద్ రైల్వే స్టేషనులో ప్రోటోకాల్ పాటిస్తూ మా ప్రయాణాలకు సంబంధించి బెర్త్‌లు రిజర్వ్ చెస్తున్నారు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఎం ఎల్ ఏ లము ఇప్పుడు హైదరాబాద్ రావాలన్నా సమస్యలను ఎదుర్కొంటున్నాము ప్రతిసారీ రైల్వే అధికారులతో తగాదా పడవలసి వస్తోంది శాసనసభ్యులకు స్థానం లెదని అధికారులు స్టేట్‌మెంట్ ఇచ్చారు అది ఎంతవరకు వాస్తవమో తెలుసుకొని మా హక్కులను పరిరక్షించవలసిందిగా కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మేము గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు రికమెండ్ చేస్తాము గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్షన్ తీసుకుంటుంది

శ్రీ జి శ్యామసుందర్ శివాజీ - అధ్యక్షా, ఇది శాసనసభ్యులందరికి సంబంధించింది దయచేసి తమరు స్పందించాలి ఈ విషయంలో ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ డి వాసుదేవరావు (రామాయంపేట) - అధ్యక్షా, తిరుమల తిరుపతి మహిళా విశ్వవిద్యాలయంలో ఉత్తమ అధ్యాపకుల ఎంపికలో నిబంధనలకు వ్యతిరెకంగా అధికారులు ఎంపిక చేసి జాబితాను ప్రభుత్వానికి పంపడం జరిగింది ఆ జాబితాలో అర్హతగల వారి పేర్లకంటే అర్హతలేని వారి పేర్లు ఎక్కువగా వున్నాయి ఈ విషయంలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను

శ్రీ జి ఎం సి బాలయోగి - అధ్యక్షా, గౌరవ సభ్యులు సమాచారం ఇస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటాను

శ్రీ వై కృష్ణారెడ్డి (కల్వకుర్తి) - అధ్యక్షా, నేను లేవనెత్తబోయె సమస్య విషయంలో ప్రభుత్వం ఉదార హృదయంతో వెంటనే స్పందించి బాధితులైన కానిస్టేబుల్స్‌ను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎ పి ఎస్ పి 9వ బెటాలియన్‌కు చెందిన 8 మంది కానిస్టేబుల్స్ వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలంలోని ఊరుకొండ దగ్గర 29 11 94 ఉదయం 6 గంటల 40 నిముషాలకు నక్సలైట్లు పెల్చిన మందుపాతర దుర్ఘటనలో

చనిపోవడం జరిగింది వనిపోయిన వారిలో 8 మంది కానిస్టేబుల్స్ కాకుండా లారీ ఓనర్, లారీ డ్రైవర్ కూడా వున్నారు 12 మంది కానిస్టేబుల్స్ తీవ్రంగా గాయపడగా వారిని మిలటరీ హెలికాప్టర్‌లో వరంగల్‌లోని ఎం జి ఎం హాస్పిటల్‌కు తీసుకువెళ్ళి, ఆ తరువాత హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్చడం జరిగింది కాళ్ళు చేతులు విరిగి పక్కటెముకలు విరిగి, తీవ్రంగా గాయపడిన వారికి పోలీసుల సంక్షేమ నిధి నుండి తప్ప ప్రభుత్వం నుండి ఏరకమైన సహాయం అందలేదు వారి కుటుంబ సభ్యులు సంబంధిత అధికారులతో చికిత్సా కాలాన్ని లీవ్‌గా పరిగణించాలని, చికిత్సకు అయిన ఖర్చును ఇవ్వాలని కోరడం జరిగింది రెండు నెలల నుండి 6 నెలల కాలం వరకు కొందరు నిమ్స్‌లో చికిత్స పొందారు ఆ కాలానికి ఇవ్వవలసిన జీతాలు ఇంకా ఇవ్వలేదు వెంటనే జీతాలు ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఇతర రాష్ట్రాలలో ఇచ్చే మాదిరిగా ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఇంతవరకు, రెండు సంవత్సరాలు గడిచినా

11 20 ఉ॥ సహాయం అందలేదు గౌరవ హోంశాఖ మంత్రిగారికి కూడా తెలియజేశాము కానిస్టేబుల్స్ తరపున ఒక విజ్ఞాపన పత్రాన్ని కూడా వారికి సమర్పించడం జరిగింది సంబంధిత అధికారులకు, ప్రిన్సిపల్ సెక్రటరీ, హోంకి నాలుగు పర్యాయాలు లేఖ వ్రాసి సహాయం అందించవలసిందిగా కోరాను అయినా ఈనాటివరకు ప్రభుత్వం సహాయం అందలేదు అనేక సందర్భాలలో వారికి సంబంధించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నారు తమ ద్వారా హోంశాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులైన పన్నెండు మంది కానిస్టేబుల్స్‌కు ప్రత్యేక సెలవు ప్రకటించాలని, చికిత్స కాలంలో ఇవ్వవలసిన జీతాలు ఇవ్వాలని, చికిత్సకు అయిన డబ్బు ఇవ్వాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ ఎ మాధవరెడ్డి - అధ్యక్షా, కిష్టారెడ్డిగారు ఈ విషయాన్ని గతంలో నా దృష్టికి తెచ్చారు ఆ సంఘటనలో చనిపోయిన వారికి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందిన వారికి 'శాలరీస్ ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విషయంలో', ప్రభుత్వపరంగా ఇవ్వలేదని చెప్పారు శాలరీస్, ఇతర విషయాల్లో ప్రభుత్వపరంగా ఆదేశాలు వెంటనే ఇస్తాము తప్పకుండా న్యాయం చేయడం జరుగుతుంది

శ్రీ పై కిష్టారెడ్డి - ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచిపోయింది త్వరగా ఇచ్చే ప్రయత్నం చేయవలసిందిగా తమ ద్వారా హోంశాఖ మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ ఎ మాధవరెడ్డి - గౌరవ సభ్యులు ఒక వారం క్రితం నా దృష్టికి తెచ్చారు తప్పకుండా చర్యలు తీసుకుంటాను

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - అధ్యక్షా, స్పెషల్ మెన్షన్‌కు అనుమతించండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ప్లీజ్, కూర్చోండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ కొరకు మాకు కూడా పర్మిషన్ ఇచ్చారు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - పిటిషన్స్ అయిపోనీయండి ప్రొసీజర్ ఫాలో కండి దయచేసి కూర్చోండి

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ తరువాత పిటిషన్స్ తీసుకోండి

## అర్జీల సమర్పణ

శ్రీ కె లక్ష్మీనారాయణ - అధ్యక్షా ఇది హోంమినిస్టర్ గారికి సంబంధించి ఖమ్మం పట్టణంలో, రైతులు ప్రత్తికి, మిర్చికి, పొగాకుకు గిట్టుబాటు ధర రావడంలేదని రాస్తారోకో చేస్తూ వుండగా, వారిని అరెస్టు చేసి హైదరాబాద్‌లో వున్న ముషీరాబాద్ జైలులో వుంచడం జరిగింది తెలంగాణా పోరాట యోధుడు గర్దం వెంకటరామయ్యను కూడా జైలులో పెట్టినట్లుగా పిటిషన్‌లో పేర్కొన్నారు స్త్రీలను, పిల్లలను కూడా కలిపి, మొత్తం 160 మందిని ముషీరాబాద్ జైలులో వుంచినట్లుగా పేర్కొన్నారు ఈ విషయంలో హోంమినిస్టర్‌గారు వెంటనే రియాక్ట్ అయి, తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను పంటలకు గిట్టుబాటు ధరలు రావడంలేదని రాస్తారోకో చేస్తున్నవారిని తీసుకువచ్చి జైలులో వుంచి కేసులు పెట్టడం జరిగింది ప్రభుత్వం పునరాలోచన చేసి వీరిపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేయాలని కోరుతూ, మీ ద్వారా హోంమంత్రి గారికి పిటిషన్ పంపుతున్నాను

(పిటిషన్‌ను మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌కు పంపడం జరిగింది)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు - అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణగారు పిటిషన్ ద్వారా రెయిజ్ చేశారు ఇందాకే నేను అడిగాను రెండు నిముషాలు టైమ్ కావాలి 10వ తేదీనాడు ప్రత్తి, మిర్చి రైతులు ధర్నా చేసి రాస్తారోకో చేశారు న్యూడెమోక్రసీ వారి నాయకత్వంలో ధర్నా జరిగింది అక్కడ లాఠీఛార్జ్ జరిగింది పోలీసుల మీద రాళ్లు వేసినట్లుగా ఆరోపణలు వున్నాయి అవసరమైతే ఎంక్వయిరీ చేస్తే మాకు అభ్యంతరం లేదు హోంమినిస్టర్ గారితో ఎంక్వయిరీ చేయించవలసిందిగా కోరాను వారి మీద సెక్షన్ 307, సెక్షన్ 167 క్రింద కేసులు పెట్టారు

I do not understand as to how you will prove it అంతే కాకుండా 24 మంది గిరిజన మహిళలను కేసులలు బుక్ చేశారు తమకు గిట్టుబాటు ధరలు వస్తాయనే ఆశతో అమాయికులైన ఆడవారు కూడా వస్తారు గొడవలు జరిగినప్పుడు ఆడవారు పరుగెత్తలేక మిగిలిపోతారు అటువంటి వారిని పట్టుకొని కేసులు పెట్టి ముషీరాబాద్ జైలుకు పంపారు వరంగల్‌లో సెంట్రల్‌జైలు వుంది అక్కడకు పంపవచ్చు, లేదా బెయిలు ఇవ్వవచ్చు ఆ తరువాత నిన్న బంద్ జరిగింది కొట్ల మీద పడి విపరీతంగా కొట్టారు లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేసి, వయోలెన్స్ క్రియేట్ చేసేవారు ఎవరైనా సరే నిర్దాక్షిణ్యంగా వారిపట్ల వ్యవహరించవలసిందే యట్‌ది సేమ్ టైమ్ అనవసరంగా ఆడవారిని, పిల్లలను కేసులలో పెట్టడం, ముషీరాబాద్ సెంట్రల్ జైలుకు ముసలివారిని, ఆడవారిని, పిల్లలను తెచ్చిపెట్టడం, బంద్ తరువాత ఆఫ్టర్ ఎఫెక్ట్‌గా షాప్స్ మీద పడి ధ్వంసం చేయడం ఏమీ బాగాలేదు అది నా కాన్స్టిట్యుయెన్సీ హెడ్ క్వార్టర్స్ మేమంతా వున్నాము ఎంక్వయిరీ చేసి, నిజంగా వయోలెట్ చేసిన వారిని కేసులలో పెట్టండి ఆడవారిని, వయోలేషన్‌తో సంబంధించి వారిని కేసులలో పెట్టడం, 307, సెక్షన్ క్రింద కేసులు పెట్టడం అన్యాయం హోంశాఖా మంత్రిగారు రియాక్ట్ కావాలని కోరుతున్నాను

శ్రీ బి వెంకటేశ్వరరావు - అధ్యక్షా నేను ఖమ్మం జిల్లా వాడినే నాకు కూడా రెండు నిముషాలు టైమ్ ఇవ్వండి నేను అందరికంటె తక్కువగా మాట్లాడే వాడిని గౌరవ సభ్యులు నాగేశ్వరరావుగారు, కన్నా లక్ష్మీనారాయణగారు చెప్పారు నేను మనవి చేసేది ఏమంటే బాగా గొడవలు రేపెవారు ఇద్దరో ముగ్గురో, నలుగురో వుంటారు 167 మందిని అరెస్టు చేయడం అన్యాయం గద్దం వెంకట్రామయ్యగారు 75 సంవత్సరాల వృద్ధుడు ఆయనకు విపరీతంగా దెబ్బలు తగిలి ప్రమాదస్థితిలో వున్నట్లుగా అన్నారు ఆడవారిని కూడా వదిలిపెట్టలెదు రెండువైపులా విచారించాలి హోంమినిస్టర్‌గారిని స్పందించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను

శ్రీ కె సుబ్బరాజు - అధ్యక్షా ఇది ఎ పి స్కూటర్స్ కార్మికులు పెట్టుకున్న పిటిషన్ అధ్యక్షా

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం కోదండరెడ్డి - అధ్యక్షా, ఫ్రీడం ఫైటర్స్‌ను కూడా అరెస్టు చేశారు

శ్రీ ఎ మాధవరెడ్డి - అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మంలో 10వ తేదిన రాస్తారోకో జరిగిందని పోలీసుల మీద వారు దాడి చేయడం, పోలీసులు లాఠీఛార్జ్ చేయడం జరిగిందని చెప్పారు అదేరోజు రాత్రి పదకొండున్నర గంటలకు నేను ఎస్ పి తో మాట్లాడాను

11 30 ఉ॥ ఏది ఏమైనప్పటికి ఈ విషయంలో కొంతమంది అమాయకుల మీద కేసులు పెట్టారంటున్నారు కాబట్టి మరొకసారి రీ ఎంక్వయిరీ చేయిస్తాను అయితె కొన్ని రాజకీయ పార్టీలు కొంతమంది నాయకులు రైతుల ఆందోళనను అడ్డం పెట్టుకొని సొమ్ము చేసుకోవాలనుకొంటున్నారు రైతుల్ని రెచ్చగొట్టించి పోలీసులను కొట్టడం, బస్సులను కొట్టడం చేయడం వల్ల అనుకోకుండా ఒక్కొక్కసారి అమాయకుల మీద కేసులు పెట్టే పరిస్థితి వస్తున్నది అమాయకులు బలైపోతున్నారు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని అడగడం, ప్రభుత్వం నుండి సాధించడంకోసం ఏమైనా ధర్నాలు రాస్తారోకోలు చేసుకొంటే చేసుకోవచ్చు కాని, చట్టాన్ని మాత్రం చేతుల్లోకి తీసుకోవడం మంచిదికాదు దానివల్ల రైతులు, ప్రజలె నష్టపోతున్నారు ఈ కేసు విషయంలో రీ-ఎంక్వయిరీ తప్పకుండా జరిపించి, చర్య తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చెస్తున్నాను

శ్రీ పి నాగేశ్వరరావు - సార్, నిన్న మళ్లీ అరెస్టు చేశారండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ఇప్పుడు పిటిషన్స్ సుబ్బరాజుగారు

శ్రీ ఎం కోదండరెడ్డి - సార్ ఫ్రీడమ్ ఫైటర్స్ అని కూడా చూడకుండా అరెస్టు చేశారు

శ్రీ ఎ మాధవరెడ్డి - కోదండరెడ్డిగారూ మీరు ఎందుకు మాట్లాడుతున్నారు కేవలం రాజకీయ లబ్ధికోసం చెస్తున్నారు అని చెప్పాను అది మంచి పద్ధతి కాదు అని చెప్పాను ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులను, పోలీసు వాళ్ళను కొడితె బాగుండదని చెపుతున్నాను ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడానికి ప్రయత్నం చేయాలి కాంగ్రెస్ పార్టీ గురించి నెను చెప్పడం లేదు ఏ రాజకియ పార్టీ అయినా బాగుండదు రీ-ఎంక్వయిరీ చేయిస్తాను న్యాయం జరిపిస్తాను

శ్రీ పి జనార్దన్‌రెడ్డి - లేడీస్‌ను అరెస్టు చేయడం జరిగింది ఫ్రీడమ్ ఫైటర్స్‌ను అరెస్టు చేయడం జరిగింది

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి - స్పీకర్ సార్ ఒక నిముషం పర్మిషన్ ఇవ్వండి అక్రమంగా అరెస్టు చేసి, జైళ్ళను నింపుతున్నారు

శ్రీ పి జనార్దన్‌రెడ్డి - మీరు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోండి

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి - స్పీకర్ సార్ నాకు అవకాశం ఇవ్వండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - హోం మినిస్టర్‌గారు చెప్పారండి

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి - ఏమి చెప్పారు సార్? ప్లీజ్ నాకు అవకాశం ఇవ్వండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - లేదండి కూర్చోండి

శ్రీ కా సుబ్బరాజు - అధ్యక్షా, మెదక్ జిల్లాలోని ఎ పి స్కూటర్స్ కార్మికులను 38 నెలల నుండి జీతాల్లేక రోడ్డు మీద పడ్డారు వారిని ఇతర పరిశ్రమల్లో అబ్జార్బ్ చేయడం గాని లేదా వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ క్రింద కాని రిటైర్ చేయించి, డబ్బులు ఇవ్వడం గాని చేయాలని వారు కోరుతున్నారు కార్మికుల కుటుంబాలను కాపాడటానికి చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తూ, వారు ఇచ్చిన పిటిషన్‌ను తమరికి పంపుతున్నాను

(పిటిషన్ సమర్పించబడింది)

శ్రీ ఎన్ నర్సింహారెడ్డి - అధ్యక్షా 1996-97 విద్యా సంవత్సరానికిగాను రాష్ట్రవ్యాప్తంగా 'లాసెట్' ఎగ్జామ్ నిర్వహించబడింది అయితే మొదటి దశ అడ్మిషన్స్ పూర్తయిన తరువాత హైకోర్టు యొక్క మధ్యంతర ఉత్తర్వుల వల్ల ఆ అడ్మిషన్లు నిలిపివేశారు దానివల్ల ఈ రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు లా కాలేజీల యజమాన్యాలు, విద్యార్థులు చాలా ఆందోళనగా వున్నారు ప్రభుత్వం జోక్యం చేసుకొని, హైకోర్టు ఉత్తర్వులను ఉపసంహరింపచేసేందుకు చర్యలు తీసుకొని, విద్యార్థులకు చదువుకొనేందుకు అవకాశం కల్పించాలని మి ద్వారా పిటిషన్‌ను పిటీషన్ కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాను

(పిటిషన్ సమర్పించబడింది)

శ్రీ ఎ జె వి బుచ్చి మహేశ్వరరావు (అల్లవరం) - అధ్యక్షా, ఇది 1994లో క్వాలిఫైడ్ అయిన తెలుగు పండిట్స్ పంపించుకున్న రిప్రజెంటేషన్ తూర్పు గోదావరి జిల్లాలో 100 మంది తెలుగు పండిట్ పోస్టులకు క్వాలిఫై అయి ఉన్నారు అయితే ఇంతవరకు వారికి ఉద్యోగావకాశాలు దొరకలేదు రేపు జరగబోయే పరీక్షల్లో, ఇంటర్వ్యూల్లో ఈ 100 మందికి అవకాశం కల్పించాలని ఒక విజ్ఞాపన పత్రం ప్రభుత్వానికి తమరి ద్వారా పంపుకొంటున్నారు

(పిటిషన్ సమర్పించబడింది)

శ్రీ జి బుచ్చయ్య చౌదరి - అధ్యక్షా, రాష్ట్రంలోని కిరోసిన్ వినియోగదారుల సమస్యను తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను ఎవరయితే ఉద్యోగాలు లేక స్వయం

ఉపాధి క్రింద తోపుడు బండ్లు మీద బజ్జీలు వగైరా తినుబండారాలు అమ్ముకొని జీవిస్తున్నారో వారు నెలకు 20 నుండి 50 లీటర్ల కిరోసిన్‌ను ఇప్పటివరకు తీసుకొంటూ ఉండెవారు అయితే ఆ కోటాను ప్రభుత్వం రద్దు చేసింది రద్దు చేయమని కలెక్టరుకు, జాయింట్ కలెక్టరుకు ఆదేశాలిచ్చారు ఈనెల నుండి వారికి కిరోసిన్ సప్లయ్ చేయడం లేదు దానివల్ల వాళ్లు బ్లాక్ మార్కెట్‌లో లీటర్ 15 రూ ల వరకు పెట్టుకొని కిరోసిన్ కొనే పరిస్థితి వచ్చింది బ్లాక్‌లో కిరోసిన్ అమ్మే హాకర్స్ మీద మీరు చర్య తీసుకోండి కానీ ఈ విధంగా చిన్న, చిన్న షాపులు అమ్ముకొని, జీవించెవారికి అన్యాయం చేయవద్దు దయచేసి వారి కోటాను పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ పిటిషన్ తమరికి పంపుతున్నాను

(పిటిషన్ సమర్పించబడింది)

**Sri K R Suresh Reddy** - Speaker Sir, this is a petition being given by the Andhra Pradesh Union of Working Journalists and Nizamabad Press Club వారు అనేక ప్రయత్నాలు చేసిన తరువాత, వారు తమ తోటి విలేకరిని రక్షించుకొనే ప్రయత్నం విఫలం అయిన తరువాత ఎంతో బాధతో, ఆవేదనతో ఈ పిటిషన్ పంపిస్తున్నారు ఉర్దూ న్యూస్ ఏజెన్సీ అయిన సెంట్రల్ న్యూస్ ఆఫ్ ఇండియా విలేకరి అయిన అహ్మద్ అలీఖాన్ మీద అనేకసార్లు హత్యా ప్రయత్నం చేయబడింది అందుకు పోలీసు ప్రొటెక్షన్ కావాలని కోరుతున్నారు ఈయనని హత్య చేయాలని ఎవరయితే ప్రయత్నం చేస్తున్నారో వారికి రాజకీయ నాయకులతో సంబంధం వుంది కేసు కూడా బుక్ కాని పరిస్థితి వుంది కాబట్టి వారిని అరెస్టు చేసి కేసు పెట్టాలని కోరుతున్నారు It is an attack on the journalist They have exhausted all the avenues in the district and that is why they are giving a petition to you, sir I request the Government to treat this as a serious issue

(పిటిషన్ సమర్పించబడింది)

**శ్రీమతి పి భారతి** - స్పీకర్ సార్, ఈ పిటిషన్ చాలా ప్రాముఖ్యత కలిగినది మా సత్తెనపల్లి నియోజకవర్గంలోని దోకీపర్రు విలేజ్‌కు సంబంధించి ఆ గ్రామం పక్కన తోళ్ళను పరిశుభ్రం చేసే ఒక పరిశ్రమ ఏర్పాటు చేశారు ఆ పరిశ్రమ నుండి వచ్చే దుర్గంధాన్ని భరించలేక చుట్టుపక్క గ్రామాలవాళ్లు గ్రామాల్ని వదిలి వెళ్లిపోయే పరిస్థితి వస్తున్నది రెండవది, అక్కడి నుండి వేస్ట్ వాటర్ కలుషితమై బయటకురావడం వల్ల రహదారులు కూడా చాలా కలుషితంగా తయారవుతున్నాయి ఇక్కడే కోళ్ల ఆగ్రో కెమికల్స్ ఫ్యాక్టరీలు కూడా వున్నాయి ఆ పరిశ్రమల నుండి బయటకు వదులుతున్న నీటిని పశువులు త్రాగడంవల్ల చనిపోతున్నాయి. అదేవిధంగా అక్కడ అట్టల ఫ్యాక్టరీ వుంది అందులో నుండి కూడా కలుషిత నీరు రక్షిత మంచినీటి క్రింద ఉపయోగించుకొనే సాగర్ కాలువల్లోకి వదలడం వల్ల పొలాల్లోకి చేరుతున్న నీరు పొలాల్ని దెబ్బతీయడమే కాకుండా, ఆ నీటిని త్రాగుతున్న ప్రజలు, రైతులు అనారోగ్యానికి గురవుతున్నారు కాబట్టి వీటిపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ పిటిషన్ పంపిస్తున్నాను

(పిటిషన్ సమర్పించబడింది)

**శ్రీ జి వీరశివారెడ్డి** - అధ్యక్షా, కడప జిల్లా ఎనికిమర్రు మండలం, కొత్తూరు ఎస్ ఐ ఒక కేసు విషయమై భాస్కరరెడ్డి అనే అతని ఇంటికి వెళ్లితే, అతను చిక్కలేదని, ఇంజనీరింగ్

చదువుతున్న అతని కొడుకు మీద అనవసరంగా కేసు పెట్టారు కాబట్టి ఈ విషయమై హోమ్ మినిస్టర్‌గారు స్పందించి, విచారణ జరిపించి, ఆ విద్యార్థిని కేసు నుండి బయటకు తీయవలసిందిగా కోరుతూ, ఈ పిటిషన్ తమరికి పంపిస్తున్నారు

(పిటిషన్ సమర్పించబడింది)

**Mr Deputy Speaker** - Now I will take up matter under rule 304, i e , regarding "illegal sale of land by Vidya Vikasa Samithi at Tandur, Ranga Reddy district

## సభా కార్యక్రమం

### మెదక్ జిల్లాలో రైతు ఆత్మహత్యపై వివరణ గూర్చి

11 40 ఉ॥ శ్రీ పి జనార్దన్‌రెడ్డి - స్పెషల్ మెన్షన్ సార్

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మీకు స్పెషల్ మెన్షన్ ఇస్తానని ఎవరు చెప్పారండీ?

శ్రీ పి జనార్దన్‌రెడ్డి - స్పీకర్ సార్

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - రెవిన్యూ మినిస్టరు గారూ, 304 రెండవది తీసుకుందాం శుక్రవారం కాబట్టి మసీదుకు పోతామంటున్నారు వారు రెండవ 304 తీసుకుందాం

శ్రీ పి జనార్దన్‌రెడ్డి - స్పెషల్ మెన్షన్ సార్ మెదక్ జిల్లాలో దేవునికూచిపల్లి గ్రామంలో కుర్మ దుర్గయ్య ఆత్మహత్య చేసుకున్నాడు బుధవారంరాత్రి ఆత్మహత్య చెసుకున్నాడు 3 ఎకరాలలో వేరుశనగ పంటకోసం వేరుశనగ విత్తనాలు వేసుకున్నాడు దీనికొరకు మోటారు పంపుసెట్టు కొనడం జరిగింది బోర్‌వెల్ వేయడం జరిగింది దానికి కావలసిన నీరు కూడా వుంది అతను తన వద్ద వున్న బంగారం, వెండి అమ్మి పొలాన్ని రక్షించుకునే ఉద్దెశంతొ సబ్‌మెర్సిబుల్ పంపుసెట్టును తెచ్చిపెట్టుకున్నాడు ముఖ్యమంత్రిగారు 2 సార్లు మెదక్ వెళ్లినప్పుడు 9 గంటలు కరెంటు ఇస్తామని చెప్పారు భూమిని సాగు చేసుకుంటె పంట చెతికి వస్తుందని అనుకుంటే 9 గంటలు కరెంటు రాకుండా, లోవోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయి ముఖ్యమంత్రిగారి కాళ్ళమీద పడి వేడుకున్నారు కాళ్లు మొక్కతా కరెంటు ఇవ్వండి, పంటలు ఎండిపోతున్నాయి కరెంటు సక్రమంగా సరఫరా చేయమని మీద్వారా మనవి చెసేది, 10 గంటల వరకూ నిన్న ఈ సమస్య మీద డిస్కషన్ అయింది గౌరవ సభ్యులందరూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు కాని ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారిచ్చిన సమాధానం ఇక్కడున్న శాసనసభ్యులకు గాని, బయటి ప్రజలకు గాని తృప్తికరంగా లెదు చెతికి వచ్చిన పంటలు ఈరోజు పూర్తిగా ఎండిపోయి రైతులు బాధలకు గురవుతున్నారు రైతులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురవుతున్నారు ఈ ఆత్మహత్యల గురించి సురెష్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తే, ఇది వేరే విషయంలొ జరిగిందన్నారు అనఫిషియల్ రిపొర్టు

మాకు వచ్చింది, కాని ఇంటలిజెన్సు డిపార్టుమెంటు, పోలీసు డిపార్టుమెంటు వుండగా ముఖ్యమంత్రి గారు సరైన జవాబు ఇవ్వలేదంటే విచిత్రంగా వుంది రైతు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది 9 గంటల కరెంటు ఇస్తామని చెప్పారు లోవోల్టేజీ వల్ల 9 గంటలకు ఇవ్వలేదు 5 గంటల కరెంటు కూడా ఇవ్వలేదు రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు వారి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరడం జరిగింది రైతుల మీద పెట్టిన కేసులను విత్‌డ్రా చేయాలని కోరడం జరిగింది ఆత్మహత్య చేసుకున్న ఆ వ్యక్తి కుటుంబానికి రు 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను రైతులు చనిపోతున్నారు రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతవల్ల ముఖ్యమంత్రిగారి అసమర్థతవల్ల, వారు ఇచ్చిన ఎష్యూరెన్స్ వల్ల 75 లక్షల ఎకరాలలో పంటలు సాగుచేసుకుంటూవుంటే అవి ఎండిపోవడం జరుగుతోంది నేను మనవి చేసేది, ఈ ప్రభుత్వం యిలా ఎంతమందిని మోసం, దగా చేస్తుంది? రైతులను కార్మికులను, విద్యార్థులను ఎంతమందిని? హైదరాబాద్ సిటీలో 7 గంటలకు దుకాణాలను బందు చేస్తామంటున్నారు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కార్మికులు, వ్యాపారస్తులు, రైతులు ఇబ్బంది పడుతున్నారు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు దీనికి ఎవరు బాధ్యులు?

శ్రీ కె చంద్రశేఖరరావు - రైతు ఆత్మహత్య చేసుకున్న మాట వాస్తవం మాదీ మెదక్ జిల్లానే విషయ వక్రీకరణ చేయడంలో శవ రాజకీయాలు మంచిది కాదు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఎష్యూరెన్స్ వల్లనే ఆ ఆత్మహత్య జరిగింది ఆ ఆత్మహత్య జరిగినందుకు ముఖ్యమంత్రిగారి మీద 304 కింద క్రిమినల్ కేసు పెట్టాలి శవ రాజకీయాలు కాదు, మీరు శవాలను చేస్తున్నారు మీ వల్ల శవాలుగా మారిపోతున్నారు

శ్రీ కె చంద్రశేఖరరావు - జనార్ధన్‌రెడ్డి గారు చెప్పేది కరెక్టు కాదు మెదక్ జిల్లాలో కరెంటు సమస్య మీద ముఖ్యమంత్రిగారు స్వయంగా వెళ్ళడం జరిగింది తక్షణ చర్యలు ప్రభుత్వపరంగా చేపట్టడం జరిగింది 100 ట్రాన్స్‌ఫార్మర్లు, 5 ఎం పి ఎ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చి రాష్ట్రంలో ఏ మూల వున్నా ఆదుకోవాలని, రైతాంగాన్ని ఆదుకుంటామని అన్నారు కరెంటు సమస్య వుంది వాస్తవమే అనేక సంవత్సరాల నుంచి, వుంటున్న సమస్య ఇది దీని పరిష్కారం కోసం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చొరవ చూపించి, ముఖ్యమంత్రిగారు స్వయంగా వెళ్లడం జరిగింది నేను నిన్ననే జిల్లా కలెక్టరు, ఎస్ పి తో మాట్లాడేను దుర్గయ్య ఆత్మహత్య చేసుకున్నది దీనికి సంబంధించినది కాదు, కొడుకు పెళ్ళి, బిడ్డ పెళ్ళి వల్ల విపరీతమైన అప్పులు వున్నాయి అతని మోటారు ఇన్‌స్టాల్ కాలేదు ఇది వాస్తవమైన విషయం అయినా దానిని రాజకీయం చేయడం జరుగుతోంది ప్రభుత్వపరంగా అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతోంది ఈరోజు కూడా మాట్లాడటం జరిగింది కలెక్టరుగారిని, ఆర్ డి ఓ గారిని పంపించాము అటువంటిది జరగలేదు టోటల్‌గా ఇది రాంగ్

(గౌరవ సభ్యులు శ్రీ టి జీవన్‌రెడ్డి, వార్తా పత్రికను చూపిస్తూ స్పీకరు పోడియం వద్దకు వెళ్ళారు వారిని అనుసరిస్తూ శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి, శ్రీ డి నాగేందర్, శ్రీ ఇ ప్రతాపరెడ్డి,

(శ్రీ ఆర్ వెంకటరెడ్డి, శ్రీ ఆర్ దామోదరరెడ్డి, శ్రీ వై కిష్టారెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి గట్టిగా మాట్లాడానికి ప్రయత్నించారు)

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ప్లీజ్, దయచేసి కూర్చోండి ప్లీజ్

(అంతరాయం)

శ్రీ కె చంద్రశేఖరరావు - రైతు ఆత్మహత్య చేసుకోలేదని నేననలేదు ఆత్మహత్య చేసుకున్నది వాస్తవమే కాని కరెంటు వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని లింకప్ చేస్తున్నారు అది కరెక్టు కాదు జిల్లా యంత్రాంగం అక్కడకు వెళ్ళి చూస్తున్నారు అన్ని వర్యలూ తీసుకుంటున్నారు ఎంక్వయిరీ జరుగుతోంది మొసలి కన్నీరు కార్చడం కాకుండా నిర్మాణాత్మకమైన సూచనలు చేయడం మంచిది

11 50 ఉ॥ శ్రీ కె చంద్రశేఖరరావు - అధ్యక్షా ఏమి ఒక్కటి కూడా నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వకుండా ఈ విధంగా చేయడం చాలా దురదృష్టకరం

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యులు పోడియం వద్దకు వచ్చి కేకలు వేయసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మీరు ఈ విధంగా ప్రవర్తిస్తే హౌస్ ఎడ్జర్న్ చేస్తాను మీకు చర్చించాలని ఇంటరెస్ట్ ఉంటే చెప్పండి లేకపోతే ఎడ్జర్న్ చెస్తాను ప్లీజ్ లేకపోతే ఎడ్జర్న్ చెస్తాను దీనిని నేను టాలరేట్ చేయను ప్లీజ్ వెళ్లండి నన్ను చెప్పనివ్వండి మీరు సభకు హుందాతనం, గౌరవం ఉండేట్లు(గ) చూడాలి ప్లీజ్ మీ సీట్లకు వెళ్ళండి ప్రతిసారి హౌస్‌ను ఒక్క నిముషం కూడా సరిగా నడవనివ్వకుండా చెస్తే ఎట్లా? ప్లీజ్ వెళ్లి కూర్చోండి హౌస్ ఎడ్జర్న్ చేయమంటారా? దామోదరరెడ్డి గారూ ప్లీజ్ స్పీకర్ గారిని కానీ నన్ను కానీ ఒక్క నిముషం కూడా మాట్లాడనివ్వరా? ప్లీజ్ అర్థం చేసుకోరేమిటి? ఇట్లా చేస్తె నెను ఎడ్జర్న్ చెస్తాను

(పోడియం వద్దకు వెళ్ళిన సభ్యులు డిప్యూటీ స్పీకర్‌ను ఘెరావ్ చెయడం ప్రారంభించారు)

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ (డోర్నకల్) - ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి సార్

శ్రీ డి నాగేందర్ - వారి ఉసురు పోసుకొంటున్నారు అధ్యక్షా

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ప్లీజ్ కూర్చోండి

శ్రీ టి జీవన్‌రెడ్డి - రెండు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి తెలుస్తుంది

శ్రీ డి నాగేందర్ - కరెంటు కోతతో రైతుల ఉసురు పోసుకొంటున్నారు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ప్లీజ్ కూర్చోండి

(పోడియం వద్ద నుండి గౌరవ సభ్యులు తమ స్థానాలకు చేరుకొంటున్నారు)

శ్రీ కె చంద్రశేఖరరావు - ఒక పాయింట్ జీవన్‌రెడ్డి గారూ,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగారూ, వారిని కూర్చోనివ్వండి తరువాత చెప్పండి

శ్రీ కె చంద్రశేఖరరావు - వీరేదో కుర్మ దుర్గయ్య ఆత్మహత్య చేసుకొన్నారు వినండి మీరు వింటే కదా దుర్గయ్యగారి పొలంచుట్టూ ఇంకొక 10, 20 మంది రైతుల పొలాలు ఉన్నాయి కావాలంటె ఎవరయినా వెళ్ళి చూసుకోవచ్చు పొలాలలో పారకం ఎండిపోలెదు రైట్ బ్యాక్, ఫ్రంట్ ఇతర పొలాలు ఉన్నాయి

(అంతరాయం)

ఊరికే చెప్పడం కాదు దయచేసి వినాలి

(అంతరాయం)

ఊరికే చెప్పడం లేదు కావాలంటే మనం వెళ్ళి చూడవచ్చు ఊరికే మాటలు చెప్పి తప్పించుకొనె విషయమా ఇది ఏ రైతు ఆత్మహత్య చెసుకొన్నారని చెప్పబడుతోందో ఆ రైతు పొలానికి నాలుగు మూలలా పొలాలు వున్నాయి

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - విచారణ చేయిద్దాము

శ్రీ కె చంద్రశేఖరరావు - విచారణకు సిద్ధంగా వున్నాము మేము తప్పు చేయలెదు ఆ అవసరం లెదు

(అంతరాయం)

'ఆత్మహత్య చెసుకొంది కరెంటు కొరత వలన కాదు అనేది స్పష్టంగా చెబుతున్నాము కావాలంటే చుట్టూ వున్న పొలాలు పరిశీలించండి

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - ఆత్మహత్య విద్యుత్ కొరత వలనా లేక వారియొక్క అప్పుల వలన పంటలు ఎండిపోయాయని చెప్పి ఆత్మహత్య చేసుకొన్నట్లు పత్రికలలో వచ్చింది ఇప్పుడు దీనికోసం సజెషన్ ఏమిటంటె, ఈ ఆత్మహత్య ఎట్లా చెసుకొన్నారు, ఏ విధంగా చేసుకొన్నారు, పొలాల్లో నిరు పారిందా లెదా అనే విషయాలు తెలుసుకొడానికి ఒక ప్రభుత్వాధికారిని పంపండి విచారణ చేయించి హౌస్‌కు సమర్పించండి

శ్రీ కె చంద్రశేఖరరావు - ఈరొజు ప్రొద్దున జిల్లా కలెక్టరుతో మాట్లాడాను ఆర్ డి ఓ ను, కలెక్టరును అక్కడకు వెళ్ళమని పర్సనల్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను రిపోర్టు తెప్పించాము దుర్గయ్య పొలం ప్రక్కనె రామయ్య, పోచయ్య వారు ఉన్నారు పేర్లతో సహా చెబుతున్నాను ఆ పొలాలు సక్రమంగానె పారాయి కరెంటు కొరత వలన ఆత్మహత్య చేసుకోలెదని మరొకసారి స్పష్టంగా తెలియజేస్తున్నాను

శ్రీ చి వెంకటేశ్వరరావు - అధ్యక్షా ఇది చాలా సున్నితమైన సమస్య మమ్మలను మాట్లాడనివ్వండి మొన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఈ విషయం హౌస్‌లో తీసుకొని వచ్చిన సందర్భంలో- ఆయన ముఖ్యమంత్రిగారి కాళ్ళమీద పడి పంటలను రక్షించమని మొత్తుకున్నట్లు ఫోటోలు కూడా వచ్చాయి ఆదేపాలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చెసుకొన్నారు పాలం మాడిపోయింది అది ఎకరం కావచ్చు ఎంతయినా కావచ్చు ఎవవాడికి ఎకరం పాలం మాడిపోతే జీవితమే మాడిపోయినట్లు దయచేసి వినండి వాస్తవం తెలుస్తుంది అతని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరుతున్నాము ఇక కరెంటు సప్లయి చెయడంలో ప్రభుత్వం కృషి చేస్తుంది ముఖ్యమంత్రిగారు కృషి చేస్తున్నారు అనడంలో ఎటువంటి అభిప్రాయభేధం లేదు అతనికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలి అక్కడ 50 వేల ఎకరాలలో పంట మాడిపోయింది మొత్తం నష్టపరిహారం ఎవరూ కట్టించలేరు కనీసం కొంతయినా సహాయం చేయాలని కొరాము ఇంతలో హౌస్ ఎడ్జర్న్ అయింది ప్రొద్దున అడిగాము కలెక్టరుగారిని పంపి వెంటనే రిపోర్టు తెప్పించామని చెబుతున్నారు కాళ్లమీద పడ్డ మాట మటుకు వాస్తవం అతను ఆ రకంగా ఆత్మహత్య చెసుకోడానికి పరిస్థితి దారితీసిందని భావిస్తున్నాను విచారణ జరిపించితె అభ్యంతరం లెదు ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరుతున్నాను

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - అధ్యక్షా, నిన్న చర్చ జరిగిన సందర్భంగా ఈ అంశాన్ని లేవనెత్తడం జరిగింది రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు కొరత చాలా తీవ్రమైన సమస్య రోజంతా చర్చించినప్పుడు, సాయంత్రం శాసనసభలో కూడా వచ్చింది ముఖ్యమంత్రిగారు స్పందించి విచారణ చెయిస్తామని అన్నారు పరిస్థితి అర్థం చేసుకొని, ఈనాడు ఆత్మహత్యకు దారితీసిన పూర్వాపరాలను సభముందు ఉంచవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది పేపర్లో చాలా స్పష్టంగా కరెంటు మోటారు కాలిపోవడంతో చనిపోయారు అనే వార్త వచ్చింది మీద్వారా మంత్రిగారిని కోరేది ఈ రిపోర్టు తెప్పించుకొని సభముందు పెట్టండి అక్కడి పరిస్థితి పరీక్షించి, ఏ పరిస్థితిలో పోయినా వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కొరుతున్నాను కలెక్టరుగారి రిపోర్టు వచ్చిందని అన్నారు హైదరాబాద్ నుండి కూడా ఉన్నతాధికారులను పంపాలి ఇది రాష్ట్రవ్యాప్తంగా చాలా సీరియస్ విషయం ఒక వ్యక్తి చనిపోయారు అంటె చాలా స్పష్టంగా పత్రికలలో వస్తే, కలెక్టరుగారు ఇచ్చిన రిపోర్టు శాసనసభలో ఉంచలేము కాబట్టి ఉన్నతాధికారులను వెంటనె అక్కడికి పంపి దీనిమీద ఎంక్వయిరీ చేయించండి దీనిమీద ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మనవి చేస్తున్నాను

(అంతరాయం)

12 00 మ॥ శ్రీ ఆర్ చంద్రశేఖరరెడ్డి - సర్, నేను మాట్లాడటానికి అనుమతించారు

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

What is this మీ నుంచి కూడా అనుమతి తీసుకోవాలా? సర్ నాకు స్పీకర్‌గారు అనుమతినిచ్చారు.

(అంతరాయం)

నాకు తెలియదు ఆ 10 మందితో కూడా అనుమతి తీసుకోవాలని మీరు అనుమతినిచ్చారు, నేను మాట్లాడుతున్నాను I have got every right to speak when the Chair is allowed me 10 మంది కోసం సభ నడపాలా? మాకు హక్కులు లేవా, అధికారాలు లేవా? ఈ అంశం మీద ఈ శాసనసభలోనే మూడు సార్లు ఎక్స్‌క్లూజివ్‌గా చర్చ జరిగింది గతంలో ఎన్నడూ లేనివిధంగా నిన్న 32 మంది శాసనసభ్యులు చర్చలో పాల్గొన్నారు

(అంతరాయం)

Have patience మీరు ఎంత పాడుచేసి పోయారంటే ఎన్ని గంటలు ఇచ్చినా కాని దానిని రిపేర్ చెయడం కష్టంగా వుంది The Government is on the job

(కాంగ్రెస్ సభ్యుల నుండి 'చిత్తశుద్ధి లేదు ప్రభుత్వానికి' అని గట్టిగా వినపడింది)

చిత్తశుద్ధి గురించి వీరి సర్టిఫికేషన్ అవసరం లేదు People are there 32 మంది డిబేట్ చేశారు 20 మందికి క్లారిఫికేషన్ కూడా ఇచ్చారు మళ్లీ స్పెషల్ మెన్షన్స్ ఇచ్చారు ప్రభుత్వపరంగా తీసుకొవలసిన చర్యలు

(అంతరాయం)

ఇతర సభ్యులకు కూడా కొన్ని హక్కులూ, బాధ్యతలూ వున్నాయి మేము ఇచ్చిన 304 లిస్ట్ అయింది మా పార్టీకి సంబంధించి లిస్ట్ అయింది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకుడి అంశం ఇమిడి వుంది కాబట్టి కావాలనే దానిని స్టాల్ చెయడానికి ప్రయత్నిస్తున్నారు 304లో తాండూరుకు సంబంధించి ఒక మాజీ మంత్రి లక్షల రూపాయల కుంభకొణానికి పాల్పడి వున్నారు కాబట్టి ఆ అంశం సభ ముందుకు రాకూడదనే దురుద్దేశ్యంతో అడ్డుపడుతున్నారు రాజకీయం తప్ప మరేమీ లేదని, రైతులపట్ల నిజంగా ప్రేమలేదని చెబుతున్నాను మొసలి కన్నీరు కారుస్తున్నారు ప్రభుత్వపరంగా చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది కెవలం రాజకీయ దురుద్దేశ్యం తప్ప మరొకటి కాదు

శ్రీ ఎం కోదండరెడ్డి - గౌరవనీయ ట్రాన్స్‌పోర్టు మినిష్టర్ చంద్రశేఖర్‌గారు ఆ జిల్లాకు సంబంధించిన మంత్రిగారు కాబట్టి వారు చెప్పారు అధ్యక్షా, నేను ఒక సజెషన్ చెబుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - 304 లున్నాయి నాన్ అఫిషియల్ బిజినెస్ వుంది అదే మాట్లాడతానంటే నాకు అభ్యంతరం లేదు

(అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి - అధ్యక్షా, గౌరవ మంత్రిగారన్నారు, ఈ రైతు దుర్గయ్యగారి మరణానికి కారణం - వారు అప్పుల పాలయ్యారు పిల్లల పెళ్లిళ్ళు చేయలేక ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు అధ్యక్షా, పత్రికలలో చాలా వివరంగా వచ్చింది అన్ని పత్రికలలో వేరే తేడా లేకుండా రైతు మరణానికి కారణం బోర్ వేసుకున్నాడు, పుష్కలంగా నీళ్లు వచ్చాయి,

ఆ నీటిని పంట రూపంలో మార్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఉత్సాహంగా అప్పుచేసి సబ్‌మెర్సిబుల్ పంపు వేసుకుంటె కరెంటు రాకలో ఓల్టెజీతో ఇబ్బంది పడి, పంట ఎండిపోతె ఆత్మహత్య చేసుకున్నాడని అన్ని పత్రికలూ వ్రాసాయి పత్రికల మాటలు కూడా విశ్వాసంలోకి తీసుకోవాలి సర్, నేను చంద్రశేఖర్‌రెడ్డి గారు విమర్శించినట్లుగా నెను విమర్శించదలచుకోలెదు అలా చేసే మాటయితే, మీరు వేదిక ఏర్పాటు చెస్తే మనం మాట్లాడుకుందాము మీరు ఏమి చేశారు మేము ఏమి చేశాము అనే మాట మాట్లాడుకుందాం 2 సంవత్సరాలుగా మీరు చేసిన నిర్లక్ష్యంవల్ల ఆ రకమైన పరిస్థితి వచ్చింది మీరు బాధ్యత తీసుకోవాలి నేను ఆ రకంగా రాజకీయాలు చేయదలచుకోలేదు కాంగ్రెస్ పార్టీ చాలా బాధ్యతగా మాట్లాడుతొంది మీ ద్వారా ప్రభుత్వానికి ఒక సూచన చెస్తున్నాను నిన్న ముఖ్యమంత్రిగారి సమాధానం వస్తుందనె ఉద్దేశ్యంతో మా సభ్యులు సురేష్‌రెడ్డిగారు ఒక ప్రస్తావన తీసుకొచ్చారు

అప్పుడే ముఖ్యమంత్రిగారు కనుక స్పందించి ఈ విషయంలో పరిష్కారం చెప్పి వుంటే, ఆ రైతును ఏ విధంగా కాపాడాలనే జవాబు వచ్చి వుంటే మేము తృప్తికరంగా వుండేవాళ్ళము సభ అర్ధాంతరంగా ముగిసింది మేము నమ్మకంగా అనుకున్నాము ముఖ్యమంత్రిగారు రాగానే శాసనసభలొ ఒక ప్రకటన చేస్తారని అనుకున్నాము ఆ ప్రకటన రాలేదు మేము ఇప్పటికి కూడా మనవి చెస్తున్నాము ఇది చాలా దారుణమైన సంఘటన మాతోపాటు ప్రతిపక్ష పార్టీలవారందరూ కూడా బాధ పడుతున్నారు ఆవేదన వ్యక్తం చేశారు వారు ఒక సూచన చెశారు దీని విషయంలో ప్రభుత్వం చాలా సందర్భాలలో చంద్రశేఖర్ రెడ్డిగారూ, గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పండి మీ మనుషులు అక్రమంగా డిటొనెటర్స్‌ను ఇళ్ళల్లో పెట్టుకుని చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు కదా రైతుకు ఇవ్వడానికి ఎందుకండీ బాధ? ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఎనౌన్స్ చేయాల్సిందే నేను మనవి చేస్తున్నాను , ముఖ్యమంత్రిగారు వెంటనే ఆ పేద రైతును ఆదుకోవటానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి అన్ని రాజకియ పార్టీలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్స్‌నూ ఆ గ్రామానికి పంపించి విచారణ చెయించండి న్యాయాన్యాయాలను బయటకు తీసుకురండి ఒకవేళ రైతు ఆ కారణంగానే చనిపొయి వుంటె ప్రభుత్వం రాజీనామా చేయవలసిన పరిస్థితి దాపురించిందని చెబుతున్నాను

శ్రీ కె దయాకర్‌రెడ్డి (అమరచింత) - స్పీకర్ సర్, మనం ఈ విషయం చర్చించుకున్నాము ఇది టెక్నికల్ సబ్జెక్ట్

(కాంగ్రెస్ సభ్యుల వైపునుండి రైతు బిడ్డ రైతు బిడ్డ అని బిగ్గరగా వినవచ్చింది)

రైతు బిడ్డగా నేను ఏమి చేస్తానో నువ్వు అది చెయ్యి నేను అనౌన్స్ చేస్తాను, నువ్వు ధైర్యం వుంటే ముందుకు రా ఈ రాష్ట్రంలోని ఎలక్ట్రిసిటీ పరిస్థితిపై చాలాసార్లు చర్చ జరిగింది నిన్న సుదీర్ఘంగా జరిగింది ప్రభుత్వం మీద కాని, ఇతరుల మీద కాని భారం పడకూడదు, ఎలక్ట్రిసిటీ బొర్డు కాని, ప్రభుత్వం కాని ఆర్థిక ఇబ్బందులలో వున్నాయని అనుకొవడం జరిగింది దుర్గయ్య అనే రైతు తనకోసం ఇంత రాజకియాలు చేస్తారని అనుకుంటే చనిపోయెవాడు కాదు చనిపోయినవాడి ఆత్మ శాంతించదు ఇంత టైము అసెంబ్లీలొ వెస్ట్ చెసే బదులు నా వంతు

తక్షణ సహాయంగా రు 3,000/- అనౌన్స్ చేసి స్పీకరు గారికి పంపిస్తున్నాను స్పందించేవారు ఎవరైనా వుంటే ముందుకు రమ్మనండి

(నగదు పంపించారు)

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

(సభ్యులు శ్రీ టి జీవన్‌రెడ్డి, శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి, శ్రీ జి ముద్దు కృష్ణమనాయుడు, శ్రీ పి ఇంద్రారెడ్డి, శ్రీ వై కిష్టారెడ్డి, శ్రీ ఎం శిఖామణి, శ్రీ ఇ ప్రతాపరెడ్డి, శ్రీ పి పురుషోత్తమరావు, శ్రీ డి ఎస్ రెడ్యానాయక్, శ్రీ టి నాగేందర్, శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి శ్రీ ఎన్ వరదిరాజులు రెడ్డి, శ్రీ ఎం నరసింహులు, శ్రీ గాదె లింగప్ప, శ్రీ ఎం మధుసూధనాచారి స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

(అంతరాయం)

12 10 మ॥ (పోడియం చేరుకున్న సభ్యులందరూ రైతులను ఆదుకోలేని ప్రభుత్వం నశించాలని నినాదాలు చేయసాగారు)

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ - నాకు మాట్లాడటానికి అవకాశం లేదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ఉదయం నుండి మాట్లాడుతున్నారు కదా, వారికి అవకాశం ఇచ్చాము మీరందరూ మీ స్థానాలను చేరుకోండి మినిస్టర్ మాట్లాడతామని అన్నారు వారికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి - ఆయనకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి రైతులను ఆదుకోవాలి

(పోడియం వద్దనున్న సభ్యులందరూ తమ తమ స్థానాలను చేరుకున్నారు)

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - అధ్యక్షా, జరిగిన సంఘటన మీద వచ్చిన పేపరు వార్త విని కలెక్టర్‌ని వెళ్ళి ఎంక్వయిరీ చేసి రిపోర్టు పంపమని చెప్పడం జరిగింది వాస్తవాలు డిటేల్‌గా వచ్చిన తరువాత అవసరమయితే రేపు హౌజ్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చి దానికి సంబంధించిన చర్యలు ప్రభుత్వం తరపున ఏమి తీసుకోవాలో అవి తీసుకుంటామని తెలియజేస్తున్నాను

(అంతరాయం)

శ్రీ బి వెంకటేశ్వరరావు - అధ్యక్షా, తమ ద్వారా నేను కోరేది ఏమిటంటె, హైదరాబాద్ నుండి ఎవరయినా సీనియర్ అధికారులను అక్కడికి పంపించి పరిస్థితి విచారించమనండి వాస్తవాలు తెలుసుకోవచ్చు నిజంగా అప్పుల బాధ ఉన్నవారికి ఎకరం పోయినా బాధే అసలు ఏ కారణాలు దారితీసాయనేది తెలుస్తుంది కాబట్టి ఇవన్నీ తెలుసుకుని రుజువు అయితే అతనికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - నిన్న కూడా ఈ సమస్యను లేవనెత్తినారు ముఖ్యమంత్రిగారు అతను ఆత్మహత్య ఈ విషయమై చేసుకోలేదని అన్నారు అయినప్పటికీ పత్రికలలో స్పష్టంగా

ఆత్మహత్య చేసుకున్నాడని వచ్చింది విద్యుచ్ఛక్తి కొరతవల్ల, పంటలు పోయిన పర్యవసానంగా ఆత్మహత్య చేసుకున్నాడనే పత్రికలలో వచ్చింది శాసనసభలో గౌరవ సభ్యులు రు 3,000/- చందా ఇస్తున్నాని చెప్పడం మన సాంప్రదాయానికే విరుద్ధం ఈ విధంగా చెప్పడం మంచి పద్ధతి కాదు కాబట్టి ఆ శాసనసభ్యుణ్ణి మందలించవలసిన అవసరం ఉందని నేను ప్రత్యేకంగా తమరిని కోరుతున్నాను ఇప్పుడు కలెక్టర్ గారితో విచారణ చేయిస్తున్నామని అన్నారు కలెక్టర్‌తో కాకుండా ఇక్కడ నుండి ప్రత్యేకంగా ఒక అధికారిని పంపించి విచారణ చేయించండి ఎందుకంటే వాస్తవంగా అన్ని తెలిసిన తరువాత అంటే ఒకవేళ అతను అప్పులతో చనిపోతే అని కాకుండా అసలు ఆర్థిక సహాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి వెంటనే ఇక్కడ నుండి అధికారులను పంపించి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను

శ్రీ గాదె వెంకటరెడ్డి - ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నట్లు విషయం పత్రికల ద్వారా మా పార్టీకి తెలిసిన సమాచారం మెజారిటీ శాసనసభ్యులు కూడా అతను ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు చంద్రశేఖరరావుగారు ఏమి అన్నారంటే I am not going into the merits and demerits of the matter He has already sopke of the Collector and RDO report దీనివల్ల చనిపోలేదు వేరే కారణాలు అప్పుల బాధలవల్ల అని అన్నారు ట్రాన్స్‌ఫార్మర్ ఫెల్యూర్ వల్ల చనిపోలేదని చెప్పారు My suggestion is that instead of sending a senior officer, it is better if the Hon'ble Floor Leaders go and enquire into the cause of death Generally, you will support the contention of the Collector and RDO ఫ్లోర్ లీడర్స్ అయిన విఠల్‌రెడ్డి, విద్యాసాగరరావు, వెంకటేశ్వరరావు, జనార్ధన్‌రెడ్డిగార్లను వెళ్ళి ఎంక్వయిరీ చేయమనండి అప్పుడు అది ఆత్మహత్యా కాదా అనేది తెలుస్తుంది అసలు అతను దేనివల్ల చనిపోయాడో తెలుస్తుంది అప్పుడు చర్య తీసుకోవచ్చు రేపు అనౌన్స్ చెయమనండి శని, ఆదివారాలు వస్తున్నాయి కలెక్టర్ రిపోర్టు అంటే వారు ఆర్ డి ఓ రిపోర్టును సబ్మిట్ చేస్తారు కాబట్టి నలుగురైదుగురు ఫ్లోర్ లీడర్స్‌ని పంపించి ఎంక్వయిరీ చెయించి ఒకవేళ ట్రాన్స్‌ఫార్మర్ కాలినందువల్ల ఆత్మహత్య చేసుకున్నాడంటే ఎక్స్‌గ్రేషియా ప్రకటించండి వేరే కారణాలవల్ల అంటే వేరే మాట్లాడమనండి

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు - రాష్ట్రంలో కరెంటు కోత ఉన్నదా లేదా తెలుసుకోడానికి కమిటీ అవసరం లేదు నిజంగా కరెంటు కోత ఉంది అతను ఆత్మహత్య చేసుకున్నాడు ఈ మధ్య బ్లాస్ట్ అయినప్పుడు చనిపోయినవారికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించింది ఈ విషయంలో క్రిమినల్ కేసు కూడా ఉంటుంది అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు ఎక్స్‌గ్రేషియా ఇచ్చింది ఈ చర్చ కొనసాగకుండా అశోకగజపతిరాజుగారు నిర్ణయం తీసుకుంటే ఇది అయిపోతుంది ఖచ్చితంగా ఎక్స్‌గ్రేషియా అనౌన్స్ చేయమనండి ఒక సభ్యుడు ఉత్సాహంతో నేను చందా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు శాసనసభ చరిత్రలో ఇది ఎప్పుడూ జరగలేదు రైతును అవమానపరిచే విధంగా ఉంది రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం వైపు నుండి ఈ విధంగా నేను చందా ఇస్తాను, మీరు చందా ఇవ్వాలనే పద్ధతిలో
12 30 మాట్లాడటం మంచి పద్ధతి కాదు రాష్ట్ర ప్రభుత్వం మాత్రమె దివాలా తీసింది కానీ,
మ॥ ఎం ఎల్ ఏ లు దివాలా తీయలెదనె పద్ధతిలో చెప్పడం మంచిది కాదు కాబట్టి దీనిని ఆ సభ్యుడు ఉపసంహరించుకోవాలి నేను కోరేదేమంటే మీరు వెంటనె ఒక ఉన్నతాధికారితో

ఎంక్వయిరీ చేయించండి బాధితుల కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించండి అన్ని పేపర్లలో ఈ విషయం వచ్చింది ఇది దానికి సంబంధించింది కాదు అనడానికి వీలు లేదు కనుక మీరు వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇస్తే గౌరవ ప్రదంగా వుంటుంది అలా కాకుండా రైతు కరెంటు సమస్యతో చనిపోతే దానిని హాస్యాస్పదంగా తీసుకుని రైతు శవదహనానికి మేము ఏదో ఇస్తున్నాము అంటే రాష్ట్ర వ్యాప్తంగా రాంగ్ సిగ్నల్స్ పోతాయి కాబట్టి ప్రభుత్వం స్పష్టమైన బాధ్యత తీసుకోవాలి సభలో ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి అశోక గజపతిగారో, దేవేందర్‌గౌడ్‌గారో నిలబడి బాధ్యతాయుతంగా సమాధానం ఇవ్వవలసి వుంది అంతే తప్ప ఎవరు పడితే వారు మాట్లాడటం మంచి పద్ధతి కాదు ధైర్యంగా మీరు ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను

శ్రీ పి పురుషోత్తమరావు (సిరిపూర్) - అధ్యక్షా, ఇది ఆత్మహత్యేనని, అదీ కరెంటు లేకపోవడం వల్ల, మోటారు కాలిపోవడంవల్ల అప్పులు చేయవలసి వచ్చి వాటిని తీర్చే మార్గంలేక అతను ఆత్మహత్య చేసుకున్నట్లుగా క్లియర్‌కట్‌గా పేపర్లో వుంది పరిస్థితులు అందరికీ తెలుసు దీంట్లో ప్రెస్టేజ్‌కు పోవలసింది ఏదీ లేదు వాస్తవాన్ని వాస్తవం కాదని చెప్పడం మంచిది కాదు దయచేసి ఇప్పటికైనా కాంపెన్‌సేషన్ డిక్లేర్ చేయాలి అలాగే ఇప్పుడు సభలో సభ్యులు చెప్పిన 3వేలో, 4వేలో రూపాయలు ఇస్తాం అనడం మంచిది కాదు అది రైతులను అవమాన పరిచినట్లుగా అవుతుంది ఈ శాసనసభను అవమాన పరిచినట్లుగా అవుతుంది కనుక దానిని వాపస్ తీసుకుంటే బాగుంటుంది కనుక మీరు అతని విషయంలో తప్పకుండా ఎంక్వయిరీ వేయండి కానీ తరువాత వేయండి తప్పకుండా వెంటనే ఇప్పుడు ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి

శ్రీ ఎం వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి) - అధ్యక్షా, ఒక రైతు చెట్టుకు వ్రేలాడి ఆత్మహత్య చేసుకోవడం చూస్తే ఎవరైనా చలించవలసిందే మాకు ఆవేదన వుంది కనుక ప్రభుత్వాన్ని ఈ విషయంపై స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను అదే సందర్భంలో నేను ఇక్కడ వున్న పెద్దలకు నా మనవి చేసేది ఏమంటే, తప్పు ఎవరిదో అనుకొని అంతా అరవడం మంచిది కాదు అక్కడ ఇక్కడ అనడం చాలా ప్రమాదం ఒకసారి మీరు గుర్తుకు తెచ్చుకోండి అవతల మనం వున్నప్పుడు కరెంటు కట్ విషయంలో ఉరి వేసుకుంటామని నిండు సభలో అన్న పెద్ద మనుషులు, వాస్తవంలోకి రాగానే ఆ మాటలను మార్చి, మరచి మాట్లాడవద్దు మీతోబాటు మేము అధికారంలో వున్నాము సీనియర్ సభ్యులు, అధికారులు, మనం అందరం 12 సంవత్సరాలుగా ఇక్కడ హౌస్‌లో బడ్జెట్ సమావేశాలలో మాట్లాడుతున్నాము కాబట్టి ఒకసారి ఈ విషయాన్ని మీరు ఆలోచించాలి రైతాంగాన్ని రెచ్చగొట్టకూడదు రైతులకు ఈ సభ ద్వారా నేను ఒకమాట చెపుతున్నాను రైతులనుగాని ఇతరులనుగానీ కొడుతున్నారు నిజమే అయితే మనం సమస్యలకు స్పందించి కలెక్టరుగారి వద్దకు వెళ్ళి మీ సమస్యలను చెప్పుకొండి కాని అధికారుల మీద చేయి చేసుకోవడం, సబ్‌స్టేషన్లను కాల్చివేయడం వంటి చర్యలు చేపట్టడం, అనవసరంగా ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల లాభం ఏమీ లేదు అన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి కరెంటు సమస్యను పరిష్కారం చేసుకోవలసిందిగానూ రైతులందరినీ అందుకు సహకరించవలసిందిగానూ కోరుతున్నాను ఆవేశంతో చేసే పనుల వల్ల మనకూ, మన వ్యవస్థకే నష్టం ఏర్పడుతుంది కనుక ప్రభుత్వం రైతులను, అధికారులను సమన్వయపరచి సమస్యలను పరిష్కారం చేయవలసిందిగా తమ ద్వారా కోరుకుంటున్నాను

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - అధ్యక్షా, గౌరవ సభ్యులు బోడేపూడి వెంకటేశ్వరరావుగారు అక్కడికి సీనియర్ అధికారులను పంపించి పరిశీలన చెయించమన్నారు వెంకటరెడ్డిగారు ఫ్లోర్ లీడర్స్‌ను పంపించమన్నారు నాకు ఎటువంటి అభ్యంతరం లేదు ఇక్కడ హైదరాబాద్ నుంచి సీనియర్ అధికారులను పంపించి వెంటనె రిపోర్టు తెప్పించి కావలసిన చర్యలు తీసుకుంటాము అవసరం అయితె రెపు, ఎల్లుండి అసెంబ్లీ లెదు కాబట్టి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ఎక్స్‌గ్రెషియా ఇవ్వండి ఎంక్వయిరీ చేయించడం కాదు

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - రిపోర్టు రాగానే తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - 304 తిసుకుంటున్నాను అమానుల్లాఖాన్ గారు మీరు మాట్లాడండి

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ - అధ్యక్షా, ఇప్పుడు, ఇది

డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి - అధ్యక్షా, ప్రివిలెజ్ అండీ

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - 304 కానీయండి

(గౌరవ సభ్యులు సర్వశ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి, జక్కా వెంకయ్య సిహెచ్ రాజిరెడ్డి డి నాగేందర్, డి ఎల్ రవీంద్రారెడ్డి ఇంద్రప్రతాపరెడ్డి, గాదె వెంకటరెడ్డి నిలబడి తీవ్ర అంతరాయం కల్పించారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ప్రతి ఇష్యూకూ ఇలా చెస్తే ఎలాగండి

(అంతరాయం)

شری محمد امان اللہ خان :- ملتوی کرنے کی کوئی ضرورت نہیں ہے ۔

شری اسدالدین اویسی :- یہ لوگ وقت خراب کر رہے ہیں ہم اس کے ذمہ دار نہیں ہیں ۔

مسٹر ڈپٹی اسپیکر :- میں آپ کے ۳۰۴ کو پیر کے روز پوسٹ کر رہا ہوں ۔

శ్రీ సిహెచ్ విఠల్‌రెడ్డి - నాన్ అఫిషియల్ డే రోజు నాన్ అఫిషియల్ తీసుకోవాలి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ఈరోజు నాన్ అఫిషియల్ డె కనుక అమానుల్లా ఖాన్‌గారూ ఈ 304ను మండేకి పోస్టుపోను చేస్తున్నాను ఇప్పుడు నాన్ అఫిషియల్ తిసుకుంటాము

12 40 మ॥ శ్రీ పి అశోకగజపతిరాజు - అధ్యక్షా, రెండు 304లు ఉన్నాయి ఒకటి నాన్-అఫిషియల్ ఒసలు మన హౌస్ లకడావాలా రిపోర్ట్‌ని మరిచిపోతోంది ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది అది కూడా ఒకటి వుంది దయచేసి ఇది కూడా చర్చించాలి కాబట్టి వీటినన్నింటినీ చర్చించటానికి సమయం చూడండి

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - మండేకి పోస్టుపోను చేస్తున్నాను రెండు ఉన్నాయి కదా There are two 304 notices and I will postpone them for Monday

**Sri Asaduddin Owaisi** - Sir, please, are you assuring us that it will be coming on Monday?

**Mr Deputy Speaker** - Yes - I am assuring you Now, let us take up Non-Official Resolutions, please

శ్రీ డి నాగేందర్ - ప్రివిలెజ్ మోషన్ ఇచ్చాము స్పీకర్‌కి నోటీస్ కూడా ఇచ్చాము

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ప్లీజ్ కూర్చోండి

శ్రీ డి నాగేందర్ - ఒక్క నిమిషం సర్, ప్రివిలేజ్ మోషన్ ఇస్తాము

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - ఇవ్వండి, మెన్షన్ చేసి ఇవ్వండి చాలు

శ్రీ డి నాగేందర్ - అధ్యక్షా గతంలో ఎన్నోసార్లు ముఖ్యమంత్రిగారు స్పీకర్‌గారు, మంత్రులు కూడా చెప్పడం జరిగింది ఎవరైతే స్థానిక శాసనసభ్యులు ఉంటారో వారియొక్క ప్రివిలేజెస్ కాపాడటానికి అయా నియోజకవర్గాలలో ప్రభుత్వపరంగా ఏ కార్యక్రమం చేసినా అందులో ముఖ్యంగా శాసనసభ్యుల ఇన్‌వాల్వ్‌మెంట్ చేయాలని చెప్పడం జరిగింది దీనిని మున్సిపల్ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్ళటం కూడా జరిగింది మా నియోజకవర్గంలో, సర్కిల్-6లో మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, దానికి సంబంధించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు ముగ్గురూ కలిసి చాలా అవకతవకలకు పాల్పడుతున్నారు మినిస్టర్‌గారి దృష్టికి తీసుకెళ్ళటం కూడా జరిగింది ఆ రోజు నుండి కూడా ఎన్నో ఇనాగురేషన్స్ కార్యక్రమాలు కూడా మా నియోజకవర్గంలో జరుగుతున్నాయని, దానిలో మా ఇన్‌వాల్వ్‌మెంట్ కావాలని వారు అంతా సబ్‌స్టాండర్డ్ వర్క్ చేస్తున్నారని మీ దృష్టికి తీసుకువచ్చినందుకు మాకు ఈ శిక్ష పడుతుంది కాబట్టి ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి అని శాసనసభా వ్యవహారాల మంత్రిగారికి, ప్రివిలేజెస్ కమిటీకి ఫార్వర్డ్ చెయాలని కోరుతున్నాను ఏ అధికారి ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్నాడో స్థానిక శాసనసభ్యుల ద్వారా తెలుసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని కొరుతున్నాను

శ్రీ పి అశోకగజపతిరాజు - ఇక్కడ రెండు విషయాలు మనవి చేస్తున్నాను ఒకటి అక్రమాలు అందులో ఏ నోటీసు ఇచ్చినా The Government is not going to encourage

such kind of things ప్రివిలేజెస్ అన్నారు ప్రివిలేజస్ యాస్పెక్ట్ దయచేసి పరిశీలించండి తగిన నిర్ణయం తీసుకోండి

శ్రీ కె దయాకర్‌రెడ్డి - స్పీకర్ సర్ 5 మినిట్స్ బ్రేక్, అవుట్ ఆఫ్ మై ఎమోషన్, ఒక రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా మాట్లాడుతూ శాసనసభ అన్న విషయం మరిచిపోయి అటువంటి ఎనౌన్స్‌మెంట్ చేయటం జరిగింది రైతులను కాని, పెద్దలను కాని, సోదర శాసనసభ్యులను కాని కించపరచే ఉద్దేశ్యం నాకు లేదు. ఒకవేళ నేను చేసినది పొరపాటు అని మీరు భావిస్తే మీద్వారా అపాలజీ చెబుతున్నాను

## అనధికార బిల్లులు

(1) 1996, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థలు మరియు పబ్లిక్ ప్రదేశాలలో ర్యాగింగ్ నిరోధం బిల్లు ,

శ్రీ వంకా సత్యనారాయణ - అధ్యక్షా, గత కొన్ని సంవత్సరాలుగా కాలేజీలలోను, యూనివర్సిటీలలోను, హాస్టళ్ళలోను, మెడికల్ కాలెజెస్, ఇంజనీరింగ్ కాలెజెస్, పోస్టు గ్రాడ్యుయేషన్ కాలెజెస్‌లలో ముఖ్యంగా స్త్రీల మీద ర్యాగింగ్ చేయటం అనె జబ్బు ప్రవేశించింది దాని వివరాలు కూడా మీకు గతంలో తెలియపరచటం జరిగింది ఆ సందర్భంలో ఒక బిల్ కూడా మూవ్ చెయటం జరిగింది మన రాష్ట్రంలో గుంటూరులో ఒక అమ్మాయి చనిపోయింది, హైదరాబాద్‌లో ఒక అమ్మాయి చనిపోయింది, అబ్బాయి చనిపోయాడు ఆంధ్ర యూనివర్సిటీలో కొందరు చదువు మానేశారు తిరుపతి యూనివర్సిటీలో కుర్రాళ్ళకు మీసాలు గొరిగి ఊరేగింపు చేశారు ఒక అమ్మాయి కూడా మరణించింది ఆల్ ఇండియాలో ఈ జబ్బు చాలా సీరియస్ ప్రపోర్షన్‌లో పెరిగిపోయింది అదేమాదిరిగా మద్రాస్ యూనివర్సిటి మెడికల్ కాలెజ్‌లో, వైస్ ఛాన్సలర్ కొడుకుని ముక్కలు ముక్కలుగా కోసి కాలువలో పడేయటం జరిగింది ఇంతకంటే అక్రమం కర్ణాటకలో జరిగింది ఒక అబ్బాయిని, అమ్మాయిని వివస్త్రులను చేసి రూమ్‌లో పడెయటం జరిగింది ఈ సభ్య ప్రపంచంలో తలెత్తుకోలేని ఘటనలు విద్యాసంస్థలలో జరుగుతున్నా ఇంతకాలంగా చూస్తూ ఊరుకోవటం చాలా దురదృష్టకరం అని అందుకోసం ఇటువంటి చర్యలను అరికట్టటానికి ఒక బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది 9 మాసాల నుండి ప్రభుత్వం వారు ఇప్పటికీ కూడా మేము బిల్‌ను గ్యారంటిగా మూవ్ చెస్తామని చెబుతున్నారు చాలా సంతోషం ఆ బిల్లు స్వరూపంలో చాలా మార్పులు చేయాలి దానియొక్క వివరాలు కూడా నెను ఇచ్చాను ఏమైనా ప్రభుత్వం వారు ఏ తారీఖున మూవ్ చెస్తారో చెబితే అప్పుడు నా బిల్‌ను ఉపసంహరించుకొంటాను లేనట్లయితే మూవ్ చేసేవరకూ ఇది అట్లానే ఉంటుందని మనవి చేస్తున్నాను

డాక్టర్ పి వెంకటరత్నయ్య - అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఈరోజు ఈ బిల్లును ప్రతిపాదించాలని కోరటం జరిగింది ప్రభుత్వం దీని విషయం వివరంగా పరిగణించి ఈ శాసనసభకు ర్యాగింగ్ నిరోధ బిల్‌ను తీసుకువస్తుంది స్పీకర్ గారికి దీనిని ఒక మూడు రోజుల ముందే సబ్‌మిట్ చేయటం జరిగింది స్పీకర్‌గారు 2, 3 రోజులలో ఈ ర్యాగింగ్ నిరోధక బిల్లును తీసుకువస్తామన్నారు ప్రభుత్వం ఈ బిల్లు తీసుకువస్తే సంతోషంతో తప్పక విత్‌డ్రా

చేసుకుంటామన్నారు వారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను వీరైతే ఈ రోజు విత్‌డ్రా చేసుకుంటె సభ్యులను వారియొక్క పెద్దతనాన్ని గౌరవంగా తీసుకుంటామని ఈ సభకు, గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ - ప్రభుత్వం వారు నా బిల్ ఆధారంగా ఈ బిల్‌ను తీసుకురావటం నాకు సంతోషంగా ఉంది బిల్ విషయంలో ఒక ప్రికాషన్ మాత్రం తీసుకోవలసి వుంటుంది బిల్స్ చాలా ఉన్నాయి కొన్ని అమలు జరగటంలేదు ఇది అమలు జరపటం కోసం ప్రొసీజర్ ఒనెది బిల్‌లో రావాలి రెస్పాన్సిబిలిటి ఉండాలి వైస్ ఛాన్సలర్ ఇండిపెండెంట్ అసోసియేషన్ కాబట్టి బిల్ బిల్ లాగానే ఉంటుంది కార్యక్రమాలు సాగిపోతుంటాయి కావున దీనికి వైస్ ఛాన్సలర్స్‌ను అన్సరబుల్‌గా చెయాలి బిల్‌లో స్పెసిఫిక్‌గా యాక్షన్ తీసుకోవటానికి ప్రొసీజర్ ఎడాప్ట్ చేయకపోతె బిల్ వచ్చినా ప్రయోజనం లేదు ఈ కాషన్‌తోటి బిల్ మూవ్ చేస్తున్నందుకు ధన్యవాదాలు చెబుతున్నాను Sir, I beg to move that leave be granted to withdraw the Andhra Pradesh Prevention of Ragging in Educational Institutions and Public Places Bill 1996

**Mr Deputy Speaker** - Motion moved

The Question is

That leave be granted to withdraw the Andhra Pradesh Prevention of Ragging in Educational Institutions and Public Places Bill, 1966

(Pause)

Motion was adopted and the Non-official Bill was withdrawn

(ఉపసంహరించుకొబడినది)

(Smt K Prathibha Bharathi -Pannel Chair person in the Chair)

(2) 1996 ఆంధ్రప్రదెశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

శ్రీ కె సుబ్బరాజు - అధ్యక్షా, ప్రైవేటు మెంబర్స్ బిల్లుకు సంబంధించి ప్రజల చేత ఎన్నుకోబడిన మేయర్లకు అధికారాలు కల్పించాలనె ఉద్దేశంతో ప్రవేశపెట్టబడిన బిల్లు ఇది ఈ బిల్లును అన్ని పక్షాల సభ్యులు ఆలోచించి, చర్చించి ఒక సమగ్రమయిన రూపాన్ని ఇవ్వవలసిన అవసరముందని మీ ద్వారా మనవి చెస్తున్నాను

మన రాష్ట్రానికి సంబంధించి మెయర్లు లక్షలాది ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడేవారు గతంలో కార్పొరేటర్ల చేత ఎన్నుకోబడేవారు అప్పుడు ఒక రకమైన అధికారాలుండేవి 1955వ సంవత్సరంలో చేపట్టిన చట్టాలకు అనుగుణంగా రూపొందించినప్పటి అధికారాలు ఈనాడు ఎన్ని పరిస్థితులు మారినప్పటికీ వారి అధికారాల విషయంలో ఎటువంటి మార్పులు చేయకుండా ఉన్నటువంటి పరిస్థితుల్లో లక్షలాది ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడినప్పటికీ వారికి

సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో, గ్రామ సర్పంచ్ లేదా మండల ప్రెసిడెంట్ లేదా ఇతరులకు ఉన్నటువంటి కనీస అధికారాలు కూడా లేని పరిస్థితుల్లో ప్రవేశపెట్టబడిన ఈ బిల్లుకు రెండు మూడు సవరణలు చేయవలసిన అవసరమున్నది మేయర్లకు ఉన్న అధికారాల కంటె కమిషనర్లకు అధికంగా అధికారాలు కట్టబెట్టాలనే సాంప్రదాయం కొనసాగుతున్నది ఇది చాలా అప్రజాస్వామికమైన విషయం ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులున్నచోట అధికారులు పెత్తనం చెలాయించే దుష్ట సాంప్రదాయం ఈ రాష్ట్రంలో కొనసాగడం సరియైనది కాదని నా ప్రధాన ఉద్దేశం గతంలో కమిషనర్లకు కార్పొరేషన్‌లో కేవలం రెండు లక్షల రూపాయల వరకు పనులు మంజూరు చేసే అధికారాన్ని కల్పించి, ఎన్నుకోబడిన స్థాయి సంఘానికి అధికారం లేకుండా చేయడం జరిగింది అందువల్ల ఏ పనైనా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులతో నిమిత్తం లేకుండా, కమిషనర్ ఎవరితో కూడా సంప్రదించకుండా మంజూరు చేసి కేవలం సమాచార నిమిత్తం స్థాయి సంఘం ముందు పెట్టడం వంటి దౌర్భాగ్యకరమైన పరిస్థితి కొనసాగుతున్నది దానిమీద రాష్ట్రవ్యాప్తంగా మెయర్లు ఆందోళన చేసిన తరువాత దానిని పదిలక్షల రూపాయలకు కుదించడం జరిగింది దానిని రెండు లక్షల రూపాయల వరకు మాత్రమే కమిషనర్లకు అధికారమిచ్చి మిగతా మొత్తానికి స్థాయి సంఘానికి అధికారమివ్వవలసిన అవసరం ఉన్నది మేయర్లకు కనీసం ఒక రూపాయి కూడా మంజూరు చేసే అధికారం లెదు కాని ప్రజలు కోరితే ఏ ప్రాంతంలోనైనా లైట్లు వెయించాలన్నా, రోడ్డు రిపేరు చేయించాలన్నా, ఏ చిన్న పని చేయించాలన్నా ఇతరుల మీద ఆధారపడవల్సి వస్తున్నందున కనీసం రెండు లక్షల రూపాయల వరకు మంజూరు చెసె అధికారమివ్వాలి మేయర్లకు 50వేల రూపాయల వరకు మంజూరు చేయగలిగే అధికార మిచ్చారు కాని ఆ 50వెలను కూడా ఎంతో అత్యవసరమైనదనే అభిప్రాయం ఉంటే మంజూరు చేయవచ్చును అత్యవసరమైనదని నిర్ణయించేవారు ఎవరంటే మళ్లీ కమిషనరో లెక ఇంకెవరో ఆ ఉత్తర్వు సమగ్రంగా లేనందువల్ల దానిని సవరించవలసిన అవసరముంది మెయర్లకు కనీసం రెండు లక్షల రూపాయల వరకు మంజూరు చేసే అధికారమివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను

మేయర్లకు ఆర్థికపరమైన అధికారాలు లేవు అధికారపరమైన అధికారాలు లేవు చివరికి కౌన్సిల్‌ను సమావెశపరచే అధికారం కూడా లేదు కౌన్సిల్‌ను అత్యవసరంగా సమావేశపరచాలంటే ఎనిమిది మంది స్థాయి సంఘ సభ్యులు సంతకం పెడితె తప్ప మేయర్‌కు ఆ అవకాశం లేదు కాబట్టి దీనిని కూడా సవరించి అత్యవసర పరిస్థితులలో కౌన్సిల్‌ను సమావేశపరిచే అధికారం మేయర్లకు ఇవ్వాలి

ఎన్నుకోబడిన స్థాయి సంఘ సభ్యులకు కూడా అధికారాలు లెని పరిస్థితి ఉన్నది 20 లక్షల రూపాయల వరకు కమిషనర్లే మంజూరు చేసె పరిస్థితుల్లో 50 లక్షల వరకు మంజూరు చేసే అవకాశం స్థాయి సంఘానికున్నా, స్థాయి సంఘము వరకు రాకుండా అన్ని కమిషనర్ స్థాయిలోనే చేసుకోగలుగుతున్నారు కాబట్టి స్థాయి సంఘ సభ్యులకు కూడా అధికారాలు పెంపొందించవలసిన అవసరమున్నది

సిబ్బంది అవినీతికరమైన పనులు చేసినప్పుడు వారిని అదుపుచేసె అధికారం మేయర్లకు లేదు కాబట్టి సిబ్బంది బదిలీలు, ప్రమోషన్లు, క్రమశిక్షణా చర్యలు వీటికి

సంబంధించి కమీషనర్లు ఏమి చేస్తే అదే అని కాకుండా ప్రజల చేత ఎన్నుకోబడిన మేయర్లకు కూడా విధిగా కల్పించాలని, ఈ మేరకు చట్టంలో తగిన సవరణలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను

తరువాత ఉత్తర ప్రత్యుత్తరాల విషయం నాకు తెలిసినంతవరకు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోని కార్పొరేషన్లలో ఉత్తర ప్రత్యుత్తరాలు మేయర్ల ద్వారానే జరుగుచున్నాయి కాని మన రాష్ట్రంలో అటువంటి పరిస్థితి లేదు అన్నీ కమీషనర్ల ద్వారా జరుగుతున్నాయి కౌన్సిల్ తీర్మానాలను ప్రభుత్వానికి నివేదించడంలోనూ, ప్రభుత్వానికి సమాధానాలు పంపడంలోను, కమీషనర్లు వాటిని వక్రీకరించడం జరుగుతున్నది కాబట్టి కరెస్పాండెన్స్ అనేది మేయర్ల ద్వారానే జరగాలని, ఈ మేరకు చట్టాన్ని సవరించాలని కోరుతున్నాను

అలాగే డిప్యూటీ మేయర్లకు సంబంధించినంతవరకు చట్టంలో ఏరకమైన అధికారం లేదు వాళ్లు కార్పొరేటర్ల చేత ఎన్నుకోబడిన వారైనప్పటికీ వారికి కూడా చట్ట ప్రకారం ఐదు సంవత్సరాలకు సవరించాలి

ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని కార్పొరేషన్లను దృష్టిలో పెట్టుకొని విశ్వాసమో లేక ఇంకొకటో తెలియజేయాలన్నా, దాని మీద ఏదైనా చెయాలన్నా అవకాశం లేదు దానికి కూడా 10 మంది సభ్యులు ఒక నోటీసు ఇస్తూ, ఒక సమావేశాన్ని ఏర్పాటు చెసి దానిని చర్చించిన తరువాత ప్రవేశపెట్టడానికి అవకాశముండాలి హాజరైన వారిలో మూడింట రెండువంతులు కనుక ఆమోదిస్తేనే విశ్వాసతీర్మానం నెగ్గె విధంగా కొత్త ప్రతిపాదన చేయవలసిన అవసరముంది

ఇంకొక విషయం తమ దృష్టికి తీసుకుని రావలసి వుంది అదేమంటే మున్సిపల్ ఛైర్మన్‌లు కూడా వారి అధికారాల విషయంలో గతంలోనూ, ఇప్పుడు కూడా ఆందోళన చేస్తున్నారు కాబట్టి ఇకనైనా మున్సిపల్ ఛైర్మెన్‌లకు కనీస అధికారాలు కల్పించవలసిందిగా మనవి చేస్తున్నాను ఇక్కడ ఒక ఆక్షేపణ బహిరంగంగా తీసుకొస్తున్నాను ఇది చాలా ప్రధానమైనది ప్రభుత్వం అధికారుల మీద ఏ విధంగా ఆధారపడిందో తెలియజేయడానికి ఒక ప్రత్యక్ష నిదర్శనంగా ఒక ప్రభుత్వ ఉత్తర్వును ఉదహరించదలచుకున్నాను ఇది ప్రభుత్వానికి కూడా కనువిప్పు కావాలి అధ్యక్షుల అధికారాలు, అధికారుల అధికారాలు ఏ విధంగా ఉన్నాయో చెప్పడం కోసం జి ఓ నెం 924, తేది 19 2 97ను పేర్కొంటున్నారు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించి ఇచ్చిన జి ఓ అది ఎక్కడైనా ఎలెక్టెడ్ బాడీ ఉన్నచోట కమీషనర్ ఉంటాడు స్పెషల్ ఆఫీసర్ అనే పదం వాడరు చట్ట ప్రకారం వాడకూడదు కాని విజయవాడలో ఎలెక్టెడ్ బాడీ అయిన కార్పొరేషన్ ఉంది అది పనిచేస్తున్నది కాని ఆ జి ఓ లో అనాలోచితంగా కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్‌గా మెన్షన్ చేయడం సిగ్గుపడవలసిన విషయం ఇటువంటి సాంప్రదాయం ఎలెక్టెడ్ బాడీ లేనిచోట్ల ఉంటుంది అంటే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గాని, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్‌లోగాని ఎలెక్టెడ్ బాడీస్ లేవు కాబట్టి అక్కడి కమీషనర్లను స్పెషల్ ఆఫీసర్లుగా వ్యవహరించవచ్చును ఇటువంటి వాటిని ప్రభుత్వం అధికారుల మీద వదిలిపెట్టి ప్రేక్షకపాత్ర వహిస్తోంది ఏరకంగా ఉండాలో చెప్పడం కోసం,

ప్రభుత్వం అధికారులకు అధికారాలు ఏ విధంగా ధారాదత్తం చేస్తున్నదో చెప్పడంకోసం నేను 12 50 మ॥ దీనిని తెలియచేస్తున్నాను ఈ జి ఓ ను తమద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను ఈ విషయంలో వెంటనే స్పందించి ఈ జి ఓ జారీ చేయడంలో జరిగిన లోటుపాట్లు మళ్ళీ భవిష్యత్‌లో జరగకుండా చర్యలు తీసుకోవాలి ఈ విధంగా అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లు జి ఓ లను జారీ చేసే సంస్కృతికి స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను మేయర్లకు సంబంధించి ప్రతిపాదించిన ఈ బిల్లు ప్రజాస్వామ్యాన్ని గౌరవించే విధంగా వుండడం వల్ల ఇది అందరికీ ఉపయోగకరంగా వుంటుంది కాబట్టి గౌరవ సభ్యులందరూ కూడా యధావిధిగా ఈ బిల్లును బలపరచాలని కోరుతూ నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను

శ్రీ ఎం ఏ గఫూర్ (కర్నూల్) - అధ్యక్షా, ప్రభుత్వమే స్పందించి మరింత మెరుగైన పద్ధతిలో కాంప్రెహెన్సివ్ బిల్లు రూపంలో ఇంతకుముందు ఎప్పుడో తెచ్చి చేయవలసివుంది అయితే ప్రభుత్వం యొక్క ఫెయిల్యూర్ వుంది కాబట్టి, ప్రైవేటు మెంబర్స్‌గా సుబ్బారాజుగారు ఇతర సభ్యులు స్పందించి సభ ముందుకు తీసుకురావలసిన అవసరం ఏర్పడింది మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు ప్రజల కష్టసుఖాలు బాధలు బాగా తెలుసు కాబట్టి స్థానిక సంస్థలను ప్రజాప్రతినిధుల ద్వారా మెరుగైన పద్ధతిలో పరిపాలనా చెయాలనే ఉద్దేశంతో మనం పంచాయతీరాజ్ వ్యవస్థగానీ మున్సిపాలిటీస్ కార్పొరేషన్స్‌గాని ఈ విధంగా ఏర్పాటు చేసుకున్నాం అయితే కార్పొరేషన్ యాక్ట్ వచ్చి ఇంతకాలం తర్వాత కూడా మనం ఈరోజు ప్రజాప్రతినిధుల చేతి కాకుండా ప్రజా ప్రతినిధులు ఏమి చెప్పినా కూడా కమిషనర్‌గారు తన ఇష్టం వచ్చినట్లు పరిపాలించవచ్చు అనే చట్టాన్ని ఇంతవరకు మోస్తూ వస్తున్నాం ఇది చాలా అన్యాయమయినటువంటి విధానం కాబట్టి దాన్ని సవరించవలసిన అవసరం వచ్చింది మా కర్నూలు కార్పొరేషన్ సమస్య నా అనుభవంతో చెబుతున్నాను ఈరోజు పరిస్థితి ఎలా వుందంటే, కమిషనర్‌గారు రాజూ ప్రజాప్రతినిధులు ఎప్పుడో నెలకు ఒకసారి కలిసి వాళ్ల ఆవేదన, బాధలు చెప్పుకుంటే ఆయన పరిష్కారం చేయవచ్చు, చేయకపోవచ్చు కమిషనర్‌గారి ఇష్టం మీద ఆధారపడి వుంటుంది కార్పొరేషన్ల తీర్మానాలకు ఎటువంటి సాంక్షన్ లెనట్టి పరిస్థితి ఈనాడు ఏర్పడింది ఎందుకంటె 20 లక్షలకు పైగా వున్నటువంటి పనులు మాత్రమే స్థాయీసంఘం చేయవచ్చు అంతకులోపు వున్న పనులకు కమిషనర్‌గారు సాంక్షన్ చేయవచ్చు, చేయకపోవచ్చు కమిషనర్‌గారి ఇష్టం ఈ విధంగా లోకల్‌బాడీ వున్నప్పుడు, ఆ లోకల్‌బాడీ అంతా కూర్చొని చర్చించడం కష్టం అనె ఉద్దేశంతో స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేశారు చట్టంలో ఆ ప్రొవిజన్ ఉంది స్టాండింగ్ కమిటీ వున్నప్పుడు అదైనా గైడ్ చేయాలి, లేదా జనరల్ బాడీ ఆఫ్ ది కార్పొరేషన్ అయినా చర్చించి గైడ్ చేయాలి వారెవ్వరూ గైడ్ చేయకుండా కమిషనర్ తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించవచ్చు అనె పద్ధతిని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏవిధంగా అంగీకరించాలో అర్థం కావడంలేదు కమిషనర్స్ ఎఫీషియంట్స్ కావచ్చు వారి సామర్థ్యాన్ని ఎవరు శంకించవలసిన అవసరం లేదు ఎవరి ఆధిపత్యంలో లోకల్‌బాడీ పని చేయాలంటే, ప్రజా ప్రతినిధుల ఆధిపత్యంలో అవి పని చేయాలి అంతే తప్ప ఒక ప్రభుత్వ అధికారి చేతిలో వుండడం అనేది అప్రజాస్వామికం దీన్ని సవరించవలసిన అవసరం వుంది ఒక మెయర్ ఎన్నిక కావాలంటె, ఒక నగరంలో వుండే

ప్రజలందరూ కూడా తమ విలువైన ఓటును వేసి మేయర్‌ను ఎన్నుకుంటారు మేయర్ యొక్క అధికారాల ముందు కమిషనర్ పని చేయాలే తప్ప, ఈరోజు పరిస్థితి వుంది ప్రజా ప్రతినిధికి, ఒక ప్రభుత్వ అధికారికి మధ్య వైరం ఏర్పడితే, ప్రభుత్వ అధికారే చెల్లుబాటు అయ్యే పరిస్థితి ఈనాడు వుంది ఇది చాలా అన్యాయం కమిషనర్ మేయర్‌కు బాధ్యులుగా వుండి లోకల్‌బాడీలు కూడా మేయర్‌కు బాధ్యతగా యుండి, ఏమయినా ఈ విషయంలో మేయర్‌తో వివాదం వస్తే, జనరల్‌బాడీకు పోవచ్చు, లేకపోతే స్టాండింగ్ కమిటీకు పోవచ్చు ఆ విధంగా చట్టాన్ని సవరించి, లోకల్‌బాడీ పరిధిలో అధికారులు పనిచేసే పద్ధతిలో ఈ చట్టాన్ని సవరించాలని ఉద్దేశింపబడిందో, దాన్ని మేము బలపరుస్తున్నాం

అధికార్ల మంచి చెడ్డలు, వారి వ్యక్తిగత విషయాలు ఇక్కడ అవసరం లేదు ఎవరు బెటర్ జడ్జెస్ అవుతారు అంటే, లోకల్ కార్పొరేటర్స్ జడ్జెస్ అవుతారే తప్ప అధికారులు కారు పని శాంక్షనింగ్ అథారిటీ కూడా కమిషనర్ చేతిలో కాకుండా, స్థాయీసంఘం లేదా జనరల్ బాడీకు వుండాలి మేయర్‌కు ఇంతకుముందు అధికారాలు ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వలేదు 50వేల రూపాయలేవో ఇస్తామన్నారు అది సరిపోదు కాబట్టి గవర్నమెంట్ దీన్ని సవరించవలసిన అవసరం ఉంది

ఇకపోతే అధ్యక్షా, ఈ డిప్యూటి మేయర్‌కు సంబంధించిన విషయంలో కూడా ఇంతవరకు చట్టం ఏమీ లేదు అయితే సుబ్బరాజు గారు ఆలోచించి ఒక సవరణ చెప్పారు ఒకసారి నో కాన్ఫిడెన్స్ మోషన్ వచ్చిన తర్వాత, ఒక సంవత్సరం కాలం పాటు (దీంట్లో ఇటువంటి పీరియడ్ లేదు కాబట్టి) ప్రతినెలా, రెండు నెలలకు నో కాన్ఫిడెన్స్ మోషన్ అనేటటువంటి పద్ధతిలో యిది పోయేటటువంటి ప్రమాదం వుంది కాబట్టి దీన్ని కూడా జాగ్రత్తగా అధ్యయనం చేసి, సవరించవలసిన అవసరం వుంది ఈ బిల్లును ఈ కండిషన్స్‌తో నేను బలపరుస్తూ, దీన్ని ప్రభుత్వం ఆమోదించి చట్టబద్ధమైన అధికారాలను ప్రజాప్రతినిధులను కల్పించాలని, అధికారులు ప్రజాప్రతినిధులకు బాధ్యులని, ప్రజాప్రతినిధులు ప్రజలకు బాధ్యులనే డెమోక్రటిక్ ప్రిన్సిపుల్ ఏదయితే ఉందో, ప్రభుత్వం దాన్ని అంగీకరించి, ఇప్పటికైనా ఈ చట్టాన్ని సవరించాలని కోరుతున్నాను

శ్రీ జి ఎం ఎన్ వి ప్రసాద్ (తాడికొండ):- అధ్యక్షా, ఈరోజు సుబ్బరాజుగారు ప్రతిపాదించినటువంటి బిల్లు మన ప్రజాస్వామ్య పద్ధతిలో, ప్రజాస్వామ్యాన్ని గౌరవించే విధంగా ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి ఒక పెద్ద కార్పొరేట్ బాడీలో (ఇది పంచాయతీ లాగా చిన్నది కాదు) పట్టణాలలో లక్షలాది మంది ప్రజలచేత ఎన్నుకోబడిన ఒక మేయర్‌కు వారికి వుండేటటువంటి స్వేచ్ఛను, అలాగే ప్రజల యొక్క ఆశయాలకు ప్రతిబింబించే విధంగా తీసుకోవలసిన నిర్ణయాలను పరిమితం చేసి ఒక కమిషనర్‌కు ఎక్కువ అధికారాలు ధారాదత్తం చేయడం ప్రజాస్వామ్యంలో ఇది చాలా విచారించదగ్గ విషయం అంతేకాకుండా డబ్బు ఖర్చు పెట్టే విషయంలో, ప్రజల నుంచి వచ్చే పన్నులు, ప్రభుత్వం ఇచ్చే నిధులు అవసరమయిన చోట ఖర్చు పెట్టడం, ఎక్కడ అవసరం అయితె అక్కడ ఖర్చు పెట్టడానికి నిర్ణయాలు తీసుకోవాలి అలాకాకుండా, 20 లక్షల వరకు కమిషనర్‌గారు స్వంతంగా ఖర్చు పెట్టుకునేటటువంటి పద్ధతి

వుంటే (20 లక్షలు అంటే నియోజకవర్గం అభివృద్ధికి ఇచ్చే మొత్తంలో సగం), లోకల్ బాడీలను, స్థాయీ సంఘాలను ప్రక్కన పెట్టి, ఆయన స్వంతంగా ఖర్చు పెట్టుకునే పద్ధతి మంచిది కాదు ఎప్పుడైనా ఎమర్జెన్సీ వచ్చినప్పుడు స్థాయీ సంఘాలు, లోకల్‌బాడీలు కమిషనర్‌గారికి చెప్పడం వాస్తవం 2 లక్షలు 3 లక్షలు అధికారులే ఇచ్చి అక్కడ వున్నటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థను, పరిస్థితులను వక్రీకరిద్దడం జరుగుతోంది ఏదేమయినప్పటికీ కార్పొరేషన్ల పరువు ప్రతిష్టలను,
100 మ॥ వాటి ప్రాముఖ్యతను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది ఈ రోజున మనం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులం, ఇక్కడ మనం కూర్చుని బడ్జెట్ ఎలా వుండాలి మొదలైన విషయాల గురించి చర్చిస్తున్నాం అలాంటప్పుడు కార్పొరేషన్లలో ఎన్నుకోబడిన వారికి ఎలాంటి అధికారాలు లేకుండా అధికారాలన్నింటినీ ఒక అధికారికి ఇవ్వడం ప్రజాస్వామ్య పద్ధతి కాదు అందువల్ల ప్రభుత్వం కూడా జాగ్రత్తగా ఆలోచించి ప్రజాస్వామ్య పద్ధతులలో ప్రజా ప్రతినిధులకు మేయర్‌లకు సరైన అధికారాలు కల్పిస్తూ కమిషనర్ యొక్క అధికారాలను పరిమితం చేస్తూ ప్రవేశపెట్టిన ఈ బిల్లును ప్రైవేటు బిల్లు అన్న భావంతో చూడకుండా ఆమోదించాలి లేక ప్రభుత్వమే ఇలాంటి బిల్లును తేవడానికి ప్రయత్నం చెయాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎస్ వరదరాజులురెడ్డి - అధ్యక్షా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు ఏ శాఖలోనైనా సర్వాధికారాలు వుండాలన్నది మనందరి అభిప్రాయం అలాంటి పరిస్థితులలో మేయర్స్‌కు, కార్పొరేటర్స్‌కు కొన్ని పరిమితమైన అధికారాలు మాత్రమే ఇచ్చి, కమిషనర్లకు ఎక్కువ అధికారాలు ఇవ్వడం వల్ల ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు ప్రజలకు న్యాయం చేయలేని పరిస్థితులలో ఈ వ్యవస్థ వుంటుందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను అంతేకాదు ఎన్నికల సమయంలో మనం ప్రజల వద్దకు పోయినప్పుడు ప్రజలు మంచినీటి సమస్య గురించిగానీ, విద్యుచ్ఛక్తి సమస్య గురించి గాని - ఇలా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి మన దృష్టికి తెస్తుంటారు ఆ సమస్యలను పరిష్కరించడానికి మనం ఎన్నో రకాలుగా హామీలు ఇస్తుంటాం అలాంటప్పుడు మేయర్స్‌కు, కార్పొరేటర్స్‌కు ప్రజలకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేసే పూర్తి అధికారం కల్పించాలని కోరుతున్నాను అంతేకాదు, ప్రజలు ఏదైనా అభివృద్ధి కార్యక్రమాల గురించి రిప్రజెంట్ చేయడానికి మేయర్‌ను ఆఫీసులో కలిసినప్పుడు వారికి తగినన్ని అధికారాలు లేక నిస్సహాయ పరిస్థితిలో వున్నప్పుడు ప్రజలు కమిషనర్‌ను కలిస్తే అది ప్రజా ప్రతినిధులను అగౌరవపరిచినట్టుగానే వుంటుందని మనవి చేస్తున్నాను అందువల్ల కమీషనర్లకు పరిమితమైన అధికారాలు మాత్రమే ఉండాలనే మనవి చేస్తున్నాను అంతేకాదు, ప్రజలు ప్రజా ప్రతినిధులను కలిసినంత సులభంగా కమిషనర్లను కలిసి తమ ఇబ్బందులను గురించి చెప్పుకునే వీలుండదు పైగా ఈ అధికారులు శాశ్వతంగా ఒకచోట వుండరు కొన్ని రోజులు ఒకచోట పనిచేసి ఇంకోచోటికి ట్రాన్స్‌ఫర్ అయిపోతుంటారు కాబట్టి ప్రజల సమస్యల పట్ల ప్రజా ప్రతినిధులకున్నంత ఆసక్తి వారికి వుండదు, ప్రజల సమస్యలను తీర్చకపోయినా వారి ఉద్యోగాలు పోవు కాబట్టి వారు డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ మీద అంత శ్రద్ధ చూపరు ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మేయర్లకు కార్పొరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు కౌన్సిలర్లకు ప్రభుత్వం తగినన్ని అధికారాలు కల్పించాలని మీద్వారా కోరుతున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ - ఈ బిల్లును యాక్సెప్ట్ చేయండి

శ్రీ పి సత్యనారాయణ మూర్తి - అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంలో పేర్కొన్న అంశాలు ఎవైతే ఉన్నాయో అలాంటి కొన్ని అధికారాలను మేయర్స్‌కు కల్పిస్తూ గతంలో ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది వారు సెక్షన్ 90-ఎలో కార్పొరేషన్లను తనిఖీ చేసే అధికారం అడిగారు గవర్నమెంట్ మెమో నెం 1817/ఎలక్షన్/91-1 డెటెడ్ 12 9 96లో ఆ అధికారాలను ఇవ్వడం జరిగింది అలాగే అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసే అధికారం మేయర్లకు ఉండాలన్నారు 88(హెచ్)లో సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చునని గతంలోనే చట్టంలో పొందుపరచడం జరిగింది అదేవిధంగా వారు క్రమశిక్షణా చర్యలు తీసుకొనే అధికారం వుండాలని అన్నారు గవర్నమెంట్ మెమో నెం 1817/ఎలక్షన్/96-1, డెటెడ్ 12 9 96ను జారి చేసిన విషయాన్ని ఇంతకుముందు చెప్పాను గతంలోనే ఇది చట్టంలో వుంది అదేవిధంగా 28 12 81న జి ఓ ఎం ఎస్ నెం 1368ను జారీ చేయడం జరిగింది గతంలో సవరణ కూడా చేశారు ఎల్ డి సి కేడర్ ఉద్యోగుల వరకు కమిషనర్ స్థాయిలోనూ, యు డి సి స్థాయి ఉద్యోగుల వరకు స్టాండింగ్ కమిటీ స్థాయిలోనూ, సూపరింటెండెంట్ స్థాయివరకు కార్పొరేషన్ స్థాయిలోనూ సూపరింటెండెంట్‌పై కెడర్ ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వ స్థాయిలోనూ క్రమశిక్షణా చర్యలు తీసుకొనే అధికారాలకు సంబంధించిన ఉత్తర్వులు గతంలోనే ఇవ్వడం జరిగింది అదేవిధంగా అత్యవసర పరిస్థితులలో రెండు లక్షల రూపాయల పనుల వరకు మంజూరు చేసుకొనే అధికారం మేయర్లకు వుండాలన్నారు 50వేల రూపాయల విలువైన పనులవరకు శాంక్షన్ చెయవచ్చునని ఆ అధికారాన్ని మేయర్లకు కల్పిస్తూ 3 10 96న గవర్నమెంట్ మెమో నెం 2351/ఎలక్షన్స్/96-1ను జారి చేయడం జరిగింది అట్లాగే సెక్షన్ 90(బి)-డిప్యూటీ మేయర్స్‌పై అవిశ్వాస తీర్మానాన్ని పెట్టే అధికారం కావాలని కోరారు వారు విజయవాడ గురించి అడిగారు అయితే అందుకు భిన్నంగా వైజాగ్‌కు సంబంధించినవారు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది అందువల్ల ఈ విషయాలను ప్రభుత్వం పరిశీలిస్తుంది సుబ్బరాజుగారు వారి తీర్మానంలో అనేక అంశాల గురించి కోరారు వాటి గురించి ప్రభుత్వం సానుభూతితో ఉంది కొన్ని పనులకు వార్డ్ కమిటీలు మంజూరు చేసే విషయంలోగాని, వాటర్ పైప్‌లైన్ సర్వీసెస్ ఏర్పాటు చేసే విషయంలోగాని, తదితర విషయాలలో గాని ప్రభుత్వమే ముందుకు వచ్చి చట్టం తేవాలనే అభిప్రాయంతో ఉంది కాబట్టి ఈ రెజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకోవాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను సారీ ప్రైవేటు బిల్లు ఇది, దీనిని విత్‌డ్రా చెసుకోవాలని కోరుతున్నాను

శ్రీ కె సుబ్బరాజు - అధ్యక్షా ఇది అనధికార తీర్మానం కాదు, అనధికార బిల్లు ఇది ఇది కేవలం విజయవాడకు పరిమితమైన బిల్లు కాదు అన్ని కార్పొరేషన్ల మేయర్లు, ముఖ్యమంత్రిగారు, మాజీ మున్సిపల్ శాఖామాత్యులు మొదలైన వారంతా కూర్చున్నప్పుడు వ్యక్తపరచిన అభిప్రాయాలు ఇందులో ఇమిడివున్నాయని మనవి చేస్తున్నాను, అదేవిధంగా గౌరవ మంత్రిగారు చెప్పినదానిలో కొంచెం పరిశీలన అవసరమని మనవి చెస్తున్నాను వాస్తవానికి దూరంగా వున్న కొన్ని విషయాలు వున్నాయి. అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి సెక్షన్ 88-హెచ్ ప్రకారం మేయరుగారికి

1 10 మ॥ అధికారం ఉందని వారు అన్నారు. అత్యవసర సమావేశం మేయర్ ఏర్పాటు చేసే అవకాశం లేదు 8 మంది స్థాయీ సంఘ సభ్యులు కోరితే తప్ప, సమావేశం ఏర్పాటు

చెయ్యడానికి లేదు అది మనవి చేస్తున్నాను అట్లాగే ఇంతకుముందు మేయర్స్‌కి, లేదా ఎలెక్టెడ్ బాడీకి ఎల్ డి సి వరకు ఒక కేటగిరీ, యు డి సి వరకు ఒక కెటగిరీ, సూపరింటెండెంట్ అయితే కార్పొరేషన్‌కి ఈ రకంగా అవకాశాలు ఇచ్చామని అన్నారు వాటి గురించి అడగలేదు అవి అప్పాయింట్‌మెంట్స్ అవి అవసరం లేదు కనీసమైన హక్కులు ఎన్నికైన వారికి ఉండాలనే తప్ప అప్పాయింట్‌మెంట్స్ గురించి అడుగలేదు మేము అడిగింది, ఎన్నికయిన మెయర్స్‌కు ఒక డిపార్ట్‌మెంట్‌లో అవినీతి జరిగితే, గుమాస్తా ఎమయినా చెప్తే అడిగేందుకు లేదు ఏ కమిషనర్‌కో, గవర్నమెంటుకో చెప్పాలి అందువల్ల అటువంటి వారి మీద చెక్ ఉండడానికి, కొంత భయం ఉండడానికి అజమాయిషి కల్పించబడాలనేదే మా ఉద్దేశం మరొకసారి మంత్రిగారికి మనవి చేస్తున్నాను నేను అడిగిన దానిలో కరస్పాండెన్స్ త్రూ మేయర్ అనేది కావాలని ఒక్క పైసా ఖర్చు లేదు కమిషనర్ ఇష్టంగా ఉంది ఒక కమిషనర్ గురించి కాదు, రాష్ట్ర వ్యాప్తంగా దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నాను వారేం చెసినా, ఎలెక్టెడ్ బాడీకి తెలియకుండా ఉండే పరిస్థితిగా ఉంది కరస్పాండెన్స్ త్రూ మేయర్ ఉంటే బాగుంటుంది దీనికి పైసా ఖర్చు ఉండదు మన ప్రక్కన రాష్ట్రాలలో గత అన్ని మున్సిపాలిటిలలో ఉంది కర్నాటక, కేరళ, తమిళనాడు అన్ని చోట్ల అమలు చేస్తున్నారు అది అమలు చెయ్యాలి స్థాయీ సంఘాలకు సంబంధించిన పరిస్థితి చట్ట ప్రకారం వార్డ్ కమిటీల నుంచి ఐదుగురు అని ఉంది పదిమంది వార్డ్ సభ్యులు ఉంటె ఒకరు వార్డ్ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు ఈ వార్డ్ కమిటీ ఛైర్మన్లుగా ఉన్నవారు స్టాండింగ్ కమిటి మెంబర్స్‌గా ఉంటారు గతంలో కార్పొరెటర్స్ నుంచి ఉండేవారు వార్డ్ కమిటీ ఛైర్మన్ అయితే తప్ప స్టాండింగ్ కమిటీ సభ్యుడు కాలేడు ఇది అన్‌డెమొక్రటిక్ ప్రస్తుత్మ విధానాన్ని కొనసాగిస్తూనే, మరొక నలుగురికి ఎలెక్టెడ్ బాడీస్‌కి గెలిపించడం ద్వారా అన్ని కార్పొరెషన్స్‌కు డెమొక్రటిక్‌గా వెళ్లే అవకాశం ఉంటుంది 9 మంది స్టాండింగ్ కమిటీ మెంబర్స్ అనే దానిలో వార్డు కమిటిల ఛైర్మన్లు ఐదుగురే కాకుండా కార్పొరేటర్స్‌ని కూడా సభ్యులుగా ఉంచడానికి ఆమోదించడం మంచిది ఇక జి ఓ కు సంబంధించి చెబుతున్నారు అధికారులు ఏ రకమైన పద్ధతిలో దుర్వినియోగం చేస్తున్నారో, ఏ రకంగా జి ఓ లు వస్తున్నాయో అనే దాని మీద చెకప్ ఉండవలసిన అవసరం వుంది ఇటువంటి జి ఓ ఎందుకు వచ్చింది? భవిష్యత్‌లో రాకుండా జాగ్రత్త తీసుకుంటారా? మేమంతా కూడా సమగ్రంగా ఆలోచించాము నేను 12 సంవత్సరాలు కార్పొరేషన్‌లో అన్ని రకాల పదవులలో చేశాను అనుభవం కలిగినవారంగా చెబుతున్నాము ఆ విధంగా పెట్టాము ఇంకా కొన్ని ఉన్నాయి సమగ్ర బిల్లును, ప్రభుత్వం తరపున ప్రవేశపెడితే మాకు అభ్యంతరం లేదు పెట్టేట్లయితె ఎప్పటిలోగా పెడతారు? లెకపోతే ఇందులో అన్నీ సమగ్రంగా ఉన్నాయి కనుక గఫూర్‌గారు చెప్పినట్లు డిప్యూటీ మేయర్‌కి సర్టైన్ పీరియడ్ అని పెట్టి యధాతథంగా ఈ బిల్లు ఆమోదించడానికి ముందుకు వస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ కె బాపిరాజు - అధ్యక్షా, మేయర్స్‌కి ఒక ప్రజాప్రతినిధిగా మనం తగిన గౌరవాన్ని ఇవ్వలేకపోతున్నాము మనం సృష్టించుకున్న కాన్‌స్టిట్యూషన్‌పరంగా ఎలెక్టెడ్ మెంబర్స్‌ను గౌరవించలేకపోతున్నాము దురదృష్టం ఎప్పుడు వారిని మనం గౌరవించలెకపోతామో మనకు ప్రజాస్వామ్యంలో మనుగడ ఉండదు ఎవరు పవర్‌లోకి వచ్చినా వారి సంగతే తప్ప క్రింద వారి సంగతి పట్టించుకునే అలవాటు మనకు లెదు ఎవరయినా కానీ మెము కావచ్చు మీరు

కావచ్చు మూడోవారు ఎవరూ పెట్టరు ఇప్పుడు పెట్టే బిల్లులో ఎందుకు ఎలెక్టెడ్ మెంబర్స్‌ను వీక్ చేస్తున్నాము అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలి రు 20 లక్షల వరకూ కమిషనర్ గారు ఆర్డర్ ఇవ్వవచ్చు అని, రు 50వేల వరకు మేయర్‌కి అనీ రు 20 లక్షలు కాదు, రు 50లక్షల వరకూ స్టాండింగ్ కమిటీ ఇవ్వవచ్చని చెప్పి వ్యత్యాసం చూపే దానికంటే మేయర్‌కి తగిన గౌరవం ఇస్తే ధర్మంగా ఉంటుంది ఆ ప్లేస్‌లో నేను ఉంటే రోజుకు రు 50వేల వరకూ వంద సంతకాలు పెట్టించి రు 50 లక్షలు మేద్దును పెద్ద ఇబ్బందేంలేదు ఉన్న పవర్‌ని ఎక్స్‌ప్లాయిట్ చెయ్యకూడదు పవర్ గురించి అడగరాదు కానీ అడగకుండానే మన ప్రజాప్రతినిధులను గౌరవించవలసిన బాధ్యత మనకి ఉంది ఉదాహరణకి డా॥చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా తెలుగుదేశం ఎం ఎల్ ఏ కృష్ణబాబుగారు సభలో లేకుండా క్రింద ఉంటె, కృష్ణబాబుగారు సభలో కూర్చోవాలి అదర్‌వైజ్ ఐ విల్ క్యాన్సిల్, సభ జరగడానికి విలు లేదు అన్నారు అంత ఇంపార్టెన్స్ ఇచ్చారు చెన్నారెడ్డిగారి మృతి సందర్భంగా కండోలెన్స్ మీటింగ్‌లో స్పీకర్‌గారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా నేను అనుభవించాను వారు ఎంత విలువ ఇచ్చారో, అటువంటి విలువ ప్రజాస్వామ్యంలో అవసరం అని నొక్కి చెప్పారు ప్రజాస్వామ్యంలో ఎలెక్టెడ్ మెంబర్స్‌కు మాగ్జిమం గౌరవం ఇస్తేనే ప్రజాస్వామ్యం ఉంటుంది పునరాలోచించమని కోరుతున్నాను

చైర్‌పర్సన్ - మా నియోజకవర్గంలో ఒక ప్రోగ్రామ్ నాకు తెలియకుండానె జరిగిన సందర్భం ఉంది ఆ సమయంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి

శ్రీ కె బాపిరాజు - అటువంటి దౌర్జన్యం ఒక్కొక్కసారి కావచ్చు అన్ని చోట్లా ఉంటారు

శ్రీ పి అశోకగజపతిరాజు - అధ్యక్షా, చాలా సంతోషంగా ఉంది బాపిరాజుగారు ప్రత్యేకంగా నాన్ అఫీషియల్ బిల్లు మీద మాట్లాడారు వారు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉండగా నాన్ అఫీషియల్ రెజల్యూషన్ నాన్ అఫీషియల్ బిల్లు మీద చర్చించడానికి, చూడడానికి కూడా ఆస్కారం లేకుండా ఈ శాసనసభను అంత ప్రజాస్వామికంగా నడిపారు ఈరోజు వారు మాట్లాడటం చాలా సంతోషంగా ఉంది

శ్రీ ఎం ఆంజనేయులు (పెందుర్తి) - అధ్యక్షా, మంత్రిగారు క్రెడిట్‌గా ఒప్పుకుంటున్నట్లు ఉన్నారు ఈ బిల్లు 73 74 రాజ్యాంగ సవరణ వచ్చిన తరువాత - ఆ పద్ధతిలో మన చట్టం ఉండాలి బాపిరాజుగారు అంటే నాకు చాలా గౌరవం దురదృష్టం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అంతకు ముందు ఉండే ప్రజాస్వామిక సూత్రాల మీద ఉండే చాలా చట్టాలలో మార్పులు తెచ్చి, ప్రజాప్రతినిధులకు ఉండే హక్కులను హరించారు ఇది వాస్తవం వారు ఒప్పుకోవాలి మున్సిపల్ కార్పొరేషన్ కావచ్చు, యాక్ట్ కావచ్చు ఆ అధికారాలను తిరిగి రెస్టోర్ చెయ్యాలి ఇంకా విస్తృతం చేసే అవసరం ఉంది 73, 74 రాజ్యాంగ సవరణ పద్ధతిలో మన చట్టం ఉండాలి ఈ రోజున కార్పొరేషన్ చట్టం కానీ మున్సిపల్ యాక్ట్ కానీ దానికి అనుగుణంగా లేవు ఇంకా విస్తృతం చెయ్యాలనుకున్నప్పుడు, దానిలో కొన్ని ప్రపోజల్స్ చెయ్యబడినాయి అవి అభ్యంతరం లేకపోతే మీరు అంగీకరించవచ్చు ఎఫిషియెంట్‌గా, కాంప్రెహెన్సివ్‌గా, ఇంకా ప్రజాస్వామికంగా మేయర్స్‌కు, కార్పొరేటర్స్‌కు అధికారాలు ఇస్తామంటే మేము ఏమీ ఈ బిల్లునే పాస్ చెయ్యమని పట్టుపట్టడం లేదు ఇంకా ఏం చెయ్యబోతున్నారు మొన్న మెమో ఇచ్చారు

మేయర్‌కి రు 50వేలు అని చెప్పారు దానికి రైడర్ పెట్టారు ఏమంటే ఎమర్జెన్సీలో అని అన్నారు ఎమర్జెన్సీ అంటే పన్నెండు అర్థాలు తియ్యవచ్చు అది చెప్పడానికి పనికి వస్తుంది తప్ప ఇంకేం లేదు తరువాత జి ఓ తెచ్చామని మంత్రిగారు అంటున్నారు జి ఓ కి యాక్ట్‌కి సంబంధించి ఏదయినా కాంట్రాడిక్షన్ వస్తే సెక్షన్ స్టాండ్ అవుతుంది జి ఓ పోతుంది సెక్షన్‌కి ఈ రోజు గల చట్టంలో గల ప్రొవిజన్స్ రెస్ట్రిక్టివ్‌గా ఉండి, జి ఓ ఇచ్చినా కూడా ఆచరణలో ఉపయోగం లేకుండా పోతుంది జి ఓ ఇచ్చామంటే అర్థం లేదు ఇంకా ఎక్కువ డెమోక్రటిక్‌గా 73 74 రాజ్యాంగ సవరణకి అనుగుణంగా ప్రజాప్రతినిధులకి మరింత ప్రజాస్వామ్యయుతంగా మార్పు చేస్తామంటే మాకు అభ్యంతరం లెదు స్పెసిఫిక్‌గా టైం పెట్టండి ఎప్పుడు చేస్తారు? ఒకటి రెండు నెలలోగా చెయ్యాలి నిర్దిష్టమైన హామిని మంత్రిగారు ఇస్తే దీనిని ఉపసంహరించుకోవచ్చు లేకపోతే వారు కూడా స్వీకరిస్తే, ఏకగ్రీవంగా డిప్యూటీ మేయర్‌కి, మేయర్‌కి తేడా తప్పకుండా చూపాలి కనుక మేయర్ డైరెక్ట్ ఎన్నికల ద్వారా వస్తాడు కనుక, డిప్యూటి మెయర్‌ని కార్పొరేటర్స్ ఎన్నుకుంటారు ~~కనుక మేయర్‌కి నో~~ కాన్ఫిడెన్స్ మోషన్ తెచ్చే అవకాశం ఉండాలి నిర్దిష్టంగా టైం పెట్టి, ఆ పీరియడ్ అయిన తరువాత తీర్మానం పెట్టవచ్చు అనె రకంగా చెయ్యండి అది అవసరం కరస్పాండెన్స్ చాలా అవసరం కమిషనర్‌గారు గవర్నమెంటుతో చేసే కరస్పాండెన్స్ చాలా అవసరం కమిషనర్‌గారు గవర్నమెంటుతో చేసే కరస్పాండెన్స్ మేయర్‌కి ఎందుకు తెలియరాదు? డార్క్‌లో పెట్టడం ఎందుకు డెమాక్రటిక్‌గా ఉండాలి నిర్దిష్టమైన కాలంలో ఎప్పటిలోగా కాంప్రెహెన్సివ్‌గా యాక్ట్ తెస్తారు? అవసరమైన మార్పులతో తెస్తే అభ్యంతరం లేదు రాజ్యాంగ సవరణ చేసిన నాటినుంచి పర్పస్‌ఫుల్‌గా చట్టం ఉండాలి ఇప్పుడు ఉన్నది బాగా లేదు ప్రజాస్వామికంగా లేదు కొత్త చట్టం తెస్తామంటె, ఎప్పటిలోగా తెస్తారు? చెప్పండి

1-20 మ॥ శ్రీ ఎం అబ్దుల్‌గఫూర్ - అధ్యక్షా, వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి సమగ్రమైన పద్ధతిలో బిల్లు తెస్తామన్నారు ఒక మేయర్ అధికారాల వరకె గాకుండా ఎటూ సమగ్రమైన చట్టం తెస్తామని ప్రభుత్వం వైపు నుంచి చెబుతున్నారు కాబట్టి కార్పొరేషన్ విషయాలు కూడా కొంచెము ఆలోచించాలి కార్పొరేషన్లు చాలా దయనీయమైన పరిస్థితులలో వుంటున్నాయి అధికారాలు లేవు ప్రభుత్వం వైపు నుంచి చాతకపక్షులు లాగా ఎదురు చూడవలసిన పరిస్థితి వస్తుంది గ్రాంట్ ఎప్పుడు వస్తుందని ఎదురు చూడవలసిన పరిస్థితి వస్తుంది గ్రాంట్ వస్తే తప్ప ఉద్యోగుల జీతాలు చెల్లించలేని పరిస్థితులలో కార్పొరేషన్లు వున్నాయి దాని వలన పౌరులకు వసతి సౌకర్యాలు ఏమాత్రం చేయలెని నిస్సహాయ పరిస్థితులు కార్పొరేషన్‌లో వున్నాయి ప్రజల ఆగ్రహానికి గురికావలసి వస్తుంది కాబట్టి వాళ్లకు ఎక్కువ అధికారాలు కూడా కల్పించవలసిన అవసరం వున్నది స్థానిక సంస్థలు అనెవి లోకల్ గవర్నమెంట్‌లాగా ఫంక్షన్ కావాలంటే వాటికి చాలా విస్తృతమైన పద్ధతిలో అధికారాలు ఇవ్వాలి టెన్త్ ఫైనాన్స్ కమిషన్ అని చెబుతున్నారు ఇవన్నీ దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఆ శాఖ అధికారాలను కూడా పునర్ నిర్వచించి అధికారాలు ఎక్కువ చేసే పద్ధతిలో ఈ చట్టాన్ని తీసుకురావలసిన అవసరం వున్నది నెను తమ దృష్టికి తీసుకువస్తున్నాను కలకత్తాలో మేయర్‌ఇంగ్ కౌన్సిల్ అని వున్నది కలకత్తా కార్పొరేషన్ యొక్క ఫంక్షనింగ్‌ను ఉయచెసి స్టడీ చేయాలి చాలా ఎఫెక్టివ్‌గా ఫంక్షనింగ్ చేస్తున్నది అని వింటున్నాము అలాగె మహారాష్ట్ర గవర్నమెంట్ బొంబాయి,

నాగపూర్ కార్పొరేషన్లలో కూడా మేయర్ఇంగ్ కౌన్సిల్ సిస్టంను అడాప్ట్ చేశారని విన్నాను దయచేసి మన రాష్ట్రంలో కూడా ఈ మేయర్ఇంగ్ కౌన్సిల్ సిస్టాన్ని ఏర్పాటు చెయడంకొసం రాబోయే చట్టంలో ఇది కూడా ఒక సెక్షన్‌గా పెట్టండి అందులో ఆ ప్రొవిజన్ పెట్టండి ఆ ఎకంగా అధికారాలు కల్పించే పద్ధతిలో వచ్చే శాసనసభ సమావేశాల నాటికి సమగ్రమైన చట్టం తీసుకుని వస్తె మాకు ఎలాంటి అభ్యంతరం లేదు ప్రతిపక్షంవైపు నుంచి మిత్రపక్షం వైపు నుంచి ఏ పక్షం వైపు నుంచి అయినా మంచి సలహాలు గవర్నమెంటుకు ఇస్తున్నాం ప్రజా ప్రతినిధులను గౌరవించండి ప్రజాస్వామ్యాన్ని గౌరవించండి చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రి కంటె పవర్‌ఫుల్ అనే సిస్టమే ఊహించుకుంటే మనం ఈ రాష్ట్రంలో మేయర్ అనే వాడికంటె కమిషనర్ పవర్‌ఫుల్ అనే పద్ధతిలో క్రింద మీద అమలు చెస్తున్నారు ఇది ఎలా ప్రజాస్వామ్యం అవుతుంది? కాబట్టి మేము మంచి సలహాలు చెబుతున్నాము దానిని స్వీకరించండి లెదా సమగ్రమైన చట్టం తీసుకువస్తారా, వచ్చే శాసనసభ సమావేశం నాటికి ఈ సూచనలనన్నిటినీ దృష్టిలో పెట్టుకొని, శాఖకు అధికారాలు ఇచ్చే పద్ధతిలో చట్టం తీసుకువస్తె మాకు ఎలాంటి అభ్యంతరం లెదు

శ్రీ వి సత్యనారాయణ మూర్తి - అధ్యక్షా, నెను ఇందాకే చెప్పాను ప్రైవెటు బిల్లుపైన ప్రభుత్వం సానుభూతితో వున్నది ఇందాక గౌరవ సభ్యులు ఆంజనెయులుగారు చెప్పారు దీనిని ఇంకా సమగ్రంగా తిసుకురావలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నది ఇందులో కూడా గతంలో ఇచ్చిన జి ఓ లను యాక్ట్‌లో తీసుకురావలసినవి వున్నాయి ఆ జి ఓ లు ఇంకా కొన్ని పరిశీలనలో వున్నాయి టెన్త్ ఫైనాన్స్ కమిషన్ కూడా రాబోతున్నది అత్యవసర సమావెశాలు అడిగారు - ఎమెర్జెన్సీ మీటింగ్ నలుగురు మెంబర్లతో పెట్టడం జరిగింది అదెవిధంగా స్టాఫ్ మీద క్రమశిక్షణ అడిగారు సెక్షన్ 141 క్రింద కార్పొరేషన్‌కు ఆ పవర్ వున్నది తప్పనిసరిగా డిసిప్లినరీ యాక్షన్ తిసుకునే హక్కు కార్పొరేషన్‌కు వున్నది విజయవాడ కార్పొరేషన్‌లో స్పెషల్ ఆఫీసర్ విషయం చూస్తున్నాము డిప్యూటేషన్ అంటే జనరల్‌గా కార్పొరేషన్‌లో అధికారులను ప్రభుత్వం కెటాయిస్తుంది డిప్యూటేషన్‌కు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు దీనితోబాట రాజమండ్రి హైదరాబాద్ కమిషనర్స్‌కు స్పెషల్ ఆఫీసర్స్‌గా ఎక్స్‌టెన్షన్ ఇచ్చాము గతంలో విజయవాడ కమిషనర్‌గారు కమిషనర్ కం స్పెషల్ ఆఫీసర్‌గా అప్పాయింట్ అయ్యారు తదనంతరం ఎన్నికలు జరిగాయి మేయర్స్ వచ్చారు స్పెషల్ ఆఫీసర్ అని జి ఎ డి పొరపాటున చేసింది ఆ స్పెషల్ ఆఫీసర్ అనే పదాన్ని డిలిట్ చెయడం కోసం తక్షణం చర్య తీసుకొంటాను. చాలా డిమాండ్స్ వున్నాయి గౌరవ సభ్యులు బాపిరాజుగారు, వరదరాజుల రెడ్డిగారు చెప్పారు ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై విలువ ఉండాలి అన్నారు ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై విలువలు వుండబట్టే గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో మేయర్స్‌కు ఇచ్చిన అధికారాలు కొన్నిటిని ఆమోదించాము 1994వ సంవత్సరంలో మాదాటి నరసింహారెడ్డిగారు మంత్రిగా వున్నప్పుడు కార్పొరేషన్‌కు వున్న అధికారాలు మొత్తం అన్నిటినీ కోత కోశారు తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపైన, స్థానిక సంస్థలపైన ప్రగాఢ విశ్వాసం వున్నది తరువాత ప్రభుత్వ ఉత్తర, ప్రత్యుత్తరాల గురించి చెప్పారు నాకు రావలసిన కాగితాలన్నీ కూడా మా ప్రిన్సిపల్ సెక్రటరీకి వస్తాయి సి ఎం గారికి వెళ్ళవలసినవి చీఫ్ సెక్రటరీకి వెడతాయి కమిషనర్ పేరున కార్పొరేషన్‌లో కరస్పాండెన్స్

నడుస్తున్నది నడుస్తున్నప్పుడు విధిగా ప్రతి విషయం మేయర్‌తో సంప్రదించాలి ఐ ఓ కాపీలు పంపాలనేది మంచి పద్ధతి అది కూడా ఆలోచన చేస్తున్నాము యాక్ట్‌తో సంబంధం లేకుండాని మందులు కొనుగోలు కానీ, కండెమ్డ్ వాహనాల స్థానంలో కొనుగోలు కానీ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది త్వరలోనే వచ్చే శాసనసభలో ఈ చట్టంలో సమగ్రంగా కొన్ని మార్పులు తీసుకురావాలని గౌరవ సభ్యులు కోరారు తప్పనిసరిగా వచ్చే సమావేశాల్లో సమగ్రంగా కార్పొరేషన్లను అభివృద్ధి చేయడంకోసం, ప్రజాస్వామ్యంలో ఎన్నికయిన ప్రజా ప్రతినిధులకు పటిష్టమైన అధికారాలు ఇవ్వడం కోసం తెలుగుదేశ ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఒక బిల్లు తీసుకువస్తుందని తెలియజేస్తూ గౌరవ సభ్యులు ప్రైవేటు బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను

శ్రీ కె సుబ్బరాజు - అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు వచ్చే సమావేశాల్లో సమగ్రమైన బిల్లు పెడతామని చెప్పారు వారు చెప్పే వాటిలో ఇంకా కొన్ని అసమగ్రంగా వున్నాయి స్టాండింగ్ కమిటీ సభ్యులు సంతకాలు పెడితే తప్ప డైరెక్ట్‌గా కౌన్సిల్ వేసే అధికారాలు లేవు అందుకని డైరెక్ట్ మేయరే పిలవడానికి దృష్టిలో పెట్టుకోవాలి అలాగే ఈరోజున త్రీ టైర్ సిస్టంలో సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్‌గవర్నమెంట్, లోకల్ బాడీస్ వున్నాయి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగారు వున్నారు కలకత్తా కార్పొరేషన్ అమలు జరుపుతున్న మేయరింగ్ కౌన్సిల్ సిస్టంను కూడా అమలు జరపడానికి కావలసిన పద్ధతుల్లో తీసుకొవలసిందిగా, దానిని పరిగణనలోకి తీసుకోవలసిందిగా కోరుతూ ఈ బిల్లును ఉపసంహరించుకొంటున్నాను Madam Speaker I beg to move

"That leave be granted to withdraw the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1996 "

**Chair Person** - Motion moved, The question is

"That leave be granted to with draw the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1996"

(PAUSE)

The motion was adopted and the Bill was withdrawn

(ఉపసంహరించుకోబడినది)

## అనధికార తీర్మానములు

### (1) సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా భూసంస్కరణల చట్టానికి సవరణ తెచ్చుట గూర్చి

**Sri Vanka Satyanarayana** - Madam Speaker, I beg to move

"That this House resolves to recommend to the Government to bring social justice and economic development by way of distributing lakhs of acres of supply land by bringing in an amendment to the Land Reforms Act in accordance with the judgement of Supreme Court "

**Sri Ch Vittal Reddy .-** Madam Speaker, I am supporting it

**Chair Person .-** Motion moved

(2) పరిపాలనలో వివిధ స్థాయిలలో పెరుగుతున్న అవినీతిని మొదలైన వాటిని అరికట్టుటకు ట్రిబ్యునళ్ళను ఏర్పాటు చేయుట గూర్చి

**Sri N Narsimha Reddy -** Madam Speaker, I beg to move

"That this House recommends to the Government to take immediate steps to check increasing corruption and economic offences at various levels in the administration and to constitute Special Tribunals at various levels to speedily deal with corruption cases and to confiscate ill-gotton wealth "

**Sri Ch Raji Reddy -** Madam Speaker, I am supporting it

**Chair Person :-** Motion moved

**Sri P Ashok Gajapathi Raju -** Madam Speaker, these non-official resolutions were just moved Are they going to discuss them

**Chair Person -** The resolutions were only moved

**Sri Vanka Satyanarayana .-** If you accept it unanimously then we don't have any objection After all, it is as per the Supreme Court judgement No body will object the Supreme Court's judgement

(3) పంటల నష్టాన్ని అంచనా వేయుటకు గ్రామాన్ని ఒక యూనిట్‌గా వేసుకొనుట గురించి

130 ఉ॥ శ్రీ సిహెచ్ రాజిరెడ్డి - అధ్యక్షా, 21 2 97 తేదీ నాడు పంటల భీమా పథకాన్ని సవరించాలని అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది వ్యవసాయ రంగంలో ప్రకృతి వైపరీత్యాలు, కరువు, చీడపీడలు, తుఫానుల వంటి దుర్భర పరిస్థితులు సంభవించినప్పుడు నష్టపడిన రైతాంగాన్ని ఆదుకోవడానికి పంటల భీమా పథకాన్ని ఒక మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టడం జరిగింది రైతాంగాన్ని ఆదుకునే ఉద్దేశంతో ఈ స్కీమును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగింది ఈనాడు ఉన్న పరిస్థితిని బట్టి చూస్తే ఇది క్రాప్ ఇన్సూరెన్స్ పథకంగా కాకుండా లోన్ ఇన్సూరెన్స పథకంగా మాత్రమే వుండి రైతాంగానికి ఉపయోగపడే స్థితిలో లేదు బ్యాంకర్స్‌కు మాత్రమే ఉపయోగపడే విధంగా పంటల భీమా పథకం వుంది కాబట్టి ఇప్పుడున్న పద్ధతుల్లో సహకార బ్యాంకులు కానీయండి, వాణిజ్య బ్యాంకులు కానీయండి, ఎవరైనా రైతులు లోన్స్ తీసుకుని వుంటే ఫుడ్ గ్రెయిన్స్‌కు రెండు రూపాయలు, ఆయిల్ సీడ్స్‌కు ఒక రూపాయి ప్రీమియం కట్ చేసుకొనే విధానం వుంది అంతే కాకుండా మండల్ యూనిట్‌గా వుండడం వల్ల రైతాంగానిక ఉపయోగపడే పరిస్థితి లేదు మండలంలోని మొత్తం పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారం ఇచ్చె పద్ధతిలో ఈ భీమా పథకం వుంది

శ్రీ కె విద్యాధరరావు - అధ్యక్షా లాస్ట్‌టైమ్ వారు మూవ్ చేస్తే నేను ఎగ్రీ అయి నేనే రిజొల్యూషన్ మూవ్ చేస్తానని అన్నాను They went on to the second non-official resolution i e , regarding remunerative prices to chillies This was over and they went on to the next also మళ్ళీ మొదటికి వస్తే ఎలా? నేను ఒప్పుకున్నాను ఆ తరువాత సెకండ్ సబ్జెక్ట్‌కు వెళ్లి 5, 6 మంది సభ్యులు రెండవ రిజొల్యూషన్ మీద మాట్లాడారు మరలా మొదటికి వస్తే ఎలా?

వైస్‌పర్సన్ - రిజొల్యూషన్ మూవ్ చేయగా మీరు విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరినట్లు నాకు కూడా జ్ఞాపకం

శ్రీ కె విద్యాధరరావు - మేడం వైర్మన్, నేను రిజల్యూషన్ పెట్టాను కాపీ రాజిరెడ్డిగారికి పంపాను

వైస్‌పర్సన్ - మంత్రిగారు రిజొల్యూషన్ పెట్టారు

శ్రీ పి అశోక గజపతిరాజు - నేను క్లారిఫై చేస్తాను ఎగ్రికల్చర్ మినిస్టర్ గారు రిజొల్యూషన్ నోటీసు ఇచ్చారు అది లెజిస్లేచర్ సెక్రటేరియట్‌లో వుంది ఎజెండాలో పెడితే పాస్ అవుతుంది కన్‌ఫ్యూజన్ వస్తుందని ఇప్పుడు చెబుతున్నాను అంతకంటే ఏమీ లేదు అది ఎజెండాలో రాగానే పాస్ చేస్తాము దయచేసి విత్‌డ్రా చేసి నెక్స్ట్ ఐటం తీసుకొండి

శ్రీ పి రామయ్య (నిడుమోలు) - ఇప్పుడే రిజొల్యూషన్ పెడితే పాస్ అవుతుంది కదా ఇప్పుడే పెట్టండి

శ్రీ పి అశోక గజపతిరాజు - అఫిషియల్ రిజొల్యూషన్ కాబట్టి అందరు సభ్యులకు తెలుస్తే గౌరవం వుంటుంది

శ్రీ కె విద్యాధరరావు - తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసేది ఏమంటే నేను లెజిస్లేచర్ స్పెషల్ సెక్రటరీ గారికి అఫీషియల్ రిజొల్యూషన్ మూవ్ చేస్తూ నోటీసు ఇచ్చాను అది ఈరోజు అజెండాలో రాలేదు I moved the official resolution and a copy of that has been given to the Raji Reddy Garu Next time when it comes on agenda I will move it దయచేసి నాన్ అఫీషియల్ రిజల్యూషన్‌ను విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను దీని మీద లాస్ట్‌టైమ్ కొంత చర్చ జరిగింది నేను అఫిషియల్ రిజొల్యూషన్ మూవ్ చేస్తానంటే వారు అంగీకరించారు నేను అఫీషియల్ రిజొల్యూషన్ మూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాను

శ్రీ సిహెచ్ రాజిరెడ్డి అధ్యక్షా నాకు రెండు నిముషాలకు ముందె మంత్రిగారు ఇచ్చిన సమాచారం కాపీ అందింది ఆరోజు సమావేశంలో నేను లెను ఈ రిజొల్యూషన్ ఏ పరిస్థితుల్లో పెట్టిందీ చెప్పి నేను విత్‌డ్రా చేసుకుంటాను

అధ్యక్షా, అనధికార తీర్మానాన్ని పెట్టిన వుద్దేశం ఏమంటె ఈ పథకం గ్రామీణ ప్రాంతంలోని బ్యాంకర్స్‌కు ఉపయోగపడుతున్నది రైతుల డబ్బు పోతోందె తప్ప రైతులకు

ఉపయోగించలేని స్థితిలో వుంది కాబట్టి, ఇది అందరు రైతులకు ఉపయోగపడే విధంగా చూడాలి సర్వే నంబర్ వారీగా వుండాలి మండల్ కాకుండా గ్రామం యూనిట్‌గా వుండాలనే ఉద్దేశంతొ లోన్ ఇన్సూరెన్స్ స్కీముగా కాకుండా పంటల భీమా పథకంగా వుండాలనే ఉద్దేశంతొ దీన్ని ప్రవేశపెట్టడం జరిగింది అన్ని రకాల పంటలకు వాణిజ్య పంటలతో సహా బ్యాంకర్స్ ఇచ్చే లోన్స్ మాత్రమె కాకుండా వ్యక్తిగతంగా పెట్టుబడి పెట్టినా, ఇతర విధాలుగా పెట్టుబడి పెట్టినా ఉన్ని పంటలకు మొత్తం రైతాంగానికి ఉపయోగపడె విధంగా, గ్రామాన్ని యూనిట్‌గా చేసి ఈ స్కీము పరిధిలోకి తిసుకురావాలనె ఉద్దేశంలొ దీన్ని ప్రవేశపెట్టాను క్రాప్‌ను బట్టి డబ్బు కటింగ్ చెసె విధానంలొ ఆఫీసులొ కూర్చొని ఎంత కచ్ చెస్తున్నారొ తెలియని పరిస్థితి వుంది

140 ము॥ దిన్ని సవరించవలసిన అవసరం వుంది అందుకె రైతుల ముందే క్రాప్ కటింగ్ పరిస్థితిని అంచనావెస్తె చాలా ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి ఆ పద్ధతిలొ సవరణ తిసుకొని రావలసిన అవసరం ఉంది ఇప్పటికి కూడా పంటలకు నష్టం వచ్చినప్పుడు తుఫాను వచ్చిన సందర్భాల్లో సంవత్సరాల తరబడి ప్రిమియం చెల్లించబడటం లేదు ఉదాహరణకు 1994లొ కృష్ణా జిల్లాలో తుఫాను వచ్చినప్పుడు పంటల భీమాకు సంబంధించి మా నాయకుడు బొడేపూడి వెంకటెశ్వరరావుగారు మీకు లెటర్ వ్రాస్తె మొన్న జనవరిలో డబ్బులిచ్చారు క్రాప్ ఇన్స్యూరెన్స్ డబ్బు రైతాంగానికి చెల్లించకపోతే ఉపయోగం ఉండదు, కాబట్టి రెండు, మూడు నెలల్లోనే శాంక్షన్ చెసె విధంగా సవరణ తీసుకొని రావాలసి వుంది నా రిక్వెస్ట్ ఏమిటంటే కెంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఉంది ప్రైమ్ మినిస్టర్‌గారు కూడా దీనికి అనుకూలంగా ఉన్నారు అట్లాగే మన ముఖ్యమంత్రిగారు రైతుల్ని ఆదుకొంటామని చెపుతున్నారు యునైటెడ్ ఫ్రంట్‌కు ముఖ్యమంత్రిగారు కన్వీనర్‌గా ఉన్నారు ఇటువంటి అనుకూలమైన వాతావరణం ఉంది కాబట్టి ఈ తీర్మానాన్ని ఆమోదింపచేసుకొని రైతాంగానికి ఉపయోగపడే పద్ధతిలో వెంటనే డబ్బులిచ్చి ఆదుకొనె పద్ధతిలో ఉండాలనే ఈ అనధికార తీర్మానం పెట్టబడింది దీనికి సంబంధించి గతంలో కూడా అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగింది అయితే దాని మీద ఫాలో-అప్ చేయలెదు పెండింగ్‌లో ఉంది కాబట్టి సమగ్రంగా అందరి రైతులకు ఇది వర్తించే విధంగా ఉండాలనే దృష్టితో నేను అనధికార తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది అయితే నా తీర్మానానికి స్పందించి వెంటనే వ్యవసాయ శాఖ మంత్రిగారే, నేను ప్రభుత్వం తరపున తీర్మానం ప్రవేశపెడుతున్నాని చెప్పారు ఆ తీర్మానం కాపీని నాకు రెండు నిమిషాల ముందే ఇచ్చారు ప్రభుత్వమె ముందుకు వచ్చింది కాబట్టి ఆ తీర్మానాన్ని ప్రవేశపెడితే, నేను నా తీర్మానాన్ని తప్పకుండా ఉపసంహరించుకొంటాను అదే సమయంలో ప్రభుత్వ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా పాస్ చేయాలని, రైతాంగానికి ఉపయోగకరంగా ఉండేలా కోరుతూ, ఈ రోజే గౌరవ మంత్రిగారు ఆ తీర్మానం మూవ్ చేస్తానన్నారు కాబట్టి నెను పెట్టిన తీర్మానాన్ని ఉపసంహరించుకొంటున్నాను

**Sri Ch Raji Reddy** - Sir, I beg to move "That leave be granted to withdraw that this House recommends to the Government to pursue with the Government of India to implement the Crop Insurance Scheme taking Village as the unit for quantifying the loss and to extend the scheme to all the

food crops including oil seeds and pulses whether grown with own capital or by taking loans from Private and Public Institutions "

**ChairPerson** - Motion moved The question is

"That leave be granted to withdraw that this House recommends to the Government to pursue with the Government of India to implement the Crop Insurance Scheme taking Village as the unit for quantifying the loss and to extend the scheme to all the food crops including oil seeds and pulses whether grown with own capital or by taking loans from Private and Public Institutions "

**(PAUSE)**

The motion was adopted and the Non-official Resolution was withdrawn

(ఉపసంహరించుకోబడినవి)

(4) ఎగుమతి చెయుటకుగాను రైతుల నుండి ఉత్పత్తులను టోకుగా కొనుగోలు చెయుట, గిట్టుబాటు ధర లభించేటట్లు చెయుట గూర్చి

చైర్‌పర్సన్ - సెకండ్ నాన్ అఫిషియల్ రిజల్యూషన్-గిట్టుబాటు ధరల గురించి మూవ్ చెస్తారా?

శ్రీ జక్కా వెంకయ్య - భారతిగారు ఈ తీర్మానంపై మాట్లాడవలసి వుంది అయితే ఈ రోజు సారా నిషేధం కొనసాగించాలంటూ మహిళలందరూ ఒక ఉద్యమం తీస్తున్నారు అమె అందులో పాల్గొనడానికి వెళ్లింది కాబట్టి వచ్చేవారం తీసుకొనె అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి) - మేడమ్ స్పీకర్ భారతిగారు ప్రవేశపెట్టిన గిట్టుబాటు ధరల తీర్మానం గురించి

శ్రీ కె విద్యాధరరావు - ఐ యామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ విత్‌డ్రా చేసుకొంటామన్న తరువాత మళ్లీ డిస్‌కషన్ ఏమిటి? దామోదర్‌రెడ్డి నీవు ప్రతి దాంట్లో ఉన్నాను అంటూ మాట్లాడితే ఎట్లా?

శ్రీ వంగా సత్యనారాయణ - మినిస్టర్‌గారూ, ఇప్పుడు అది కాదు డిస్‌కస్ చెస్తున్నది గిట్టుబాటు ధరల గురించి భారతిగారు మూవ్ చేసిన తీర్మానం గురించి మాట్లాడుతున్నారు మీరు మా కంటె కుర్రోళ్లు కొంచెం అటెంటివ్‌గా ఉండాలి

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి - భారతిగారు లెకపోయినా మెము మాట్లాడి బలపరుస్తాం కదండి

ChairPerson - I am not going to allow to speak on the Second Resolution

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి - గత వారమే మూవ్ చేశారు కొంతమంది మాట్లాడారు మేడమ్ కాబట్టి నాకు మాట్లాడేందుకు అవకాశం కల్పించండి

శ్రీ కె విద్యాధరరావు - మేడమ్ స్పీకర్, లాస్ట్ టైమ్ నలుగురు దీని మీద మాట్లాడారు భారతిగారు రాఘవరెడ్డిగారు, వెంకటరెడ్డి, రాజేశ్వరరావుగారు మాట్లాడారు

చైర్‌పర్సన్ - ఓ కా దామోదర్‌రెడ్డి గారు మాట్లాడుతారా?

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి - కిష్టారెడ్డిగారు మాట్లాడుతారు మేడమ్

శ్రీ పై కిష్టారెడ్డి - అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను శ్రీమతి భారతిగారు ప్రతిపాదించినటువంటి ఈ తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా ఒక శాసనసభ్యుడిగానే కాకుండా, ఒక రైతుగా కూడా నేను బలపరుస్తున్నాను ఈనాడు ఈ దేశంలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో నూటికి ఎనభై మంది గ్రామీణ ప్రాంతాల నుండి రైతు కుటుంబాల నుండి వచ్చినప్పటికీ ఈనాటికీ రైతులు తమకు కావలసిన సౌకర్యాల గురించి, గిట్టుబాటు ధరలు గురించి ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు పోరాటాలు చేస్తూనే ఉన్నారు పత్తి, మిర్చి, పసుపు పొగాకులాంటి వాణిజ్య పంటలతోపాటుగా నూనె గింజలకు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వం అందుకు చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చెస్తున్నాను

50 సంవత్సరాల స్వంతంత్ర భారతదేశంలో ఈనాటికి కూడా రైతులకు ఆంధ్రదేశంలోనే కాదు, భారతదెశం మొత్తం మీదరైతులకు మేలిరకమైనటువంటి విత్తనాలు, కల్తీలేని మందులు ఎరువులు సాగునీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం కల్పించలేకపోతున్నాయి గిట్టుబాటు ధరలు ఇప్పించలేకపోతున్న పరిస్థితి ఈనాటికి ఉంది అందువల్లనే రైతులు వివిధ రాజకీయ పార్టీల క్రింద లేదా వివిధ రైతు సంస్థల క్రింద ఉద్యమిస్తున్నారు, పోరాటం చేస్తున్నారు లారీ దెబ్బలు తిని, జైలుకు కూడా వెళ్తున్నారు అందుకనే స్వర్గీయ ఎన్ టి రామారావుగారు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి, రైతన్నలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో కర్షక పరిషత్‌ను ఏర్పాటు చేసి, దానికి చంద్రబాబునాయుడు గారిని అధ్యక్షులుగా నియమించడం జరిగింది ఈనాడు గౌరవ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రంలో ఉన్నారు, రైతులను ఆదుకొంటామని చెపుతున్నారు కాబట్టి, రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి, గిట్టుబాటు ధరలు కల్పించవలసిన బాధ్యత వారిపైన ఉందని మీద్వారా వారికి మనవి చేస్తున్నాను

ఈనాడు ఈ దేశంలో రైతు దోపిడీకి గురవుతున్నారు ఇక్కడ రెండు రకాల విధానం కొనసాగుతున్నది ఎంతో కష్టపడి, పుట్టిన చోటల్లా అప్పు చేసి, చెమటోడ్చి బంగారు పంటలు

పండిస్తూ ఉంటే, ఆ పంట చేతికి వచ్చే లోపల మార్కెట్‌లో అకస్మాత్తుగా ధరలు పడిపోతున్నాయి అందువల్ల రైతులు మిర్చి, పత్తి, ఇతర ధాన్యాల కోసం గిట్టుబాటు ధరలివ్వాలని ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఆ వైపు ఆలోచించక, లాఠీఛార్జ్ చేయడం, అరెస్టు చేయడం జైలుకు పంపడం చేయడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి, ప్రమాదకరమైన పరిస్థితి ఏదో సందర్భంలో రైతులు నష్టపోయి ఆందోళనకు దిగితే వారిమీద కేసులు పెట్టి, వేధించకూడదు బాధించకూడదు అని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను గిట్టుబాటు ధరలు లభించేందుకు ఈ క్రింది చర్యలు చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

ఒకటి, శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చే వరకు పంటను అందులో నిలువ ఉంచుకొనేందుకు అవకాశం ఇవ్వాలి రెండవది, రైతులకు ఏదైనా అవసరం వచ్చినప్పుడు, పెళ్ళి వంటి శుభకార్యాలకు, లేకపోతే వ్యవసాయ పనుల కొరకు అత్యవసరంగా డబ్బు అవసరం వచ్చినప్పుడు, నిలువ చేసుకొన్న పంట విలువలో 80 శాతం అడ్వాన్స్‌గా రైతులకు డబ్బు చెల్లించి ప్రభుత్వం రైతులను ఆదుకొనేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను మూడవది మార్కెట్ యార్డుల్లో మధ్యదళారీల దోపిడీకి రైతన్న గురవుతున్నాడు కమీషన్ ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా ఉంటున్నది కాబట్టి రైతులు దోపిడీకి గురికాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి రైతులను ఆదుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను నాలుగవది, పంటలు ఎండిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు అసలు వేసిన పంట చేతికి వచ్చిన తరువాతె గిట్టుబాటు ధర గురించి ఆలోచించాలి కాబట్టి ముందు చేతికి పంట రావడం కోసం రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ఈ దేశానికి తిండి పెడుతున్న రైతన్నను ఆదుకోవాలి ఈనాడు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి, అప్పే వారసత్వంగా పొందుతున్న రైతు కరెంటు లేక అవస్థలు పడుతున్నాడు కరెంట్ రాగానే, రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పొలం దగ్గరకు నడుచుకొంటూ పోయి వెళ్లేసరికి తిరిగి కరెంట్ పోయే పరిస్థితి ఏర్పడుతున్నది దానివల్ల వారు పడుతున్న అవస్థలను చూసినట్లయితే హృదయవిదారకంగా, బాధాకరంగా ఉంటున్నాయి రాత్రివేళల్లో నడిచి వెళ్తూ ఉంటే పాములు కరవడం, చీకట్లో స్విచ్ ఆన్ చేయబోతే కరెంట్ షాక్ కొట్టడం చనిపోవడం జరుగుతున్నది కాబట్టి రైతులకు అన్ని సౌకర్యాలతోపాటు, చేతికి వచ్చిన పంటలకు గిట్టుబాటు ధరలను ఇప్పించి, రైతులను ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

150 మ॥ శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి - అధ్యక్షా ఆరుగాలం కష్టపడి, పెరుగుతున్న మందుల ధరలు, ఎరువుల ధరలు, విత్తనాల ధరలను తట్టుకుని, రాష్ట్రానికి వెన్నెముకగా నిలబడ్డ రైతు పంటలకు గిట్టుబాటు ధరలు పడిపోయిన సందర్భంగా గౌ శాసనసభ్యురాలు భారతిగారు గిట్టుబాటు ధరలకు సంబంధించి పెట్టిన అనధికార తీర్మానాన్ని బలపరుస్తూ ప్రభుత్వ దృష్టికి రెండు విషయాలు తెస్తున్నాను ఈరోజు రైతుల పరిస్థితి దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షులాగా

పండించిన పంటను మార్కెట్‌కు తీసుకురావడంతోటె వ్యాపారులు అందరూ ఏకమై రైతు కళ్ళనీరు నింపుకునే విధంగా, అతడు తట్టుకోలేని స్థితిలో ధరలు తగ్గిస్తున్నారు అలాగే 6 మాసాలు కష్టపడ్డా చేతికి రాని డబ్బు రెండు ఎకరాల రైతుకు ఒక్కపూటలో రూ 3వెల వరకూ దోపిడి జరిగే పద్ధతిలో మార్కెట్ వ్యవస్థ వుంది ధరలు తగ్గించడంవల్ల దోపిడీ చెయడం వల్ల తట్టుకోలెని రైతాంగాన్ని కాపాడవలసిన అవసరాన్ని దృష్టిలో వుంచుకుని ఈ సభలో ఈ తీర్మానం వేయడం జరుగుతోంది వ్యాపారస్తులు రింగై రైతులను పూర్తిగా దెబ్బతీస్తున్నారు పెద్ద రైతులు, ధనిక రైతులు ధరలు బాగా వచ్చినా తమ సరుకులను నిల్వ చేసుకొని మార్కెట్‌కు తిసుకురావడం లేదు సన్న, చిన్నకారు రైతులను ప్రభుత్వం ఎలాగూ ఆదుకోదు బ్యాంకులు వారికి ఇష్టంలం ఇవ్వవు వడ్డీ వ్యాపారస్థులు ఆ సొర్సు పోకుండా వుండడానికి, పంట కాలానికి రైతు నుంచి డబ్బు వసూలు కావడానికి అ విధంగా మార్కెట్‌లో దోపిడీ జరిగె పద్ధతిలో ముందు గొయ్యి వెనుక నుయ్యి అనే పద్ధతిలో చిన్న రైతులు దెబ్బతినె పరిస్థిత వుంది పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చేలా ప్రభుత్వం చట్టపరంగా వాళ్ళను ఆదుకొడానికి అవకాశాలు వున్నాయి వాణిజ్య పంటలతోబాటు అన్ని రకాల పంటలకు ఎఫ్ సి ఐ , సి సి ఐ , మార్క్‌ఫెడ్ నాఫెడ్‌లను ప్రభుత్వం మార్కెట్‌లోకి ప్రవేశించేలా చేసి గిట్టుబాటు ధర కల్పించి, వారి సరుకుకు గ్యారంటీ ఇచ్చే అవకాశాలు వున్నప్పటికీ సరైన పద్ధతిలో స్పందించలేని పరిస్థితి ఈరోజు వుంది ఒక విధంగా మార్కెట్‌లోకి సరుకు తీసుకువస్తే ట్రాక్టరు కిరాయి, బండి కిరాయికి కూడా తట్టుకోలేక మార్కెట్‌లో సరుకును అమ్ముకోలేని పరిస్థితి వుంది మార్కెట్‌లో గిడ్డంగులు లెక సరుకు తడిసిపోయి దెబ్బతినే పరిస్థితి వుంది మార్కెట్‌లో గొదాములు ఎర్పాటు చేస్తున్నాము అట్లాగే గిడ్డంగులతొ పాటు మార్కెట్ వాళ్ళే డబ్బు నిలువ చేసుకుని, రైతాంగానికి ఇచ్చి గిట్టుబాటు ధర వచ్చేవరకు గ్యారంటీ సౌకర్యాలు కల్పించాలి 99 శాతం ఈ పద్ధతి మార్కెట్‌లో లేదు సరుకు నిల్వ చెసి డబ్బు ఇచ్చే పరిస్థితి లేదు గోదాముల నిండా షావుకార్ల సరుకు మాత్రమే నిండి వుంటోంది రైతుల సరుకు మాత్రం 10 శాతం కూడా గిడ్డంగులలొ వుండే పరిస్థితి లేదు ఇది అందరికి తెలిసిన వాస్తవమే ఇందులో రాజకీయాలు లెవు మరి రైతుల కోసం రైతుల డబ్బుతో కట్టబడిన గిడ్డంగులు వ్యాపారస్తులకు ఉపయోగపడుతున్నాయి ఇవి లేనిచోట్ల ప్రభుత్వం నుంచి సరియైన ప్రోత్సాహం లేదు మరి రైతుకు ఎవరు దిక్కు? వారు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు నేను మనవి చేసేది, ప్రభుత్వం రెండు వైపులా చూడాలి మద్దతు ధర ప్రకటించాలంటే, పోటీగా వ్యాపారస్థులు రింగు కాకుండా చూసి, ప్రభుత్వ సంస్థలైన ఎఫ్ సి ఐ , మార్క్‌ఫెడ్‌లను రంగంలోకి దించాలి ఎన్నో ఉద్యమాలను నడిపి, దెబ్బలు తిని అలజడి చేస్తే చివరి దశలో ముఖ్యమంత్రిగారు స్పందించి ఎఫ్ సి ఐ లక్ష బేళ్ళను కొనాలని నిర్ణయిస్తే 60వేల బేళ్ళు మాత్రమె కొన్నారు అది కూడా వ్యాపారస్తుల నుంచే రైతుల నుంచి మాత్రం కాదు 80 శాతం ఇది కరెక్టు. వారు 20 శాతం కరెక్టు అయితే కావచ్చు

నేను మనవి చేసేది, ప్రధాన పంట మిర్చి ఈరోజు వరకూ దానికి హెచ్చు ధర రూ.2200, తక్కువ ధర రూ 1200 సగటు రూ.1400 క్వింటాలుకు వుంది పోయిన సీజనులో

క్వింటాలు రూ 5000 చొప్పున వుంటే రైతు ఆశపడ్డాడు ఈ లెజు ప్రభుత్వపరంగా మార్క్‌ఫెడ్ ద్వారా ఒక క్వింటాలు మిర్చి కూడా కొనని పరిస్థితి వుంది మరి ఎందుకు వాటిని రంగంలోకి దించడం లేదు? ఈ వేళ లక్షలాది మిర్చి రైతులు దెబ్బ తింటూ వుంటె మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగలేదు రైతులు ఆందోళన పడుతున్నారు ప్రతిరోజూ మార్కెట్‌లో సెలవులు వస్తున్నాయి పత్రికలు తెచ్చుకుని చూడండి మార్కెట్‌లో రూ 1800 ధర వుండి అది రూ 1200లకు పడిపోయిన సంగతి తెలుసు మిర్చి మొత్తం దెబ్బతింది ఇక పొగాకు గురించి పట్టించుకునే పరిస్థితులలో లెరు రైతును ఆదుకోవాలంటే గ్యారంటీ సోర్సు ఇవ్వాలంటె ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలను రంగంలోకి దించాలి లేకపోతే రైతులు ఎట్లా బ్రతుకుతారు? అందుకోసం ప్రభుత్వం గ్యారంటీ వుండి రైతులు భయపడకుండా వారిని ఆదుకునె బాధ్యత ప్రభుత్వం మీద వుంది ప్రభుత్వం వెనకముందులాడడం వల్ల లోపాలుండడంవల్ల వాణిజ్యవేత్తలు కొనుక్కుంటున్నారు

ఎగుమతులలో రెండు రకాలున్నాయి చిన్నరైతుల ఇళ్ళు మొత్తం ఖాళీ అయిపోయి, తక్కువ ధరకు పంటలు అమ్ముకుని, అతడు అప్పులపాలై పెద్ద వ్యాపారుల చేతుల్లోకి సరుకు పోయేక వారి లాభాలకోసం మాత్రమే ఎగుమతులకు అవకాశాలిస్తూ పోతున్నారు ఇది నేను చెప్పింది కాదు, పత్రికలు చెబుతున్నాయి ఇది ప్రభుత్వం ముందు పెట్టిన అంశం అన్నీ అయిపోయాక ఎగుమతులకు అవకాశం ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం అంటె, మరి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో వున్న దానిని, వారి దృష్టికి తెచ్చి కొంత ముందుకు తీసుకురావాల్సిన అవసరం వుంది మిర్చి, ప్రత్తి విషయాలలొ ఇదే పరిస్థితి ఉంది పొగాకు విషయంలో కూడా ఈ ఇబ్బందులున్నాయి

ఇందులో టెక్నికల్ పాయింటు ఒకటుంది భారతదేశంలో పండించె మిర్చిగాని పొగాకు గాని బయటకు వెడితే వాపసు వస్తున్నాయంటున్నారు అటువంటి నాసిరకం విత్తనాలను భారతదేశం ప్రభుత్వం ఎందుకు సరఫరా చెస్తోంది? ఎగుమతి మార్కెట్ లేని విత్తనాలను ఎందుకు ప్రవేశపెడుతున్నారు బాగా ఎగుమతి అయ్యే, దరలు పలికె విత్తనాలను ప్రభుత్వం ప్రవేశపెట్టవచ్చు కదా? మీరు ఇచ్చిన విత్తనాలను రైతులు పండించి మార్కెట్‌కి పోతున్నారు ఆ సరుకే ఇతర దేశాల వారు పనికిరాదని వద్దని చెబుతున్నారు దీనికి రైతు ఎందుకు బాధ్యుడు అవుతాడు? ఈ పరిస్థితిని అధ్యయనం చెయాల్సిన పరిస్థితి వుంది చిన్న రైతును నాశనం చేయడం కాదు సమస్య నూటికి 80 మంది చిన్న రైతులున్నారు 10-15 మంది ధనిక రైతులున్నారు సన్న, చిన్నకారు రైతులు బాగుపడే విధంగా, మార్కెట్‌లో మద్దతు ధర ప్రవేశపెట్టి వారిని ఆదుకునె విధంగా ఎగుమతులు కావాలి తప్ప ధనిక రైతాంగం, సంపన్న వర్గాల కొంత ఎగుమతులు పెట్టే పాయింటు కాదు

గిడ్డంగులలో చాలా సందర్భాలలో నిల్వ చేసిన సరుకుకు నిర్వహణాలోపం వల్ల తరుగు వస్తోంది దానికి బాధ్యులెవరు? ఈ తరుగుకు రైతు మాత్రం బాధ్యుడు కాదు

గిడ్డంగులలో సరుకు తరుగు వస్తే ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరించాలి ఈ విధంగా సన్న, చిన్నకారు రైతులను ఆదుకోడానికి శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలి లోపాలేవైనా వుంటే అది కేంద్ర ప్రభుత్వ ఎగుమతి విధానమేనని పేర్కొంటూ సన్న, చిన్నకారు రైతులను ఆదుకునే విధంగా గిట్టుబాటు ధరలు కల్పించాలి పోయిన సంవత్సరం మిర్చి రూ 5 వేలుంది అది కనీసం రూ 4 వేలుండాలి రూ 2500 ప్రత్తి కుండాలి పొగాకు ఇప్పుడే స్టార్టు అవుతోంది దానిని కూడా దృష్టిలో ఉంచుకుని రైతాంగాన్ని కాపాడటానికి మద్దతు ధర నిర్ణయిస్తూ రైతాంగానికి ఎష్యూరెన్స్ ఇచ్చే పద్ధతిలో భారతిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ముగిస్తున్నాను

**ChairPerson** - The discussion will continue on the day when this Non-official Resolution would be taken up

The House is adjourned to meet again on 17-3-1997 at 9 00 A M

(Then the House adjourned at 2 00 PM to meet again at 9 00 a m on Monday the 17th March 1997 )

—★—★— ★—

## అనుబంధం

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

### PUBLIC UNDERTAKINGS WITHOUT CHIEF EXECUTIVES

51-

3094-Q-**Sri K Ram Bhupal Reddy** - Will the Chief Minister be pleased to state

(a) the names of State Public Undertakings without Chief Executives, and

(b) the action taken to fill them up?

A-(a) All the 35 State level Public Exterprises are having Chief Executives

(b) Does not arise

### ARREST OF D S P. AT TIRUPATHI

52-

2620-Q- **Sarvasri P Janardhan Reddy, M Kodanda Reddy, C K Jayachandra Reddy and D.Nagender** - Will the Minister for home be pleased to state

(a) whether it is a fact that a Deputy Superintendent of Police and Circle Inspector were caught in Tirupathi on 2 1 1996 in an inebriated condition, and

(b) if so, the action taken against them?

A-(a) It is a fact that Suri Babu, Deputy Superintendent of Police, Vigilance and Enforcement, Tirupathi and BVR Prasad, Inspector, Traffic Police Station Tirupathi were arrested on 2 1 1996 at 10 PM at Tirupathi Police Guest House by Excise and Prohibition Officials of Tirupathi for possession of Liquor However it is not correct that they were in an inebriated condition

(b) A case in Cr No 166/96 under section 8(b) Andhra Pradesh Prohibition Act of Tirupathi Excise Police Station was registered and the same was charged on 28 2 1996 vide CC No 86/96 of IIIrd APMM, Tirupathi The case is pending Trial

## UPGRADATION OF PIDUGURALLA AS MUNICIPALITY

53-

2463-Q-Sri **Y Srinivasa Rao** - Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to state

(a) whether it is a fact that there are nearly 36 thousand voters in Piduguralla, which is a major Panchayat,

(b) If so, whether there is any proposal under consideration of the Government to upgrade Piduguralla as Municipality, and

(c) If so, the time by which it will be upgraded as Municipality?

A-(a) As on 31 12 94 there are 27,311 voters in Piduguralla Gram Panchayat

(b) There is no proposal to upgrade Piduguralla Gram Panchayat as Municipality at present Upgradation into Municipality has to be considered based on population and other criteria as laid down in G O Ms No 39 MA & UD (Elec II) Department dated 3 2 95 and not on the basis of number of voters Piduguralla is not fulfilling the conditions laid down

(c) Does not arise

## Y RAMAVARAM MANDAL HEAD QUARTERS

54-

3012 (J)-Q- **Sarvasri S Venkateswara Rao, K Chitti Naidu and J Venkata Appa Rao** - Will the Minister for Panchayat Raj and Rural Development be pleased to state

(a) whether it is a fact that public of Boddagandi Village Panchayat, Y Ramavaram Mandal Ellavaram Constituency have to go all the way cross in five Mandals to reach the Mandal Head Quarters, and

(b) if so, whether Government have received any representation in this regard and the action taken thereon?

A-(a) Yes Sir,

(b) Yes, Sir The matter is under consideration by Government in consultation with the Revenue Department

## ALLOTMENT OF LAND TO SISUMANDIR, ShAMSHABAD

55-

**3148-Q-Sarvasri S Venkateswara Rao, A J V B Maheswara Rao, Smt K.Prathibha Bharathi and Sri G Vijayarama Rao** - Will the Minister for Panchayat Raj be pleased to state

(a) whether the land to the extent of 2390 yards of Revenue Department located behind the Police Station in Shamshabad which is Mandal Head Quarters, has been given to a private organisation called Sisumandir in 1994 for the purpose of school building by tne then Sarpanch,

(b) whether construction of said building has been completed, and

(c) if so, the action proposed to be taken by the Government?

A-(a) No Sir, an extent of 310 sq yards of land only has been allotted to Sisumandir which is managed by Saraswathi Vidyapeeth

(b) Yes, Sir

(c) Does not arise

## TRANSFER OF SALES CONTRACT TO A PRIVATE FIRM BY A P D D C

56-

**3846-Q-Sarvasri P Kanaka Sundara Rao, A Sudershan, S Venkateswara Rao and Smt Y Sita Devi** - Will the Minister for Animal Husbandry and Dairy Development be pleased to state

(a) whether the transfer of Sales Contract to a private person was done by giving ago by to the rules and regulations such as calling for tenders or publication in news papers etc , by the A P Dairy Development Corporation,

(b) whether the earlier practice of purchasing polythene granules and awarding the lowest tenderer to make 800 MTs polythene film has been replaced by purchasing Polythene film directly thereby incurring an extra expenditure at the rate of Rs 15/- per Kg,

(c) whether a friend of the Managing Director of the A P Dairy Development Corporation was supplied with samples of Butter, Ghee and Milk powder worth Rs 30,000/- hoping to secure orders from abroad,

(d) whether the Managing Director was held responsible for the losses sustained by A P Dairy Development Corporation, and

(e) if so, the action taken in the matter?

A-(a) No Sir The Federation had taken a decision in consultation with the Board, to appoint sole distributors to their Milk Products produced in Milk Products Factory, Hyderabad The Reginoal Sales Manager, Hyderabad, had recommended certain parties for (a) Ice-cream and frozen foods (b) pasteur sed water 'Vijaya Ganga" and (c) standardised flavoured milk

(b) The Committee of Directors had decided to switchover to octane based firm from LD and LLD based polythene film (butane) to contain the leakages and effect savings by reducing wastage of film The Federation purchased octane based film at Rs 80,000/- per tonne by which the MPF is getting more numcer of sachets per Kg as compared to LD and LLD based polythene film wh ch was purchased at Rs 69,500/- per tonne

(c) No, Sir

(d) No, Sir

(c) No,Sir

**PURCHASE OF MILK POWDER AT HIGHER PRICES BY APDDC**

57-

3847-Q-Sarvasri **P Kanaka Sundara Rao, A Sudershan, S Venkateswara Rao and Smt Y Sita Devi** - Will the Minister for Animal Husbandry and Dairy Development be pleased to state

(a) whetner in 1995-96 the Managing Director, A P Dairy Development Corporation placed an order for supply of 99 Metric tonnes of milk powder at the rate of Rs 60/- per Kg with M/s Rama Enterprises, Mumbai but soon cancelled it,

(b) whether in January, 1996 the said Managing Director placed an order for 750 M T of milk powder at the rate of Rs 63 50 but when the firm Herman Dairy cou'd not supply more than 324 M T instead of forfeiting the security deposit, placed an order with the said Company at the rate of Rs 67 50 per kg for the balance of 426 M T plus 250 M T ,

(c) whether it is also a fact that in January, 1996 milk powder was purchased at the rate of Rs 61/- per kg from Kamal Milk Foods,

(d) whether Rishab Agro Company has quoted at the rate of Rs 64/- per Kg A P Dairy Development Corporation paid Rs 65/- per kg and purchased 300 M T and,

(e) if so, the reasons for paying higher price for milk powder and failure to forfeit security deposit of M/s Herman Dairy and the losses sustained by A P Dairy Development Corporation in the said transaction?

A-(a) No, Sir The Federation placed a purchase order with M/s Rama Enterprises for 99 M Tonnes of Skim Milk Powder at the rate of Rs 61/- per Kg on 30-12-1995 However in their Fax message dated 1 1 1996 they offered 500 M Ts @ Rs 63/- per kg and the supply of 500 M Ts at the on-going rate of Rs 61/- per kg at which the Federation placed an order earlier on 30-12-95 M/s Rama Enterprises did not agree for the same As the supplies made by them were found to be not in accordance with the ISI standards, the same were rejected

(b) Yes, Sir The Federation placed an order on Herman Dairy and M/s Continental Milko's India Limited on 6-1-1996 for purchase of 750 M T s of SmP @ Rs 63 50 per kg ex Hyderabad Initially, they had supplied 320 M Ts @ Rs 63 50 per kg and expressed their inability to supply any further as they had reportedly increased their procurement price from 1st of February, 1996 because of short supply of buffalo milk

The Tamilnadu Milk Federation had also fixed a rate of Rs 75 00 per Kg M/s Herman Milk Foods Ltd , has purchased 500 M Ts of Ghee from A P Dairy Development Cooperative Federation

(c) No, Sir

(d) No, Sir

(e) Does not arise

## PERMANENT HOUSING SCHEME IN RANGAMPET

58-

2354-Q- **Sarvasri S Venkateswara Rao, K Nooka Raju and A J V B Maheswara Rao** - Will the Minister for Housing be pleased to state

(a) whether it is a fact that years ago under the urban Permanent Housing Scheme 56 houses were sanctioned in Rangampet in Mancheryal Mandal and each girijan beneficiary paid Rs 361/- and prepared the basement as early as in May, 1995,

(b) whether the said houses have to be completed within one month after the basement was made ready by the beneficairy, and

(c) if so, why the houses have not been completed so far and the time by which they are likely to be completed?

A-(a) Yes, Sir Only 25 beneficiaries have constructed upto basements, by May, 1995, and the remaining 31 beneficiaries have not started so far

(b) No, Sir The houses have to be completed within one year from the date of sanction However, since the beneficiaries execute, the work themselves in order to utilise their savings and ensure quality, they are being persuaded to complete the units without coercing them and by extending technical guidance by departmental Officers

(c) Does not arise

## CONSTRUCTION OF HOUSES IN SHAIKPET VILLAGE, R R DIST

59-

2479-Q-Sri **G Appala Suryanarayana** - Will the Minister for Housing be pleased to state

(a) whether it is a fact that some houses were constructed in Sy No 327(old), 591/3 (new) situated at Shaikpet Village in Ranga Reddy District,

(b) if so, whether the MCH has given permission to construct those houses as per the MCH rules, if not, the action taken on the unauthorised construction, and

(c) whether it is a fact that slum development funds are diverted to these houses?

A-(a) No, Sir

(b) & (c) Does not arise

## PLOTS TO NON-LOCALS IN NAGARKURNOOL TOWN MAHABOOBNAGAR DISTRICT

60-

2773-Q-Sri **E.Pratapa Reddy** - Will the Minister for Housing be pleased to state

(a) whether it is a fact that plots have been given to non-locals in Anantharamulu Urban Weaker Sections' Colony in Nagarkurnool Town, Mahaboobnagar District, and

(b) the number of non-locals to whom the plots were given?

A-(a) No, Sir

(b) Does not arise, Sir

## HOUSING FACILITIES TO THE MIGRATED GIRIJANS IN EAST GODAVARI DISTRICT

61-

3012 (N)-Q-Sarvasri **S Venkateswara Rao, K.Chitti Naidu and J.Venkata Appa Rao** - Will the Minister for Housing be pleased to state

(a) whether it is a fact that some Girijans have been migrated from Orissa to work as labourers during the construction of Hydro-Electric Projects of Upper Sileru in Visakhapatnam District and Lower Sileru in East Godavari District and settled down there permanently; and

(b) whether it is also a fact that Housing facility and other assistance have not been provided to the Girijans who are residing in East Godavari District, if so, the reasons therefor?

A-(a) Yes, Sir

(b) Since, 1988, the Selection of beneficiaries are given to the local MLAs and Chairman, District Development Review Committee If, Local Selection Authorities feel that they are permanent settlers, there is no problem to provide the permanent housing to them

## HOUSING SCHEME AT AMBEDKAR NAGAR, SECUNDERABAD

62-

3180-Q-**Sarvasri Baddam Bal Reddy, P Ramaiah and Ch Vidyasagar Rao** - Will the Minister for Housing be pleased to state

(a) whether the Government has failed to take-up the housing scheme at Ambedkar Nagar in Secunderabad near Railway Nilayam which was started in the year 1986, and

(b) if so, the steps taken by the Government to ground the scheme?

A-(a) No Sir

(b) Does not arise

## IMPLEMENTATION OF COMMUNITY IRRIGATION WELLS FOR BACKWARD CLASSES SCHEMES

63-

4085-Q- **Sarvasri Gade Lingappa and S Madhusudhana Chari** - Will the Minister for Marketing and Back ward Classes Welfare be pleased to state

(a) whether it is a fact that the central Government has sanctioned 5000 Bore Wells in the year 1995-96 under 'Community Irrigation Wells for Backward Classes Schemes, and

(b) if so, the amount given for each well under the said scheme and the steps taken by the Government to implement the scheme?

A-(a) A project proposal for implementation of 10,000 Irrigation Bore Wells for the benefit of Small and Marginal Backward Class Farmers was prepared and sent to National Backward Class Finance Development Corporation for term loan assistance The National Backward Class Finance Development Corporation have agreed in principle to sanction a Term Loan of Rs 25 83 Crores for this scheme Though the scheme was proposed to be implemented in 2 years i e , in 1995-96 and 1996-97 because of delay in getting the clearance of National Backward class Finance Development Corporation for the Scheme, the programme of implementation of the

scheme has been changed to 1996-'97 and 1997-'98 i e , 5,000 Irrigation Bore Wells each year

(b) The Unit cost of each Bore well is Rs 50,000/- The means of finances envisaged in the project proposal is as below

**For each Unit**

| | |
|---|---|
| Term Loan from National Backward Class Finances Development Corporation | Rs 25,830/- |
| Margin Money from A P B C Corporative Finance Corporation | Rs 5,000/- |
| DRDA subsidy | Rs 16,670/- |
| Beneficiaries contribution | Rs.2,500/- |
| | Rs 50,000/- |

The beneficiaries are being identified under the scheme So far, lists of 3,000 beneficiaries identified have been furnished to National Backward Class Finance Development Corporation for releasing the Term Loan

The Government have sanctioned Margin Money of Rs 5 00 crores required for this scheme at the rate of Rs 2 5 crores per year for two years i e , 1996-'97 and 1997-'98

The Andhra Pradesh State Electricity Board has also been requested to release power supply to Irrigation Bore Wells taken up under this scheme The scheme is in the process of implementation

## MERGER OF BARBERS, WASHERMEN ETC , FEDERATION IN B C WELFARE CORPORATION

64-

4330-Q-**Sarvasri Chikkala Ramachandra Rao and K Subba Raju** - Will the Minister for Marketing and Backward Classes Welfare be pleased to state

(a) whether there is any proposal with the Government to abolish the Federations established for Development of poor Barbers, Washermen etc , Practising their Caste professions and to merge the said Federations into Backward Class Corporation, and

(b) if so, the details there of?

A-(a) No, Sir

(b) Does not arise

## RATE OF LITERACY IN MUSLIMS

65-

4018-Q-Sri **Asaduddin Owaisi**- Will the Minister for School Education be pleased to state

(a) whether it is a fact that the rate of literacy in Muslims of Andhra Pradesh has gone down,

(b) if so, the present rate of literacy, and

(c) the steps taken to improve the rate of literacy?

A-(a) The rate of literacy at present in Andhra Pradesh is 44 09%. as per 1991 Census and the rate of literacy is 35 66% in 1981 census The rate of increase is 8 43% There is no separate literacy rate for Muslims The increase in the literacy rate is irrespective of caste, creed and religion. In view of the above we cannot say that the literacy rate among Muslims has come downn

(b) Does not arise

(c) Efforts are being made to increase the literacy rate by implementing Total Literacy Campaign/Post Literacy Campaign and Continuing Education in the State of Andhra Pradesh to ensure increase in Literacy rate

The Total Literacy Campaign is being implemented in the State of Andhra Pradesh from 1990-91 onwards, under the campaign approach 140 22 lakh illiterates were identified out of which 66 00 lakh are made literates by the end of December, 1996 The Total Literacy Campaign is now under implementing in Guntur, Mahaboobnagar and Ananthapur Districts and rest of the Districts in various stages of Post Literacy Campaign and continuing Education

The Total Literacy Campaign/ Post Literacy Campaign continuing Education has been implemented in 23 Districts in Andhra Pradesh through Zilla Saksharatha Samithi The Total Literacy Campaign/ Post Litracy Campaign/ Continuing Education will cover all the illeterates identified in the target age group of irrespective of caste creed, religion and sex

For the benefit of Muslims separate Adult Education Centres were opened in their mother language where the Urdu speaking people living in more number and the literacy primers were prepared and printed in the required language and supply to the learners at free of cost This was done in Hyderabad, Guntur, Medak, Ranga Reddy, Nalgonda, Karimnagar, Prakasham and Warangal

8 అనధికార తీర్మానములు 735

1 సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా భూసంస్కరణల చట్టానికి సవరణ తెచ్చుట గూర్చి

2 పరిపాలనలో వివిధ స్థాయిలలో పెరుగుతున్న అవినీతిని మొదలైన వాటిని అరికట్టుటకు ప్రత్యేక ట్రిబ్యునళ్ళను ఏర్పాటు చేయుట గూర్చి (ప్రతిపాదించబడినవి)

3 పంటల నష్టాన్ని అంచనా వేయుటకు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొనుట గురించి (ఉపసంహరించుకోబడినది)

4 ఎగుమతి వేయుటకుగాను రైతుల నుండి ఉత్పత్తులను టోకుగా కొనుగోలు వేయుట గిట్టుబాటు ధర లభించేటట్లు చెయుట గూర్చి (కొనసాగింపు)

9 నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం) 745

Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad